ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
ఆదివారం 19 అక్టోబర్ 2025 16 పేజీలు



## వైద్య వృత్తి పవిత్రమైనది

2లో

వైద్యులు రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మని





పార్టీలన్నీ కలిసి కదలిన అరుదైన సంఘటన
సత్తుపల్లిలో కాంగ్రెస్ బిజెపి వర్గాల ఘర్షణ
న్యాయవ్యవస్థ ఆదేశాలపై నిరసన సహేతుకమా
ఇలాంటి పరిస్థితి ఆసక్తికరం



# "బిసి"దెబ్బ అదుర్స్

## బంద్ సంపూర్ణం

2లో



సమస్త రాజకీయ పార్టీలూ బిసి రిజర్వేషన్‌కి అనుకూలంగా ఏకమై కదలి కదం తొక్కడంతో శనివారం నాటి రాష్ట్రవ్యాప్త బంద్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విజయ వంతమైంది. విద్యాలయాలూ, వ్యాపార సంస్థలూ, ప్రజారవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. రాజకీయాలకతీతంగా నేతలంతా భుజాలు కలిపి రోడ్డెక్కడంతో., ఉదయం 6 గంటల నుంచే సాధారణ జనజీవనం స్తంభించింది. పెట్రోల్ బంక్‌లు, పాల కేంద్రాలు, మెడికల్ దుకాణాలు, వీటికి మాత్రం మినహాయింపు ఇచ్చినప్పటికీ., ఈసారి కూరగాయల విక్రయాలు సైతం నిలిచిపోయాయి. ప్రతీ పౌరుడూ బిసి రిజర్వేషన్ కి అనుకూలంగా నిలబడ్డారు. మారుమూలల్లో ఉండే చిన్న చిన్న వ్యాపార కూడళ్ళుకూడా బంద్‌కు స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి.

భద్రాద్రి కొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి



# బంద్ సక్సెస్

- స్తంభించిన రవాణా వ్యవస్థ
- జనజీవనానికి తీవ్ర అంతరాయం
- మూతపడిన విద్యాసంస్థలు వ్యాపారం వాణిజ్య సంస్థలు
- మేము ఎంతో... మా వాటా అంతే
- ఖమ్మంలో గర్జించిన బీసీ సంఘాలు!!
- 42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే మరో ఉద్యమం !!
- బంద్‌కు మద్దతుగా పాల్గొన్న అఖిల పక్ష పార్టీల నాయకులు

2లో

ఖమ్మం ప్రభాత వార్త: 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తలపెట్టిన బీసీ బంద్ సక్సెస్ అయింది. బంద్ ప్రభావంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. రవాణా వ్యవస్థ స్తంభించింది. విద్యా సంస్థలు బ్యాంకులు వ్యాపార కార్యకలాపాల సంస్థలు మూతపడ్డాయి. వివిధ బీసీ సంఘాల నేతలు ఉదయం నుంచి ఆర్టీసీ బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. శనివారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది.

ఖమ్మం కార్పొరేషన్‌లో పైరవీ రాజ్యం

# బహిర్గతం...

విధుల్లో చేరకపోయినా ఉద్యోగంలోకి తిరిగి

బదిలీ అయినా... తిరిగి ఖమ్మం కార్పొరేషన్‌లో చేరిన ఇద్దరు ఉద్యోగులు.. పైరవీల రాజకీయం బహిర్గతం!

ఎక్కడికి బదిలీ చేసినా పైరవీల ద్వారా తిరిగి ఖమ్మం వస్తాం...




16లో

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త

ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో మళ్లీ ఒక సంచలనం చోటు చేసుకుంది. బదిలీ పై సత్తుపల్లి వెళ్లిన పారిశుధ్య జవాన్ మరియు మధిర వెళ్లిన వార్డ్ఆఫీసర్ అయిన ఇద్దరు ఉద్యోగులు, రెండు నెలలు విధుల్లో చేరకుండా పైరవీలతో తిరిగి ఖమ్మం కార్యాలయంలో చేరిన ఘటన పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.

## డిపిఓగా అనూష



కొత్తగూడెం, ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పంచాయతీ అధికారిగా అనూష ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. గ్రూప్ 1 క్యాడర్ నుండి ఆమె ఎంపిక అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం భద్రాద్రి జిల్లా కు కేటాయించినట్లు ఉత్ర్వలు వచ్చాయి. ఇటీవల డిపిఓ గా చేసిన చంద్ర మోళి రిటైర్డ్ అయ్యారు.. ప్రస్తుతం ఖమ్మం డి ఎల్ పి ఓ రాంబాబు ను నియమించారు. ఇప్పుడు గ్రూప్ నుండి అనూషను అలాట్ చేశారు.



# "బిసి" దెబ్బ అదుర్స్

**బంద్ సంపూర్ణం**

**పార్టీలన్నీ కలిసి కదలిన అరుదైన సంఘటన**

**సత్తుపల్లిలో కాంగ్రెస్ బిజెపి వర్గాల ఘర్షణ**

**న్యాయవ్యవస్థ ఆదేశాలపై నిరసన సహేతుకమా**

**ఇలాంటి పరిస్థితి ఆసక్తికరం**

భద్రాద్రి కొత్తగూడెం ప్రభాతవార్త ప్రతినిధి : సమస్త రాజకీయ పార్టీలూ బిసి రిజర్వేషన్‌కి అనుకూలంగా ఏకమై కదలి కదం తొక్కడంతో శనివారం నాటి రాష్ట్రవ్యాప్త బంద్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విజయవంతమైంది. విద్యాలయాలూ, వ్యాపార సంస్థలూ, ప్రజారవాణా వ్యవస్థ పూర్తిగా నిలిచిపోయింది. రాజకీయాలకతీతంగా నేతలంతా భుజాలు కలిపి రోడ్డెక్కడంతో., ఉదయం 6 గంటల నుంచే సాధారణ జనజీవనం స్తంభించింది. పెట్రోల్ బంక్‌లు, పాల కేంద్రాలు, మెడికల్ దుకాణాలు, వీటికి మాత్రం మినహాయింపు ఇచ్చినప్పటికీ., ఈసారి కూరగాయల విక్రయాలు సయితం నిలిచిపోయాయి. ప్రతీ పౌరుడూ బిసి రిజర్వేషన్ కి అనుకూలంగా నిలబడ్డారు. మారుమూలల్లో ఉండే చిన్న చిన్న వ్యాపార కూడళ్ళుకూడా బంద్‌కు స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రధాన నగరాలైన ఖమ్మం, కొత్తగూడెం, అదేవిధంగా భద్రాచలం ప్రాంతాల్లో ఈ సమరం విజయవంతమైంది. అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, వామపక్షాలు అన్నీ ఏకాభిప్రాయంతో నిరసన వ్యక్తం చేయడం ఆసక్తికరం. వారి మధ్య సహజంగా ఉండే వైరుధ్యాలను పక్కన పెట్టి చేయిచేయి కలిపి కనిపించడం విశేషం. సత్తుపల్లిలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వారావుపేటలో ఎంఎల్ఎ జారె ఆదినారాయణ, అదేవిధంగా కొత్తగూడెం ఎంఎల్ఎ కె సాంబశివరావు, తదితర ప్రముఖులు నిరసనలో పాల్గొన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క బంద్ విజయవంతం కావాలని నేరుగా విజ్ఞప్తి చేశారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ సాధించేదాకా కాంగ్రెస్ ప్రభుత్వం విశ్రమించబోదని ఎంఎల్ఎ జారె అశ్వారావుపేటలో ఎలుగెత్తి చాటారు. సత్తుపల్లిలో బిజెపి, కాంగ్రెస్ శ్రేణుల మధ్యన కాసేపు ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకుని బిజెపి అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఖమ్మంలో విలేకర్ల సమావేశం ఏర్పాటుచేసి కాంగ్రెస్ గుండాలపై చర్యతీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాలోని తత్తిమా ప్రధాన పట్టణాలు నగరాలు అన్నిచోట్లా నిరసన ప్రశాంతంగా ముగిసింది.



### కోర్టు ఆదేశాలపై నిరసన సహేతుకమా ?

బిసి రిజర్వేషన్ మీద రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం విధించిన స్టే నేపథ్యంలో బిసి జెఎసి, దీంతోపాటు ఇతర పౌరసమాజం యావత్తూ ఒక్కటై నిరసన వ్యక్తం చేసిన ఇలాంటి సంఘటన చాలా అరుదు. అనేక జాతీయ పత్రికలైతే నేరుగా ఆ "స్టే" మీదనే నిరసన అనే పద ప్రయోగం చేశాయి. (మేము ఆ మాట అనడంలేదు.., స్టే నేపథ్యంలో నిరసన అని మాత్రమే చెబుతున్నాం). దీంతో ఇప్పుడు సరికొత్త చర్చకు తెరలేచింది. నేరుగా ఒక హైకోర్టు ఆర్డర్‌మీద బహిరంగ నిరసన చట్టరీత్యా కుదురుతుందా ఇది సహేతుకమా అనేది తాజా మీమాంశ. నిజానికి అలాంటి వెసులుబాటు పౌరులకు ఉండదు. న్యాయవ్యవస్థ ఆదేశాలు నచ్చకపోతే అప్పీల్, ఇంప్లీడ్‌మెంట్ పిటిషన్ దాఖలు చేసి తమ అభిప్రాయాలు వ్యక్తపరచడం, లేదా "స్టే" వెకెట్ చేయమని అర్థించడం వంటి లీగల్ ప్రొసీడింగ్స్‌లోనే నడుచుకోవాల్సి ఉంటుందని నిబంధనలు చెబుతున్నాయి. ఐతే బిసిల ఆకాంక్ష ఈరోజున ఉవ్వెత్తున ఎగిసి పడింది. సమాజ రుగ్మతకి మందురాసి వెనుబడిన వర్గాలకు రాజకీయ ఆర్థిక ఆరోగ్యాన్ని అందించడమూ చాలా ప్రధానం. ఈరోజున ఇంత భారీ జనస్పందన కనిపించిందంటేనే ఆ వర్గాలు ఎంతగా పరితపిస్తున్నాయో గ్రహించవచ్చు. అటు చట్టం, ఇటు ధర్మం చివరికి పైచేయి దేనిదో కాలమే సమాధానం చెప్పాలి.

# బంద్ సక్సెస్

***స్తంభించిన రవాణా వ్యవస్థ***

***జనజీవనానికి తీవ్ర అంతరాయం***

***మూతపడిన విద్యాసంస్థలు వ్యాపారం వాణిజ్య సంస్థలు***

***మేము ఎంతో... మా వాటా అంతే***

***ఖమ్మంలో గర్జించిన బీసీ సంఘాలు!!***

***42శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే మరో ఉద్యమం !!***

***బంద్‌కు మద్దతుగా పాల్గొన్న అఖిల పక్ష పార్టీల నాయకులు***

**ఖమ్మం అక్టోబర్ 18 ప్రభాత వార్త:** 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తలపెట్టిన బీసీ బంద్ సక్సెస్ అయింది. బంద్ ప్రభావంతో జనజీవనానికి అంతరాయం ఏర్పడింది. రవాణా వ్యవస్థ స్తంభించింది. విద్యా సంస్థలు బ్యాంకులు వ్యాపార కార్యకలాపాల సంస్థలు మూతపడ్డాయి. వివిధ బీసీ సంఘాల నేతలు ఉదయం నుంచి ఆర్టీసీ బస్సులు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారు. శనివారం తలపెట్టిన బంద్ విజయవంతమైంది. తెలంగాణ రాష్ట్రంలో మా జనాభా.ఎంతో...మాకు అంత వాటా...కావాలి..పాలకుల కుట్రలను సహించేది లేదు...బీసీ కులాలకు 42శాతం రిజర్వేషన్లు ఖరారు చేయాల్సిందే....లేకపోతే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం తరహా లో రాష్ట్రంలో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది...అంటూ పలువురు బీసీ సంఘాల నాయకులు హెచ్చరించారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర వ్యాప్త బంద్ లో భాగంగా ఖమ్మం లో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్ లో బీసీ సంఘాల తో పాటు సీపీయం,సిపిఐ,ఎం.ఎల్.మాస్ లైన్ ,న్యూడెమోక్రసీ,కాంగ్రెస్, బిఆర్ ఎస్ నాయకులతో పాటు పలువురు ఎస్సి,ఎస్టి కుల సంఘాల నాయకులు మద్దతు గా పాల్గొన్నారు.బంద్ సందర్భంగా తొలుత తెల్లవారు జామున వారు ఖమ్మం బస్ డిపో ముట్టడి కార్యక్రమం నిర్వహించారు.అదేవిధంగా పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. అఖిల పక్ష నాయకులు , బీసీ సంఘాల నాయకులు వన్,టు,త్రీ టౌన్ ప్రాంతాలలో బంద్ నిర్వహించి ర్యాలీ గా పాత బస్టాండ్ కు చేరుకున్నారు.అక్కడి నుండి వైరారోడ్ మీదుగా జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. రిజర్వేషన్ అమలు చేయకపోతే తెలంగాణాలో మరో ఉద్యమం :గుండాల కృష్ణ,బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు,బీసీ నేబీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని,లేనియెడల రాష్ట్రం లో తెలంగాణ ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమం తరహా లో మరో ఉద్యమం ఉవ్వెత్తున ఎగసి పడుతుంది అని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీసీ నేత గుండాల కృష్ణ తెలిపారు.బిల్లును 9వ షెడ్యూల్ లో చేర్చి ఆమోదింప జేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల బీసీ లా ఆగ్రహాన్నిచవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు.

### బీసీల రిజర్వేషన్ల పెంపుపై మాట్లాడేందుకు కాంగ్రెస్, బీజేపీ లకు అర్హత లేదు : న్యూడెమోక్రసీ నాయకులు గోగినేపల్లి వెంకటేశ్వర్లు

బీసీ బిల్లు పై బిజెపి,కాంగ్రెస్ పార్టీ లకు బీసీ బిల్లు పై మాట్లాడే హక్కు లేదని న్యూడెమోక్రసీ నేత గొగినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు.తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ,కాంగ్రెస్ లు ఇప్పుడు బంద్ లో పాల్గొంటున్నాయని మండి పడ్డారు. బీసీ ల పై ప్రేమ ఉంటే బిల్లు ఆమోదం పొందేలా చూడాలనీ డిమాండ్ చేశారు. బీసీ లను వంచిస్తున్న పాలకులు:భాగం హేమంతరావు,సిపిఐ నేఅధికారంలో ఉన్న పాలకులు తమ అవసరాలకు బీసీ లను వాడుకొని వంచిస్తున్నారని సీపీఐ నేత భాగం హేమాంతరావు ఆరోపించారు. బీసీ ల రిజర్వేషన్ల కోసం వారు చేపట్టే ఆందోళనలకు తమ పార్టీ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్న బిజెపి: పోతినేని సుదర్శన్, సిపిఐ (ఎం)నేకేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అవలంబిస్తూ బీసీల పట్ల ద్వంద్వ వైఖరి అవలంభిస్తోందని మండిపడ్డారు.అధికారంలో ఉండి బిల్లు ఆమోదం కోసం పోరాడటం విడ్డూరంగా ఉందన్నారు వెంటనే బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి వైఖరి తోనే బీసీల కు అన్యాయం: పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్,కాంగ్రెస్ నేకేంద్రం వైఖరి తోనే బీసీల రిజర్వేషన్లు అమలు కావడం లేదని కాంగ్రెస్ నేత పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల ను అమలు చేయడానికిసిద్ధంగా ఉందన్నారు. కేంద్రం వైఖరి తోనే బీసీల కు అన్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల,కుల,ప్రజా సంఘాల నాయకులు నున్నా నాగేశ్వర్రావు,దండి సురేష్,కొత్తా సీతారాములు,యర్రా శ్రీనివాసరావు నూనె శశిధర్,ఆవుల అశోక్, మీగడ రామారావు,వై.విక్రమ్, కురాకుల నాగభూషణం,జా విద్,కనకం జనార్ధన్, బొమ్మా రాజేశ్వర రావు, కత్తి నెహ్రూ,తూరుగంటి అంజయ్య, చెరుకుపల్లి నాగేశ్వరరావు, పోదిల సతీష్,లింగాల రవికుమార్,దానయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.



# వైద్య వృత్తి పవిత్రమైనది

**వైద్యులు రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలి**

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మని**

**ఖమ్మం వైద్య విభాగం, అక్టోబర్ 18(ప్రభాత వార్త)**

వైద్య వృత్తి పవిత్రమైనదని,వైద్యులు రోగుల పట్ల సేవా భావాన్ని కలిగి ఉండాలనిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారంఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో 2025 సంవత్సరపు వైట్ కోట్ సెర్మనిలో కార్యక్రమం లో ముఖ్య అధితి గా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... వైద్య కళాశాలలో సీటు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. 3 సంవత్సరాల క్రితం వైద్య కళాశాలను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు వైద్యుల పట్ల అపార నమ్మకంతో తమ రోగాలకు చికిత్స చేయించుకునేందుకు వస్తారని, ప్రతి ఒక్కరూ వైద్యులను దైవ స్వరూపంగా చూస్తారని కలెక్టర్ తెలిపారు. ఇటీవల కాలంలో తమ కుటుంబంలోని ఒక సభ్యులకు కీలకమైన సర్జరీ నిమ్స్ ఆసుపత్రిలో విజయవంతంగా జరిగిందని, వైద్యులు లేకుండా మనకు ప్రియమైన వారి ప్రాణాలు కాపాడటం కష్టం అవుతుందని అన్నారు. వైద్య వృత్తి ఎన్నుకున్న విద్యార్థులు అకాడమిక్స్ లో పట్టు సాధించడంతో పాటు మానవ శ్రేయస్సు కోసం ప్రయత్నించాలని, మన దగ్గర వచ్చే రోగులకు పేద, ధనిక భేదం లేకుండా వారికి చికిత్స అందించాలని అన్నారు. కోయంబత్తూర్ కు చెందిన అరవింద్ అనే ఆప్తమాలజిస్ట్ తన కెరీయర్ లో వేల మందికి చికిత్స అందించి కంటి చూపు కాపాడారని, అదే విధంగా ఇక్కడ ఉన్న వైద్యులు కూడా సేవా భావంతో ఉండాలని అన్నారు. వైద్య కోర్సులో ప్రాక్టికల్ పరిజ్ఞానం కోసం క్షేత్రస్థాయిలో పి.హెచ్.సి. లలో పని చేస్తున్నప్పుడు మన దగ్గరికి రోగులు వస్తున్నారని దృక్పథంతో పని చేయాలని అన్నారు. విద్యార్థులు రీసెర్చ్ పై దృష్టి సారించాలని, ఫీల్డ్ విజిట్ లో మనకు స్థానికంగా అధికంగా కనిపించే వ్యాధులు, దానికి గల కారణాలను పరిశీలించి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచనలు సైతం చేయాలని కలెక్టర్ సూచించారు.అతుల్ ఘవాండే అనే రచయిత రాసిన చెక్ లిస్ట్ మేనిఫెస్టో అనే పుస్తకం విద్యార్థులు చదవాలని, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉన్న ఒత్తిడిని తట్టుకుంటూ మన విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు చెక్ లిస్ట్ ఎలా తయారు చేసుకోవాలి వంటి అంశాలు క్షుణ్ణంగా ఆ పుస్తకంలో పొందుపర్చారని అన్నారు. ప్రజలకు మన పట్ల ఉన్న నమ్మకాన్ని ఎప్పుడూ నిలబెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యులు నైతిక విలువలను తప్పనిసరిగా పాటించాలని, రోగులు మనతో చెప్పే అంశాలను అనవసరంగా ఇతరులకు తెలియజేయరాదని అన్నారు. మనం చేస్తున్న వృత్తి పట్ల మనకు సంపూర్ణ పట్టు సాధిస్తే మనకు వృత్తి పట్ల అభిరుచి పెరుగుతుందని అన్నారు. వైద్యులు ఎప్పటి కప్పుడు తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని అన్నారు. 5 సంవత్సరాల ఎంబిబిఎస్ కోర్సు సమయంలో చదువు పట్ల శ్రద్ధ పెట్టాలని, తల్లిదండ్రుల ఆశలను పిల్లలు నెరవేర్చాలని, ప్రతి ఒక్కరూ మంచి వైద్యులుగా ఎదిగి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని అన్నారు. రాబోయే సోమవారం వెలుగులు నింపే దీపావళి పండుగను మనం జరుపు కుంటామని, అనారోగ్యం అనే చీకటితో నిండిన మనిషి జీవితంలో దీపావళి పండుగ లాగా వైద్యులు కూడా వెలుగులు నింపుతారని కలెక్టర్ పేర్కొన్నారు. వైద్యులు తమ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ పెట్టాలని, ఒత్తిడి తగ్గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు కలెక్టర్ వైట్ కోట్లు అందజేశారు. విద్యార్థులచే వైద్య వృత్తి నిబద్ధతతో నిర్వర్తిస్తామని ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. శంకర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, డా. రాజేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ లు డా. సరిత, డా. సృజన, డా. వేణు, డా. కిరణ్ కుమార్, డా. రాంప్రసాద్, వైద్య కళాశాల ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



# వైరాలో బీసీ బంద్ విజయవంతం



*వైరా అక్టోబర్ 18 (ప్రభాత వార్త)*

వైరాలో బీసీ బందులో పిలుపులో భాగంగా అఖిలపక్ష రాజకీయ పార్టీలతో పాటు పాల్గొన్న వైరా శాసనసభ్యులు రామదాసు నాయక్, పిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ రావు, వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సేలం నర్సి రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, రాష్ట్ర మార్కెఫెడ్ వైస్ చైర్మన్ రాజా, మున్సిపల్ మాజీ చైర్మన్ జైపాల్, సిపిఎం పార్టీ బొంతు రాంబాబు, వీరభద్రం, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సురేంద్ర, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్ రావు, సిపిఐ పార్టీ మండల నాయకులు రాఘవరావు, సిపిఐ ఎంఎల్ ప్రజాబంద పుల్లయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాసరి దానియలు, వేల్పుల మురళి, ఎలదండి బాబు, మమ్మీ అశోక్, మార్కెట్ కమిటీ చైర్మన్ గంగారావు శేఖర్ రెడ్డి, పూర్ణకంటి రామారావు, ఒర్సు శీను కేశి గాని చంద్రశేఖర్ గౌడ్ బీసీ సంక్షేమ సంఘం వైరా నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం వైరా మండల అధ్యక్షులు దరిపల్లి శ్రీనివాస్, బీసీ సంక్షేమ సంఘం వైరా గౌరవాధ్యక్షులు స్నానాలు లక్షీ మ్రపురం మాజీ సర్పంచ్ అమిక రామారావు, బీసీ సంక్షేమ సంఘం వైరా మండల నాయకులు గుత్తా నాగేశ్వరరావు, యుగంధర్ ఇతర బీసీ జేఏసీ నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీ లో నినాదాలు చేస్తూ బందు విజయవంతం

## రైతులకు క్షేత్రసాయి దినోత్సవం



*తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామంలో ఇఫ్కో ఆధ్వర్యంలో రైతులకు క్షేత్రసాయి దినోత్సవం నిర్వహించారు. పత్తి పంటలో నానో యూరియా, నానో డిఏపి రసాయన ఎరువులు వాడకుండా నానో ఎరువులు వాడి పంటను సాగుచేయాలని వివరించారు. ఈ సందర్భంగా రసాయన ఎరువులు కంటే కూడా స్ప్రే చేసే నానో డిఏపి చాలా బాగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో కంపెనీ జనరల్ మేనేజర్ ఎం. నాగార్జున, ఏఓ ఎండి. తాజుద్దీన్, కంపెనీ ఎండిఓ మహేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తల్లాడలో బంద్ సక్సెస్



*తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

బీసీలకు మద్దతుగా తల్లాడ మండలంలో చేపట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంక్‌లు మూసివేశారు. వ్యాపార వర్గాలు బంద్‌కు మద్దతు తెలిపాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, బిజేపి, టిడిపి, ఎంఎల్ పార్టీ నాయకులు బంద్‌లో సంపూర్ణంగా పాల్గొన్నారు. అధికారులు కూడా బంద్‌కు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నుండి కాపా సుధాకర్, జక్కంపూడి కిషోర్, కటికి కిరణ్‌కుమార్, గోవిందు శ్రీను, బీఆర్ఎస్ నుండి దొడ్డా శ్రీనివాసరావు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, సిపిఎం నుండి అయినాల రామలింగేశ్వరరావు, పులి కృష్ణయ్య, షేక్ మస్తాన్, కోడూరి రాము, రాఘవ, బిజేపి నుండి చల్లా నాగులు, ఆపద వెంకట రామారావు, కిరణ్, నరేష్, ఎంఎల్ నుండి. డి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు

*తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో రైతులకు సబ్సిడీపై వ్యవసాయ రాయితీ పనిముట్లకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ ఎండి. తాజుద్దీన్ తెలిపారు. రైతులకు సబ్సిడీపై చేతి పంపులు, బ్యాటరీ మాన్యువల్ పంపులు, పవర్ స్ప్రేయర్స్, తైవాన్ పంపులు, పవర్ టిల్లర్, ఫ్రెష్ కట్టర్, పవర్ లీడర్, గడ్డి కట్టలు కట్టేయంత్రం రాయితీపై ఇవ్వడం జరుగుతుందని, సన్న, చిన్న కారు ఎస్టీ, ఎస్సీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీపై 5 ఎకరాలుపైన ఉన్న 40 శాతం సబ్సిడి ఇవ్వటం జరుగుతుందని, రైతులు దరఖాస్తుతో పాటు ఆధార్, పట్టాదార్ పాస్‌బుక్, రైతు యొక్క 2 ఫొటోలు ఈ నెల 24వ తేదీ వరకు స్థానిక ఏఈఓలకు సమర్పించాలని ఏఓ కోరారు.



## తహసీల్దార్ ఫిర్యాదు తో కేసు నమోదు

*పెనుబల్లి, ప్రభాతవార్త, అక్టోబర్18*

మండల ఏరుగట్ల గ్రామంలో అర్హులకు కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులకు అప్పగించుటకు ఏరుగట్ల గ్రామానికి తహసీల్దార్, శ్రీనివాస్ యాదవ్ తన సిబ్బంది తో వెళ్ళగా అక్కడ కొంతమంది వ్యక్తులు పురుగుల మందు త్రాగుతామని, పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకుంటామని అన్న వారి మీద, అదే గ్రామానికీ చెందిన కొంతమంది వ్యక్తులు అధికారుల యొక్క విధులు ఆటంక పరిచారని వారిపై చర్యలు తీసుకోవాలని పెనుబల్లి మండలం తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ ఎన్. వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఇట్టి సంఘటన గురించి తహసీల్దార్ వివరణ కోరి లబ్దిదారుల జాబితా అడుగగా ఈ విషయం ఇంకా కోర్ట్ లో ఉంది, జాబితా ను ఇచ్చేందుకు సమయం పడుతుంది అని చెప్పారు. అర్హుల జాబితానే తయారు కాలేదు అన్న తహసీల్దార్ తమ సిబ్బంది తో మరియు పోలీస్ అధికారులు తో కలిసి వెళ్ళి లబ్దిదారులను ఇండ్లలోకి పంపించడం, అడ్డుకున్నారని ఫిర్యాదు చెయ్యడం కొసమెరుపు.

## సీఎం సలహాదారులు వేంనరేందర్ రెడ్డినికలిసిన గోపాల్ రెడ్డి

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేంనరేందర్ రెడ్డి ని మహబూ బాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, తెలంగాణ రాష్ట్ర అగ్రిక ల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి శనివారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు అంశాలను వారు చర్చించారు.

## టేకుల తండా జిపిఎస్ ను సందర్శించిన ఏటిడివో రాధా

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం టేకుల తండా జిపిఎస్ ను వైరా ఏటిడిఓ ఎస్. రాధా, ఏ సి ఎం ఓ ఎల్. రాములు, ఎస్ సి ఆర్ పి బి. బాల శనివారం సందర్శించారు. ఈసందర్భంగా వారు పాఠశాల రికార్డులు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు ను పరిశీలించారు.



పాఠశాల తరగతి గదులు చక్కటి బోధనోపకరణాలతో తీర్చిదిద్దబడడం చూసి ఉపాధ్యా యుల ను నభినందించారు. అదే విధంగా పాఠశాల పరిసరాలు, పచ్చటి పూలు, పండ్ల చెట్లతో ఆహ్లాదకరంగా ఉండడంతో ఉపాధ్యాయులను ప్రశంసించారు. మధ్యా హ్న భోజనం చేయుటకు ఏర్పాటు చేసిన భోజనశాలను చూసి ఆనందించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రూపొందిం చిన ఉద్దీపకము2 అమలు తీరును కూడా వారు పరిశీలించారు.

## నేరాలు-దారుణాలు

### సిపిఐ కార్యకర్త ముత్తయ్య మృతి



*ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఎదులాపురం ఎస్సీ కాలనీకి చెందిన నవకోటి ముత్తయ్య (70) అనారోగ్యంతో శనివారం ఇంటి వద్ద మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మృతదేహాన్ని సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచారు. మృతుడికి భార్య ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మండల సమితి సభ్యుడు దండి రంగారావు, సిపిఐ నాయకులు మేళ్లచెరువు వీరబాబు, పెద్దలాలయ్య, పొన్నెకంటి రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ బియ్యం వితరణ



*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

కామేపల్లి క్రాస్ రోడ్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో క్వింటా బియ్యం ను శనివా రం వితరణగా అందజేశారు. మండల పరిధిలోని పొన్నెకల్లుకు చెందిన బానోత్ రవి తండ్రి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. అతని దశదిన కర్మ కార్యక్రమా న్ని పురస్కరించుకొని బియ్యం అందజే శారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మొంద్రు పుల్లయ్య స్వామి, అధ్యక్షులు కురం చిట్టిబాబు, ఉ పాధ్యక్షులు అజ్మీర రవి, కార్యదర్శి కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి వీరన్న, ఆరుద్రబ్రహ్మం, గంట సంపత్, నాగేంద్రబా బు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీల్లో యూనివర్శల్ విద్యార్థులు ఛాంపియన్



*తల్లాడ, అక్టోబర్ 18, ప్రభాతవార్త*

గత మూడు రోజుల నుండి డాన్‌బాస్కో పాఠశాలలో జరుగుతున్న మండల స్థాయి క్రీడా పోటీల్లో యూనివర్శల్ విద్యాలయం వివిధ విభాగాల్లో విజయం సాధించింది. బాలుర విభాగంలో సీనియర్ బాలురు ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతులు, సీనియర్ బాలికల విభాగంలో ఖోఖోలో ప్రథమ, జూనియర్స్ బాయ్స్‌లో ఖో ఖో రన్నర్స్, జూనియర్ గర్ల్స్‌లో ఖో ఖో మొదటి బహుమతి, వాలీబాల్, కబడ్డీలో ద్వితీయ బహుమతులు, అథ్లెటిక్స్ విభాగంలో సీనియర్ 800 మీటర్ల షాట్ ఫుట్ లాంగ్ జంప్‌లో 10 మీటర్లలో ఎన్ భార్గవి బహుమతులు దక్కించుకోవడం పట్ల కరస్పాండెంట్ టికె. ప్రసన్నన్, డైరెక్టర్ మేరీ సోఫియా, పిఈటి నాగేశ్వరరావు, టీమ్ మేనేజర్ మోహన్ అభినందనలు తెలిపారు.

# బీసీ బంద్ బిగ్ సక్సెస్

**మద్దతు తెలిపిన పలు రాజకీయ పార్టీలు**
**మధ్యలో చెలరేగిన విమర్శలు,ప్రతి విమర్శలు**
**శాంతి భద్రతకులకు విఘాతం కలగకుండా పోలీసుల పహారా**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు రాష్ట్ర బంద్కు పిలుపునివ్వడంతో శనివారం బంద్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో బీసీ సంఘం నేతలు చేస్తున్న బంద్ కు బి ఆర్ ఎస్ పార్టీ, బిజెపి పార్టీ, కాంగ్రెస్ పార్టీ, సిపిఐ,సీపీఎం, సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద వంటి పార్టీలు మద్దతు తెలిపాయి. పార్టీలను సమన్వయం చేసుకొని పట్టణం వ్యాప్తంగా అంబేద్కర్ సెంటర్, యుబి రోడ్, చర్ల రోడ్, ఇందిరా మార్కెట్, సూపర్ మార్కెట్ సెంటర్, పాత మార్కెట్, ఐ టి డి ఏ రోడ్డు వంటి సెంటర్లకు కలియ తిరిగి అక్కడి దుకాణ సముదాయాల యజమానులను, పాఠశాలల యాజమాన్యాలను బంద్ చేయాలని కోరారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సులు నడవనివ్వకుండా బైఠాయించారు.



ఈ క్రమంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగా నినాదాలు చేపట్టగా.. సిపిఐ సిపిఎం కాంగ్రెస్ పార్టీలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీపై వ్యతిరేకంగా నినాదాలు చేపట్టారు. దీంతో విమర్శలు ప్రతి విమర్శలు భద్రాద్రిలో భగ్గుమన్నాయి. ఇటువంటి ఘటనలను ముందే ఊహించిన పోలీసులు ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు కలగకుండా... శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కాగా ఇబ్బందు సాయంత్రం నాలుగు గంటల వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో జరగడం పట్ల బీసీ ఐక్య వేదిక భద్రాచలం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బొలిశెట్టి రంగారావు, సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# 42 బీసీల రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపిపై పోరాడుదాం

**సిపిఎం , బిఆర్ఎస్ ,ఎన్డీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతం**

చర్ల ప్రభాతవార్త :

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుపడుతున్న బిజెపి ప్రభుత్వం పై పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు , బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డి తాతారావు ప్రజలకు పిలుపునిచ్చారు.శనివారం చర్ల మండలంలో సిపిఎం, బిఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో బంద్ జయప్రదం చేయాలని బైక్ ర్యాలీ నిర్వహించారు. వ్యాపార,విద్యా సంస్థలు సంపూర్ణంగా బంద్ పాటించాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ మండలంలో జయప్రదం అయిందని తెలిపారు. రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీ లో ఆమోదించిన బిల్లును బిజెపి ప్రభుత్వం అడ్డుకున్నదని అన్నారు. దొంగే దొంగా దొంగా అన్న చందంగా బిజెపివైఖరి ఉందని విమర్శించారు.బిసి సంఘాల బంద్ లో బిజెపి పాల్గొనడం సిగ్గు చేటన్నారు.తెలంగాణ ప్రజలు బిసి రిజర్వేషన్ల కోసం జరిగే బంద్ ఎవరిపై చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారని అన్నారు.ముమ్మాటికీ బిసి రిజర్వేషన్లు ఆపేది



బిజెపియేనన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం పై అఖిలపక్ష పార్టీలను కలుపుకుని పోరాటం చేయాలని డిమాండ్ చేశారు.బిసి సంఘాలు కూడా బిజెపి ప్రభుత్వం పై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.చర్ల టౌన్ లో ఉన్నటువంటి వ్యాపారస్తులు ,ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలు, హాస్టల్స్, ప్రవేట్ స్కూల్స్ , పెట్రోల్ బంకులు, బ్యాంకులను బంద్ చేయించారు , ఉదయం 8 గంటల నుండే బైక్ ర్యాలీ చేస్తూ నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చా రామారావు,బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డి తాతారావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు, బందెల చంటి ,పామర్ బాలాజీ , కారం నరేష్, పొగాకు నాగేంద్ర , న్యూడెమోక్రసీ నాయకులు సతీష్, ,బిఆర్ఎస్ నాయకులు కాకి అనిల్, బుల్లబ్బాయి, రజక సంఘం నాయకులు సంతపురి సంతోష్, రేగళ్ల సుధాకర్,కాపు సంఘం మండల నాయకులు విస్సా నాగభూషణం, ఖ్యాతి నేని సతీష్,యాదవ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

# బీసీల బంద్ విజయవంతం

**పర్ణశాల రామయ్యకు వినతి**
**పర్ణశాల నుంచి మండల కేంద్రానికి భారీ బైక్ ర్యాలీ**
**మద్దతు తెలిపిన వామపక్ష, అధికార , ప్రతిపక్ష , ప్రజా సంఘాలు**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలో బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ బంద్ విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలను కోరుతూ పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అర్చకులు భార్గవాచార్యులకు వినతి పత్రం అందజేశారు. అనంతరం పర్ణశాల రామాలయం నుండి మండల కేంద్రమైన లక్ష్మీనగరం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.భద్రాచలం చర్ల ప్రధాన రహదారి లక్ష్మీనగరం మండల కేంద్రంలో బీసీ ఐక్యవేది నాయకులు పూదోట సూరిబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ..కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పై ద్వంద అవలంబిస్తుందని అన్నారు.బీసీ రిజర్వేషన్ అమలు చేయకుంటే రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు. బీసీలకు మద్దతు తెలుపుతున్న బిజెపి విధానం దొంగే దొంగ అన్నట్లుగా ఉందని



విమర్శించారు. బీసీ లకు 42 రిజర్వేషన్ ఇవ్వకుంటే తీవ్రవపరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో బీసీ సంఘం జేఏసీ పూదోట సూరిబాబు, ముక్కెర శ్రీనివాసరావు, బిల్లా చంద్రశేఖర్, తంత్రపల్లి శ్రీనివాసరావు , పూదోట శ్రీనివాసరావు, వేముల వెంకటేశ్వరావు, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, కాంగ్రెస్ నాయకులు అన్నే సత్యనారాయణ మూర్తి,లంక అబ్బులు,బత్తుల శోభన్ ,బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ కనీతి రాముడు, సిపిఐ మండల కార్యదర్శి బొల్లోజు వేణు, సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య,నాయకులు యలమచి వంశీ,నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు పుడకలపల్లి కరుణాకర్, సుంకరి సత్యప్రసాద్, ఆకారపు శ్రీనివాసచారి, బొల్లి సత్యనారాయణ,మండల రజక సంఘం అధ్యక్షుడు కల్లేపల్లి వెంకట్, ఓడ బలిజ నాయకులు ఎంబడి అర్జునరావు, బొల్లె రాము, కంతం నారాయణ, కల్లాకుల భాస్కర్, ముక్కెర రాంబాబు, కొమ్ము రంజిత్ కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బందు సంపూర్ణం

**స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు ప్రైవేటు ప్రభుత్వ రంగ సంస్థల బంద్**
**అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు**

బూర్గం పహాడ్/సారపాక, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రం ప్రకటించిన బీసీల రిజర్వేషన్ 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టులో స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు హైకోర్టులోనే తేల్చుకోవాలని తెలపడంతో రాష్ట్ర బీసీ సంఘాల ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా శనివారం బంద్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా బందు సంపూర్ణంగా బంద్ పాటించారు. వ్యాపార సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు స్వచ్ఛందంగా బంధు ప్రకటించి బీసీలకు మద్దతుగా నిలిచారు. బీసీ సంఘం ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ,సారపాక ప్రధాన కూడలిలో బిసి నినాదాలతో బీసీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 రిజర్వేషన్లను యధావిదంగా కొనసాగించాలని నినాదాలు చేశారు. హైకోర్టు స్టే ఇవ్వడాన్ని నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీలకు 42 రిజర్వేషన్ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ నిర్ణయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాల సమావేశం ద్వారా ప్రభుత్వానికి బీసీ



బిల్లును పంపించి చట్టబద్ధత చేయించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారరాష్ట్రంలో 56.7 ఉన్న బీసీలకు అన్యాయం చేస్తే రాబోయే రోజుల్లో అన్ని పార్టీలకు తగిన గుణపాఠం చెప్పేందుకు బీసీ ఉద్యమం చేపడతారని మరో తెలంగాణ ఉద్యమంలో రూపు దాల్చకముందే తమ వాట తమ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అఖిల పక్షాలు బందుకు మద్దతు ఇచ్చినట్లుగానే తమకు వ్యతిరేకంగా పిటిషన్ వేసే వారిని ఒప్పించేలా అన్ని రాజకీయ పార్టీ ప్రయత్నించాలని అప్పుడే బీసీలపై మీకున్న ప్రేమను తెలియజేసిన వారవుతారని అన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్, కేంద్రంలో అధికారం ఉన్న బిజెపిలు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో జండాలతో బందులో పాల్గొనడమే కాకుండా అజెండాతో బీసీలకు 42 రిజర్వేషన్లు అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. బీసీలు చేసే ఈ శాంతియుత పోరాటంలో న్యాయం జరిగే వరకు తమ వెంట ఉన్న పార్టీలకే భవిష్యత్తులో మనుగడ ఉంటుందనేది తెలుసుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ఐక్యవేదిక నాయకులు, కార్యకర్తలు, అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయండి

**హైకోర్టు న్యాయమూర్తికి భద్రాద్రి బార్ అసోసియేషన్ వినతి**

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె. శ్రీనివాసరావు జిల్లా పర్యటనలో భాగంగా శనివారం భద్రాచలం బిపిఎల్ గెస్ట్ హౌస్కు విచ్చేయగా భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట దేవదానం ఆధ్వర్యంలో సభ్యులు స్వాగతం పలికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా దేవదానం మాట్లాడుతూ ...ఏజెన్సీ ప్రాంత ప్రజల సౌలభ్యం కోసం భద్రాచలంలో ఒక అదనపు సెషన్స్ కోర్టు లేదా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు ను ఏర్పాటు చేయాలని, లేక కొత్తగూడెంలోని కోర్టులలో ఒకదానిని భద్రాచలంకు తరలించాలని న్యాయమూర్తిని కోరారు.భద్రాచలం మరియు మణుగూరు సబ్‌డివిజన్లకు సంబంధించి 600కు పైగా సెషన్స్ కేసులు కొత్తగూడెం కోర్టులలో పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. దీంతో కోర్టులు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉండటం వలన, భౌగోళిక పరిస్థితుల కారణంగా, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని తెలిపారు.గిరిజన ప్రాంత ప్రజలకు శీఘ్రగతిన న్యాయం అందించేందుకు తక్షణమే అదనపు సెషన్స్ కోర్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పూసాల శ్రీనివాసచారి, సీనియర్ న్యాయవాదులు కొడాలి శ్రీనివాసన్, పసుపులేటి రాంబాబు,బి. రామకృష్ణ, వి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# స్వీపర్, కుక్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం టౌన్ ప్రభాతవార్త :

కేజీబీవీ భద్రాచలం నందు ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ పోస్టులు రెండు (2), స్వీపర్ పోస్టు రెండు (2)లకై అర్హులైన భద్రాచలం మండల స్థానిక మహిళల నుండి దరఖాస్తులు కోరబడుతున్నావని భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి తోటమళ్ల రమ శనివారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఇట్టి దరఖాస్తులను మండల విద్యా వనరుల కేంద్రం, భద్రాచలం నందు ఈనెల 22 వ తేదీ సాయంత్రం 4 గంటల లోపు అభ్యర్థులు అందజేయాలని సూచించారు. పోస్టులకు విద్యార్హత ఏడవ తరగతి పాస్ అయ్యి ఉండాలని,45 సంవత్సరాలు లోపు మహిళలకు మాత్రమే అవకాశం కలదని తెలిపారు.అభ్యర్థులు వారి అప్లికేషన్ తో పాటు వారి యొక్క ఏడో తరగతి ఉత్తీర్ణత మార్కుల పత్రాన్ని, స్టడీ సర్టిఫికేట్, ఆధార్ కార్డు నకలులు జతపరిచి సకాలంలో అందజేయాలని వెల్లడించారు.

# సృజనని ఘనంగా సన్మానించిన మాజీ జడ్పీటీసీ

బూర్గంపహాడ్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని పాండవులు బస్తికి చెందిన మేక సృజన ఇటీవల రాష్ట్ర స్థాయి అండర్ 19 పుడ్ బాల్ జట్టుకు ఎంపిక అయిన విషయం తెలిసి మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత శనివారం వారి నివాసానికి వెళ్లి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సృజన రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ జట్టుకు ఎంపిక కావడం మన మండలానికి గర్వకారణం అని, సృజనని ఆదర్శంగా తీసుకొని బాలికలు ఆటలలో రాణించి వారి జన్మస్థలానికి, తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలని, మన మండలం నుంచి ఇంకా చాలా మంది క్రీడాకారులు క్రీడలలో రాణించి ఉన్నత స్థాయి చేరుకొని యువతకు ఆదర్శంగా నిలవాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు గోనెల నాని,మాజీ జడ్పీటీసీ భూపల్లి నరసింహా రావు, రిపోర్టర్ కోట రమేష్, బొల్లు రవి, మాజీ వార్డు మెంబర్ సౌకత్ అలీ, బర్ల సత్యనారాయణ, గ్రామ పెద్దలు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘంలో కొత్తగా ఏడుగురు లైసన్ ఆఫీసర్లు

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అభ్యర్థన మేరకు శనివారం సింగరేణిలో కొత్తగా ఏడుగురు లైసన్ ఆఫీసర్లను నియమించడం జరిగినది. డాక్టర్ మాలతి (లైసన్ ఆఫీసర్ కార్పొరేట్ ఏరియా), సాద మల్ల సంతోష్ కుమార్ ( రామగుండము 2 లైసెన్ ఆఫీసర్), గడిపల్లి మహేష్ ( ఆర్ జి త్రీ లైసన్ ఆఫీసర్), జనగామ శ్రీనివాస్ (ఎస్ టి పి పి లైసెన్ ఆఫీసర్, జైపూర్), చంద్రమోళి (మందమర్రి ఏరియా లైసెన్ ఆఫీసర్), కె ఆనంద్ కుమార్ (శ్రీరాంపూర్ ఏరియా లైసెన్ ఆఫీసర్), ప్రశాంత్ (బెల్లంపల్లి ఏరియా లైజెన్ ఆఫీసర్) కొత్తగా నియమితులైన లైసెన్ ఆఫీసర్లు ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ప్రమోషన్ విషయంలో గానీ ఆర్ ఓ ఆర్ ఇంప్లిమెంటేషన్ విషయంలో కానీ మైన్స్ మీద జరిగే యాక్టింగ్ ప్యానెల్ విషయంలో వీరు కార్మికులకు సక్రమంగా యాక్టింగులు రాస్తున్నారా! లేదా? తెలుసుకొని అధికారం ఉన్నది. ఆర్ ఓ ఆర్ ఇంప్లిమెంటేషన్లో రోస్టర్ పాయింట్ రిజిస్ట్రేషన్ తనిఖీ విషయంలో వీరికి విశేషమైన అధికారం కలిగి ఉన్నారు. కాబట్టి వీరు మేనేజ్మెంట్కు, కార్మికులకు మధ్యన అనుసంధానం చేసే ఏ విషయమైనా అధికారం ఉన్నది. సింగరేణిలో లైసన్ ఆఫీసర్ వ్యవస్థ చాలా పట్టిష్టంగా ఇంప్లిమెంట్ చేస్తున్నారు అని తెలియజేస్తున్నాము. నియామకమునకు మాకు ప్రత్యక్షంగా సహకరించిన డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ, డైరెక్టర్ (పి పి) కె .వెంకటేశ్వర్లు, ఏం తిరుమల్ రావు డైరెక్టర్(ఈ అండ్ ఎం), దుర్గం రామచంద్రరు జనరల్ మేనేజర్ మణుగూరు ఏరియా చీఫ్ లైజను ఆఫీసర్, జనరల్ మేనేజర్ పర్సనల్ కవిత నాయుడు, అజయ్ కుమార్, ఏజీఎం ఐఆర్పియం లు ఈ ఏడుగురు నియమకం లో ప్రత్యక్షంగా మాకు సహకరించినందుకు వారికి మా అసోసియేషన్ కేంద్ర కమిటీ తరపు నుంచి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము.








# బీసీ బంద్ విజయవంతం

## - రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల మద్దతు

## - మండల కేంద్రంలో భారీ ర్యాలీ, రాస్తారోకో

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :**

తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా శనివారం మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమం విజయవంతమైంది. అన్ని వర్తక, వాణిజ్య వ్యాపార దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. బీసీల బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలకు చెందిన నాయకులు, మున్నూరు కాపు సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం, విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలను మూసి వేయించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో రాజకీయ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోడానికి ప్రధాన




కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్ మీరా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగిలాల్ నాయక్, చౌడం నరసింహారావు, వేల్పుల నరసింహారావు, గోపు రామకృష్ణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు చలమల గోవిందు, న్యూ డెమోక్రసీ పార్టీ మండల బాధ్యులు ఏదులాపురం గోపాలరావు, వల్లోజు రమేష్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు రామిశెట్టి రాంబాబు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ, రాష్ట్ర మున్నూరు కాపు జాయింట్ సెక్రెటరీ బాపట్ల మురళి, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఉసికల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సిరంశెట్టి రామారావు, రామిశెట్టి నాగేశ్వరరావు, ఉసికల వెంకటేశ్వర్లు, చౌడం నరసింహారావు, పెంటికల వీరబాబు, రోకటి రాము, రోకటి నరసింహారావు, గోపు సర్వేశ్వరరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ పలు పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జికి బార్ సత్కారం

**కొత్తగూడెం లీగల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం బార్ అసోసియేషన్ హాల్లో సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జే. శ్రీనివాస్రావు కు బార్ అసోసియేషన్ తరఫున వివిధ అభ్యర్థనలతో కూడిన వినతిపత్రం సమర్పించబడింది. సమావేశానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తిని బార్ కార్యవర్గం తరపున చిరు సత్కారం చేశారు. ఎస్సీ /ఎస్టీ (ప్రివెన్షన్ అఫ్ అట్రాసిటీస్ కేసుల కోసం ప్రత్యేక న్యాయస్థానం స్థాపన, కుటుంబ న్యాయస్థానం స్థాపన, జువెనైల్ జస్టిస్ బోర్డు/కోర్టు స్థాపన, అన్ని కోర్టుల్లో తగిన న్యాయ సిబ్బందిని నియమించడం, కొత్త కోర్టు సముదాయం నిర్మాణం ప్రారంభించడం, ఏజెన్సీ కోర్టులకు రెగ్యులర్ జడ్జిని నియమించాలన్న అభ్యర్థన, జిల్లా వినియోగదారుల వివాద పరిష్కార కమిషన్ స్థాపన తదితర సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.




వసంత్, అదనపు జిల్లా జడ్జి సరిత, సీనియర్ జడ్జిలు ఎం. రాజేందర్, కే. కిరణ్ కుమార్, అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కవిత, జూనియర్ జడ్జిలు కే. సాయిశ్రీ, బి. రవికుమార్, వి. శివ నాయక్, కీర్తి చంద్రికా రెడ్డి, భవాని, సూరెడ్డి, బార్ అసోసియేషన్ తరఫున ఉపాధ్యక్షుడు జే. గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి భాగం మాధవరావు, సహాయ కార్యదర్శి కాసాని రమేష్, కార్యవర్గ సభ్యులు ఉప్పు అరుణ్, అడపాల పార్వతి, మాలోత్ ప్రసాద్, కె. చిన్నికృష్ణతో పాటు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ని కేంద్రం తక్షణమే అమలు చేయాలి

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో పాల్గొన్న తొలి మలి 1969 తెలంగాణ ఉద్యమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రావణ బోయిన నర్సయ్య ముదిరాజ్ మాట్లాడుతూ... బీసిలకు 42 శాతం రిజర్వేషన్లు ను కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఇందులో రాజకీయ



నాయకుల కు తావు లేకుండా ప్రధాని మోడి అమలుచేసి తమరి చిత్త శుద్ధి ని చాటాలన్నారు. ఈసందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొల్లిపల్లి దయానందరావు , కాకెల్లి సైమన్ , రషీదు, గిరీషం, ప్రసాద్, డాక్టర్ రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ కోసం క్యాంపెయిన్ 4.0

**కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ 4.0 లో భాగముగా దేశవ్యాప్తంగా అన్ని సంస్థల పెన్షనర్స్ లో "డిజిటల్ సాధికారత" పెంచాలనే ఉద్దేశం తో పెన్షనర్స్ అందరూ తమ అండ్రాయిడ్ మొబైల్ నుండే మొబైల్ అప్లికేషన్ ద్వారా సిఎంపిఎఫ్/ సిపిఆర్ఎంఎస్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించేందుకు అవగాహన కల్పించేందుకు క్యాంపులను నిర్వహించవలసినదిగా ఆదేశించారన్నారు. దానికి అనుగుణంగా సింగరేణి సంస్థ సిఎంపిఎఫ్ఓ సంస్థల ఆధ్వర్యంలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహించబోతున్నామని, ఇందులో భాగముగా కార్పొరేట్ ఏరియాలో వచ్చే నెల 6 న, ఇల్లందు ఏరియాలో నవంబర్ 11 న, కొత్తగూడెం ఏరియాలో 14వ తేదీన, మణుగూరు ఏరియాలో 19 తేదీలలో డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ లను నిర్వహిస్తామని కావున ఈ పెన్షనర్లు, సిపిఆర్ఎంఎస్ కార్డుదారులు సద్వినియోగపరచుకోవాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సిఎంపిఎఫ్ పెన్షనర్ల కోసమే డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్స్, ఎంపిఎఫ్ రీజనల్ కమిషనర్ వంశీధర్ కుసుంభ సంయుక్తంగా తెలియజేశారు.

# కొత్తగూడెంలో బంద్ సంపూర్ణం...

## - మద్దతు తెలిపిన ప్రతిపక్ష పార్టీలు...

## - ప్రధాన రహదారిపై బైక్ ర్యాలీ...

## - డిపోలకే పరిమితమైన ఆర్టీసీ

**కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం



లో బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా జరిగింది. ఆర్టీసీ బస్సులు అన్ని డిపోకు పరిమితమయ్యాయి. ఒక్క బస్ కూడా రోడ్డెక్కలేదు. ప్రయాణీకులు బస్ ల కోసం బస్టాండ్ లోనే పడిగాపులు కాసారు. వివిధ ప్రాంతాలకు వెళ్ళేవారు బస్ ల కోసం ఎదురు చూస్తూ బస్టాండ్లోనే ఉండిపోయారు. తెలంగాణలో ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ఇందుకు కేంద్రం అడ్డుపడడం సమంజసం కాదంటూ అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాలు విద్యార్థి యువజన మహిళా సంఘాలతో పాటు ప్రజలు ధ్వజమెత్తారు. ఆటో యూనియన్ నాయకులు సంఘీభావంగా బందులో పాల్గొన్నారు. ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో బందు పాటించాయి. జేఏసీ నాయకులు జిల్లా కేంద్రంలో ర్యాలీలు నిర్వహించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్పీ రోహిత్ రాజు సూచనల మేరకు కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ ఆధ్వర్యంలో సిఐలు ఎస్ఐలు పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. కొత్తగూడెం పెద్ద బజార్, చిన్న బజార్ లోని షాపులు తెరుచుకున్నాయి.



# ఇసుక ట్రాక్టర్ వెళుతుండగా ఒక్కసారిగా కుంగిన చప్టా

## - వాగొడ్డుతండా ఎర్రవాగు వద్ద తప్పిన ప్రమాదం

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**

మండల పరిధిలోని మాచినేనిపేట గ్రామం నుంచి వాగొడ్డుతండా గ్రామానికి వెళ్లే మార్గం మధ్యలో ఎర్రవాగుపై ఉన్న చప్టా వద్ద శనివారం రాత్రి పెద్ద ప్రమాదం తప్పింది. మాచినేనిపేట వైపు నుంచి వాగొడ్డు తండా గ్రామానికి ఇసుక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ చప్టా దాటుతుండగా ఒక్కసారిగా చప్టా కుంగి పోయింది. సిమెంట్ కాంక్రీట్ ముక్కలుగా బీటలువారింది. ఇసుక లోడుతో ఉన్న ట్రక్కు కాంక్రీట్ పగుళ్లలో ఇరుక్కుపోయింది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించటంతో ప్రమాదం తప్పింది. ఈ ఏడాది భారీ వర్షాల కారణంగా ఎర్రవాగుకు వరద ఉధృతి బాగా పెరిగింది. ఆ సమయంలో చప్టా పూర్తిగా దెబ్బతిన్నది. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు





సంబంధిత అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. ఇంతలోనే వాగుపై చప్టా పూర్తిగా దెబ్బ తినడంతో ఆయా గ్రామాల ప్రజల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడనుంది. ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి మరమ్మతులు చేపట్టాలని మాచినేనిపేట, వాగొడ్డు తండా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# కోయగట్టు పాఠశాలకు శాశ్వత భవన నిర్మాణం

## - అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

పాల్వంచ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కోయగట్టును అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు సతీష్ కుమార్, సైదులు లతో కలిసి పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా మంజూరైన కోయగట్టు పాఠశాలకు శాశ్వత భవనంను వెంటనే నిర్మించుట కోసం ప్రతిపాదనలు జిల్లా కలెక్టర్కి ఇస్తామని గ్రామస్తులకు తెలియజేశారు. ప్రస్తుతం తాత్కాలికంగా నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలించి, ఆ పాఠశాలలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు. విద్యార్థులకు కావలసిన



అన్ని సదుపాయాలు కల్పిస్తామని ఈ సందర్భంగా గ్రామస్థులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, కాంప్లెక్స్ సిఆర్పి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీసీ బంద్ విజయవంతం..

## - బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి...

## - వామపక్షాల ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్

**ములకలపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా ములకలపల్లి మండలంలో వామపక్షాల ఆధ్వర్యంలో శనివారం సంపూర్ణ బంద్ నిర్వహించారు. ఈ బంద్‌లో భాగంగా మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేయించారు. బీసీల న్యాయమైన వాటాను సాధించేందుకు చేపట్టిన ఈ నిరసనలో వామపక్షాల నాయకులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం డి యూసుఫ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు భాస్కర్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలి. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన



రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఆమోదముద్ర వేయాలి. రిజర్వేషన్ల బిల్లును రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఖరారు చేయాలన్నారు. బీసీల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉదాసీన వైఖరిని ఖండిస్తూ, రిజర్వేషన్లు అమలు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామని నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, సిపిఐ పార్టీ నాయకులు నరాటి రమేష్, మాస్ లైన్ నాయకులు ఎర్రగొర్ల రామారావు, నూప సరోజిని, ఇతర వామపక్షాల నాయకులు అనుమాల సాయి, ఇమ్మానీలు బైరు ప్రసాద్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందే..

**లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

ఈ దేశంలో ఏ సామాజికవర్గ జనాభా శాతం ఎంత ఉందో, వారికి రాజ్యాధికారంలో అంత వాటతో పాటు రాజకీయ, ఆర్థిక, సామాజిక, విద్య, వ్యాపార, ఉద్యోగ, సంక్షేమ, అభివృద్ధి నిధులు అవకాశాలు సమంగా ఉండాలని భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీ పిలుపు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో భాగంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును అమలుచేయుటకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుండగా, మతోన్మాద బీజేపీ ప్రభుత్వం బీసీ బిల్లు అమలుకు మోకాలడ్డి అడ్డుకుంటుందని నాయకులూ ఆరోపించారు. బీజేపీ హటావో బహుజన్ కి బచావో" అని శనివారం జరిగిన బంద్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి కొత్తగూడెం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అర్జున్ రావు, యూత్ కాంగ్రెస్



జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, పూన్నె.శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి ఎం.డి. గౌస్ పాషా, రజాక్ భాయ్, మాజీ సర్పంచులు బండా వెంకటేశ్వర్లు, బలరాం నాయక్, అయూబ్ ఖాన్, అఫ్సర్ ఖాన్, మతిన్, మాచర్ల శ్రీను, యాసారపు నరసింహారావు, గుండ్ల రవి, దూబులో, పాయం లక్షీ ్మనరసు, రమేష్, సంతు, కృష్ణార్జున రావ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# బీసీ బంద్ విజయవంతం...

**చంద్రుగొండ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్రవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా శనివారం మండల కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ కార్యక్రమం విజయవంతమైంది. , వాణిజ్య వ్యాపార దుకాణాలను ప్రవేట్ పాఠశాలలతో పాటు బ్యాంక్ లు మూసివేశారు. బీసీల బంద్ కార్యక్రమానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలకు చెందిన నాయకులు, మున్నూరు కాపు సంఘం, నాయి బ్రాహ్మణ సేవా సంఘం, విద్యార్థి యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. వేయించారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ




కార్యక్రమంలో రాజకీయ నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాల్సి న అవసరం ఉందన్నారు. బీసీ బిల్లును ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సి న బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవోతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోడానికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు




# రిజర్వేషన్లపై గర్జించిన బీసీ సంఘాలు బందులో పాల్గొన్న అన్ని రాజకీయ పార్టీల నాయకులు

## - 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే

**ఆళ్లపల్లి 18 అక్టోబర్ ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో 42 బీసీ రిజర్వేషన్లు ఆగిపోవడంతో మండలంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం కచ్చితంగా ఇవ్వాలని అన్ని పార్టీల ఆధ్వర్యంలో శనివారం బీసీలు అంత ఐక్యతతో బీసి బంద్ నిర్వహించారు. ఆళ్లపల్లి మర్కోడు గ్రామాలలో బీసీలు సంపూర్ణ మద్దతితో వ్యాపార విద్య సంస్థలు ప్రభుత్వ కార్యాలయాలు వాహనాలు బందు పెట్టి గ్రామంలో ర్యాలీలు నిర్వహించి 42 శాతం బీసీ రిజర్వేషన్లు కావాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు రేసు ఎల్లయ్య తాళ్లపల్లి వెంకన్న మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన సంగతి విధితమే కాని ఎక్కడ ఆగిపోయాయని ఎందుకు ఆగిపోయాయని బీసి సంఘాలు బీసీలు ఆవేదన చెందుతున్నారని అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్నట్లుగా అంతా మనమే కేంద్రం నుండి రాష్ట్రం వరకు ఢిల్లీ నుండి గల్లీ వరకు అన్ని పార్టీలు మద్దతే అని బిజెపి బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల కోసం మేము మద్దతిస్తున్నాం అంటున్నారే తప్ప మరి ఈ రిజర్వేషన్లు ఎవరి దగ్గర ఆగిపోయాయంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో 60 శాతం పైనున్న బీసీలు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే బీసి రిజర్వేషన్లు కోర్టులు ప్రభుత్వాలు బీసీలను ఇబ్బంది పెట్టకుండా బీసీల రిజర్వేషన్లు ఇవ్వాలని లేదా తెలంగాణలో బీసిల గర్జన అంటే ఏమిటో చూపిస్తామని రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు బీసీలు ఉగ్రరూపం దాల్చితే ఎన్ని పోరాటాల కైనా సిద్ధమని బీసీ రిజర్వేషన్లు 42 శాతం వచ్చేవరకు ఉద్యమాలు పోరాటాలు ఆగవని ఈ ఉద్యమాలు పోరాటాలు మాకు కొత్తవేమి కావని వారన్నారు. 42 శాతం రిజర్వేషన్లు వచ్చేంతవరకు ఆగేది లేదని ఉద్యమాలు పోరాటాలు కైనా సిద్ధమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బీఆర్ఎస్ కొమరం హనుమంతు కాంగ్రెస్ మాజీ ఎంపీపీ పడిగ సమ్మయ్య సిపిఐ మండల కార్యదర్శి కొమరం హనుమంతు బిజెపి అధ్యక్షులు తాటికొండ శ్రీనివాసాచారి ఎస్ కే ఆఫీజ్ యాసరపు బాబు పొదిల రాము న్యూ డెమోక్రసీ నాయకులు బత్తిని సత్యం రణం మల్లికార్జున్ ఆదాం బీసీలు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బంద్ విజయవంతం...

**లక్షీ ్మదేవిపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:** బీసీ జాక్ తలపెట్టిన బంద్ లక్షీ ్మదేవిపల్లి మండలంలో శనివారం విజయవంతం అయింది. మండలంలో దగ్గరుండి షాపులను బంద్ చేయించారు. బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మాజి కౌన్సిలర్ అంబుల వేణు, బట్టు కనకరాజు, ఇక్బాల్ పాషా మైనార్టీ అధ్యక్షులు, మాజి సర్పంచులు తాడూరి రజాక్, కోరం చంద్రశేఖర్ వార్డు సభ్యులు చెర్ర వెంకన్న పొదిలి వెంకటాచలం ఆత్మ కమిటీ డైరెక్టర్ పొగాకు వెంకటేశ్వర్లు ఎర్రబాటి శీను గోనే సురేష్ తంబళ్ల శీను, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజావరపు మురళి పూర్ణాచారి కార్కొండ రాజు సంపత్త పరాల దాము తరాల మహేష్ జక్కుల శ్రీను పున్నం సంతోష్, బొరపాటి అశోక్



# పత్తి రైతులను ఆదుకోవాలి: సిపిఎం

మధిర అక్టోబర్ 18 ప్రభాతవార్త :

అతివృష్టి వర్షాల కారణంగా నష్టపోయిన పత్తి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మధిర మండలం మల్లారం గ్రామంలోని పత్తి పంటచే లను సిపిఎం పార్టీ బృందం శనివారం పరిశీలించింది. సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు రైతులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతివృష్టి వల్ల జిల్లా వ్యాప్తంగా పత్తి పంట పెసర మరియు ఇతర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని అన్నారు. ప్రతి పంట ఎకరాకు 25 నుండి 30 వేల ఖర్చులు రాగా కేవలం ఒక ఎకరాకు ఒకటి లేదా రెండు క్వింటాలు దిగుబడి మాత్రమే వస్తుందని రైతులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. కౌలు రైతులను అతివృష్టి ప్రభావం తీవ్ర ఇబ్బందులకు అప్పులకు గురిచేసిందని అన్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు పత్తి రైతులు వైపు కన్నెత్తి చూడటం లేదు రైతులు నష్టపోతున్నారన్న విషయం కనీసం గుర్తించడం లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అతివృష్టి వల్ల నష్టపోయిన పత్తి రైతులకు ఎకరాకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు వెంటనే గ్రామాలలోకి వెళ్లి పత్తి పంట జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మంద సైదులు మల్లారం మాజీ సర్పంచ్ ఉపేంద్ర పార్టీ శాఖ కార్యదర్శి షేక్ ఉద్దండ సాహెబ్ మచ్చ అప్పారావు గుండ్లపల్లి వెంకటేశ్వర్లు చిరుమామిళ్ల రాము మచ్చ సత్యనారాయణ కొంగర రంగయ్య ఎర్ర నాగుల నరసింహారావు శీను నల్లమల శ్రీనివాసరావు రమేషు వెంకట్ రాములు షేక్ సైదులు మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.






# మధిరలో బీసీ బంద్ ప్రశాంతం

**- పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీ నాయకులు, కుల సంఘాలు..**

మధిర అక్టోబర్ 18 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో జనాభా ప్రాతిపదికన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్ మధిరలో విజయవంతమైంది. సిపిఐ సిపిఎం తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ బిజెపి ఎంఆర్పిఎస్ ల లతోపాటు స్వచ్ఛంద సంస్థలు బిసి కులసంఘాలు మద్దతు తెలిపి బందులో పాల్గొన్నారు. శనివారం తెల్లవారుజాము నుండి మధిర ఆర్టీసీ బస్టాండ్ నుండి బస్సుల రాకపోకలను నిలిపివేశారు. ఆర్టీసీ డిపో ముందు అఖిలపక్ష పార్టీలు ధర్నా నిర్వహించారు. మధిర ప్రధాన వీధులలో వర్తక వాణిజ్య వ్యాపారాలను మూసివేశారు వ్యాపారస్తులు కూడా బీసీ బందుకు సహకరించారు. ఈ సందర్భంగా అఖిలపక్ష పార్టీ నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లును పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలోబెజవాడ రవిబాబు , శీలం నాగేశ్వరరావు, రామ నర్సయ్య ,టిడిపి నాయకులు నాగలవంచ శ్రీను, సూరం శెట్టి కిషోర్, రమణ గుప్తా, యార్లగడ్డ నరసింహారావు యర్రగుంట రమేష్ ఆళ్ళ కృష్ణ దేవిశెట్టి కృష్ణ లంకిమళ్ళ నాగేశ్వరరావు ఆవుల కిరణ్, తలుపుల వెంకటేశ్వర్లు దూదేకుల జానీ సాలిక సురేష్ కర్ణాటి రామారావు చిలువేరు బుచ్చయ్య బిట్రా వద్దండయ్య షేక్ జహంగీర్ దండిశెట్టి సంపత్ జానీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కూరపాటి సునీల్ మేకల రాజా, పవన్ కళ్యాణ్, పార్శపు ఎనుక, కాంగ్రెస్ నాయకులు సంగయ్య మోదుగు బాబు ఆవుల కృష్ణ చెన్నం స్వామి బాణావతి రమణ నాయక్ వేల్పుల అనంతరామయ్య నూరుద్దీన్ కృష్ణ నాసింశ్రీనివాసరావు శంకరాచారి, తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యక్ష ఉపాధికి ప్రోత్సాహం

**- ప్రత్యేక పర్యవేక్షణలో మోడల్ డెమో ప్లాంటేషన్**

**- ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఆ మూడు శాఖల అధికారులు**

**- జిల్లాలో తొలి మోడల్ డెమో ప్లాంటేషన్**

బూర్గంపహాడ్ ,అక్టోబర్ 18, ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహిళలకు ప్రత్యక్ష ఉపాధి కల్పించాలని ఓ మంచి ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆగస్టు 30వ తేదీన బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామ శివారు నందు జిల్లాలోనే తొలిసారి మోడల్ డెమో ప్లాంటేషన్ ఏర్పాటు చేయాలని స్థలాన్ని పరిశీలించి మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిఆర్డిఏ అధికారులు ఐకెపి అధికారులను ఆదేశించారు. ఆనాటి నుండి ఈ మోడల్ డెమో ప్లాంటేషన్ పనులను మూడు శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విత్తనాల సమయం నుంచే ప్రత్యేక ప్రణాళికను రూపొందించారు. డిఆర్డిఏ అధికారుల సహకారంతో ఎంపీడీవో జమలారెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి భవాని, ఐకెపి ఎపిఎం హేమంతిని, ఈజీఎస్ ఏపీవో విజయలక్ష్మి లు నిత్యం పర్యవేక్షిస్తూ డ్వాక్రా గ్రూపు మహిళలు ఈ ప్లాంటేషన్ ఏర్పాటుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. నిత్యం అధికారులు పర్యవేక్షిస్తూ విత్తన దశలోనే సేంద్రీయ ఎరువులతో మేలైన దిగుబడి సాధించాలనే పట్టుదలతో పనిచేస్తున్నారు. ఈ మోడల్ డెమో ఫామ్ లో ఇప్పటికే ఆరు రకాల కూరగాయలు విత్తనాలను నాటారు అవి ప్రస్తుతం మొక్కల దశలో ఉన్నాయి. బీర,కీర దోస, దోసకాయ, టమాట, కాకరకాయ వంటి కూరగాయలతో పాటు బంతినారు చెల్లించారు. వీటికి చుట్టూ ఐరన్ తో ముళ్ళ కంచెను ఏర్పాటు చేశారు. విద్యుత్ సౌకర్యం కొరకు సోలార్ సిస్టం ఏర్పాటు చేయనున్నారు. డ్రిప్ సిస్టన్ని ఏర్పాటు చేసి విత్తనాలకు, మొక్కలకు నీళ్లు అందిస్తున్నారు. కాగా వారం పది రోజుల్లో కౌజు పిట్టలు బాతులు పెంపకం కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఇటీవల మోడల్ డెమో కేంద్రాన్ని జిల్లా డిఆర్డిఏ అధికారులు పరిశీలించారు.

**- మహిళలకు ప్రత్యక్ష ఉపాధి**

**- ఎంపీడీవో జమలారెడ్డి**



ఈ ఫామ్ లలో పెంచే వివిధ రకాల కూరగాయలు, బంతిపూలు విక్రయాల ద్వారా మహిళలకు ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇటువంటి స్వయం ఉపాధి ద్వారా అవకాశం ఉంటుంది అనే సదుద్దేశంతో తొలిసారి మన మండలంలో ఇదేమో ప్లాంటేషన్ ఏర్పాటు చేయడంతో తాము ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఈ ప్లాంటేషన్ మెరుగైన దిగుబడి సాధించేలా అందరం సమిష్టిగా పనిచేస్తున్నామని తెలిపారు. వారం పది రోజులలో ఇక్కడే కొన్ని పిట్టలు బాతుల పెంపకం కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

**- మోడల్ డెమో ఫామ్ ఏర్పాటుతో ఉపాధి**

**- పంచాయతీ కార్యదర్శి భవాని**



సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో కూరగాయలు పండించే విధానాన్ని ఈ మోడల్ డెమో ఫామ్ ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దామని అన్నారు. విత్తనాలకు సరిపడా నీళ్లు అందేలా డ్రిప్ ప్ సిస్టం ఏర్పాటు చేసామని అన్నారు. ఐకెపి డ్వాక్రా గ్రూప్ మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకే ఇటువంటి మోడల్ ఫామ్ లు భవిష్యత్తులో జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఈ మోడల్ డెమో ఫామ్ ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో, ఏపీఎం, ఏపీఓ ల సహకారంతో సమిష్టిగా పనిచేస్తున్నాను అని అన్నారు.

# గోదావరిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :



భద్రాచలంలోని గోదావరి వంతెనపై నుంచి బాపట్లకు చెందిన బిజ్జో వేగమ్మ అనే 70 సంవత్సరాలు గల వృద్ధురాలు దూకిన ఘటన శనివారం చోటు చేసుకుంది. ఘటన గమనించిన జాలర్లు వెంటనే పడవ సహాయంతో గోదావరిలోకి దిగి వృద్ధురాలిని సురక్షితంగా బయటకు తీశారు.అనంతరం ఆమెను స్థానిక పోలీసులకు అప్పగించగా, పోలీసులు విచారణ ప్రారంభించారు.

# రోటరీ అవార్డు ను దక్కించుకున్న నవ లిమిటెడ్

పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:




ఈ నెల 17న బెంగళూరులో చాంచారి పెవలియన్ వేదికగా జరిగిన రోటరీ ఇండియా నేషనల్ సి ఎస్ ఆర్ అవార్డ్స్ 2025 సదరన్ రీజియన్ కార్యక్రమంలో భాగంగా అతిథి ప్రెసిడెంట్ ,ఫిక్కీ, ఉమా రెడ్డి చేతుల మీదుగా నవ లిమిటెడ్ ప్రతినిధులు ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ రేర్ అడ్మిరల్ ఎల్.వి.శరత్ బాబు, కంపెనీ సెక్రటరీ అండ్ వైస్ ప్రెసిడెంట్ వి.ఎస్.రాజు , జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్ ఎంజీఎం ప్రసాద్ అవార్డును అందుకున్నారు. సామాజిక కార్యక్రమాలు (ఆరోగ్యం, విద్య, జీవనోపాదులు మరియు ఇతర కార్యక్రమాలు)ద్వారా సామాజిక అభివృద్ధికి ఖి నవ లిమిటెడ్ఖి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డు దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఫ్ ఎల్ టి ఎల్ టి ఆర్ టి ఎన్ కే.పి నగేష్, డైరెక్టర్ రోటరీ ఇంటర్నేషనల్ ,ఉమా రెడ్డి, ప్రెసిడెంట్ ఫిక్కి, డి.జి వినోద్ సరోజి, పిడిజి ఆర్.టి.ఎన్ జితేంద్ర అనేజ, ఆర్.టి.ఎన్ రామ్ కుమార్ శేషు, ఆర్.టి.ఎన్ త్రివిక్రమ్ జోషి పాల్గొన్నారు.

# విశ్రాంత హెచ్ఎం పట్టాభి రామయ్య మృతి

**- రోజుల వ్యవధిలోనే దంపతులిద్దరూ మృతి**

మధిర అక్టోబర్ 18 ప్రభాతవార్త :



మధిరకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు, సిరిపురం ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన వాసిరెడ్డి పట్టాభి రామయ్య (92) శనివారం మృతిచెందారు. ఈయన సతీమణి వాసిరెడ్డి భద్రమ్మ పది రోజుల క్రితం మృతి చెందారు. శనివారం భద్రమ్మ దశదిన కర్మ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం పట్టాభి రామయ్య తుది శ్వాస విడవడం తోవారింట విషాదం నెలకొన్నది .

# అటవీశాఖ అనుమతుల కోసం...

- ఏడాదిగా నిలిచిన బిఆర్ పురం లింక్ రోడ్డు నిర్మాణం..
- అసంపూర్తిగా అడవి మార్గంలో 4 కి.మీ తారు రోడ్డు..
- తరాలనాటి కల తీరేది ఇంకెప్పుడు..!?

జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 17:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఖమ్మం జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతం... జూలూరుపాడు మండలంలోని రాజారావుపేట గ్రామం నుంచి ఏన్కూరు మండలంలోని వయా కేసుపల్లి గ్రామం మీదుగా బురద రాఘవాపురం వరకు నూతన రోడ్డు నిర్మాణ పనులు ఏడాదికాలంగా నిలిచిపోయాయి. ఆ ప్రాంతం మొత్తం ఒకప్పుడు దట్టమైన అటవీ ప్రాంతం. ఈ అడవుల్లోకి ప్రజలు రాకపోకలు సాగించాలంటేనే ఒకప్పుడు భయపడేవారు. కాలక్రమేణా కేవలం నాలుగు కిలోమీటర్ల మేర మాత్రమే అటవీ ప్రాంతం మిగిలింది. ప్రజల సౌకర్యార్థం ఈ మార్గంలో రహదారి నిర్మాణం జరిగితే రవాణా అవకాశాలు మెరుగయ్యే అవకాశం ఉంది. ప్రజలకు ఈ రహదారి ఉపయోగకరంగా ఉండనుంది. దీన్ని దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వం హయాంలో మారుమూల ప్రాంతాలను కలుపుతూ రోడ్డు నిర్మాణం కోసం సర్వే నిర్వహించింది. సర్వే నివేదికల ప్రకారం ఆ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని నూతనంగా తారు రోడ్డు నిర్మాణం కోసం చర్యలు




చేపట్టింది. ఇందులో భాగంగానే కొద్ది రోజుల్లోనే జూలూరుపాడు మండలం రాజారావుపేట గ్రామం నుంచి ఏనుకూరు మండలం బురదరాఘవాపురం గ్రామం వరకు సుమారు రూ 9 కోట్ల 75 లక్షల అంచనా వ్యయంతో 10.60 కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ఏదాది ఇచ్చింది. టెండర్ల ప్రక్రియను కూడా అంతే వేగంగా పూర్తి చేయడంతో 14 ఆగస్ట్ 2023న సంబంధిత కాంట్రాక్టర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణం 20 ఫిబ్రవరి 2025 నాటికి పూర్తి చేయాల్సి ఉంది. కానీ రెండు వైపులా మధ్యలో నాలుగు కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతం ఉండటంతో రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. నేటికి ఏడాది గడుస్తున్నా అటవీశాఖ నుంచి అనుమతులు రాకపోవడంతో ఎన్నో ఏళ్ల నుంచి ఆ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తున్న కల నెరవేరే పరిస్థితి కనిపించడం లేదు. వర్షాకాలంలో ఆ మార్గంలో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాజారావుపేట, బురద రాఘవాపురం లింక్ రోడ్డు నిర్మాణం పూర్తయితే ప్రజల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉండటంతో పాటు, ఆ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిన బిఆర్ పురం లింక్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చేతివృత్తుల ద్వారా స్వావలంబన సాధించాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



జిల్లా యువత చేతివృత్తులను అభ్యసించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధించి, సమాజంలో స్థిర స్థానం సంపాదించగలరని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. హైదరాబాద్‌లో ఎన్ ఎస్ టీ ఐ – ఎఫ్ ఎఫ్ సి ఆధ్వర్యంలో నిర్వహించిన"ఫర్నిచర్ ప్రొడక్షన్ అసిస్టెంట్" శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శిక్షణ పూర్తి చేసిన ఎనిమిది మంది గిరిజన యువతను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... చేతివృత్తులు ఎప్పటికీ కాలాతీతం కాని నైపుణ్యాలు. ఈ యువత మూడు నెలలపాటు



కష్టపడి శిక్షణను పూర్తి చేశారు. వారి నైపుణ్యాలతో భవిష్యత్తులో స్థిరమైన ఉపాధి అవకాశాలను పొందడమే కాకుండా ఇతరులకు కూడా ప్రేరణగా నిలుస్తారు అని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పాల్గొన్న అభ్యర్థులు ఫర్నిచర్ తయారీ, ఫిట్టింగ్స్, డిజైన్ మరియు ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లలో ప్రావీణ్యం సాధించారు. శిక్షణ పూర్తయిన తర్వాత వారికి నెలకు రూ.15,000 నుండి రూ.30,000 వరకు పారితోషికంతో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, కొందరికి రూ.1 లక్ష వరకు వేతనాలు పొందే అవకాశముందని కలెక్టర్ వివరించారు. అలాగే జిల్లా యంత్రాంగం తరఫున ప్రతి అభ్యర్థికి రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.5,000 చొప్పున అందజేసినట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర యువత కూడా ఈ తరహా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని స్వావలంబన దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఫర్నిచర్ అండ్ ఫిట్టింగ్స్ స్కిల్ కౌన్సిల్ రీజనల్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ పి. ఆధ్వర్యంలో ఎన్ ఎస్ టీ ఐ హైదరాబాద్ సంస్థ నిర్వహించింది.

## సొంత గూటికి చేరిన రామిరెడ్డి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం గత ఎన్నికలకు ముందు సిపిఐ పార్టీని వీడి బి ఆర్ ఎస్ లో చేరిన మండల సహాయ కార్యదర్శి నోముల రామిరెడ్డి శనివారం సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు రావులపల్లి రవికుమార్,మండల కార్యదర్శి బొల్లోజు వేణు ఆధ్వర్యంలోతిరిగి సొంత గూడు సిపిఐలో చేరారు. ఈ సందర్భంగా ఆయనను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని కారణాలవల్ల పార్టీని వీడవలసి వచ్చిందని తెలిపారు. ప్రస్తుత రాజకీయ పార్టీలలో వస్తున్న మార్పులకు తాను ఇమడలేక 20 ఏళ్ల కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలను మరువలేక తాను తిరిగి తన మాతృ పార్టీకి సిపిఐ లోకి రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలో ఉన్న వివిధ



గ్రామాల్లో తనదైన శైలిలో ప్రజా సమస్యలపై పోరాడి న్యాయం జరిగేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో శక్తి వంచన లేకుండా పార్టీ బలోపేతం చేసేందుకు మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల సహాయ కార్యదర్శి తాటిపూడి రమేష్,కాకా వెంకటేశ్వరరావు,మడకం ముత్తయ్య,అవక తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.


# మండలంలో తప్పిన పెను ప్రమాదం..

- ఓవర్ టేక్ చేస్తూ మరో లారీని ఢీకొన్న బొగ్గు టిప్పర్...
- టన్నులకొద్దీ రోడ్డుపై పడిన బొగ్గు పెల్లలు...
- నిలిచిపోయిన రవాణా..
- ఓవర్ స్పీడే కారణం అంటున్న ప్రమాదం నుండి బయటపడిన.. నవీన్..

చంద్రుగొండ ప్రభాతవార్త :



చంద్రుగొండ మండలంలో పెను ప్రమాదం తప్పిన ఘటన చోటు చేసుకున్నది స్థానికులు ....ఘటన స్థలంలో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ....చంద్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామ శివారు మూలమలుపు వద్ద గురువారం భారీ పెను ప్రమాదం తప్పింది ...సత్తుపల్లి నుండి ఆనంద గని వరకు రోజు భారీ వాహనాలతో అధిక లోడుతో పాటు ఓవర్ స్పీడు లో ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా బొగ్గు రవాణా చేస్తున్నారు మండలంలో నెలలో ఎక్కడో ఒక చోట జాతీయ రహదారిపై బొగ్గు టిప్పర్ల ప్రమాదాలలో పశువులతో పాటు మనసులు మృత్యువాత పడుచున్నారు సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో పాటు డ్రైవర్లకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయకపోవడంతో నిత్యం జాతీయ రహదారుపై ప్రమాదాలు జరుగుతున్న దానిలో భాగంగా గత మూడు రోజుల క్రితం సత్తుపల్లి నుండి ఆనంద గనికి బొగ్గు లోడుతో వెళ్తున్న బొగ్గు టిప్పర్ తిప్పనపల్లి దాటిన తరువాత మూలమలుపు అని కూడా చూడకుండా ఓవర్ టేక్ చేస్తూ హనుమాన్ జంక్షన్ లో వరి పొట్టు అన్లోడ్ చేసి ఇల్లందు వెళుతున్న పొట్టు లారీని



టిప్పర్ ఓవర్ టాక్ చేస్తున్న క్రమంలో అదే సమయంలో కొత్తగూడెం నుండి మోటర్ సైకిల్ పై తిప్పనపల్లి గ్రామానికి వెళ్తున్న కాకాటి నవీన్ అనే యువకుడు చూస్తుండగానే పొట్టు లారీని ఢీకొని తన మోటార్ సైకిల్ కిఎదురుగా రావడంతో రోడ్డు దిగి చెట్ల పొదల్లోకి వెళ్లి పెను ప్రమాదం నుండి ప్రాణాలు కాపాడుకున్నాను అన్నారు ఆయనతోపాటు ఆయన బైక్ వెనకాలే మరో ఇద్దరు కూడా తప్పించుకున్నట్లు తెలిపారు మూలమలుపు అని తెలిసి కూడా టిప్పర్ డ్రైవర్ స్పీడ్ గా రావడంతో భారీ పొట్టు లారీని బొగ్గు టిప్పర్ ఢీకొన్న క్రమంలో బొగ్గు లారీ ఎనకాల డోర్ వుడి టన్నులకొద్దీ బొగ్గు పెల్లలు వందల మీటర్ల పొడవున రోడ్డుపై పడిపోవడంతో అటుగా వెళ్లే వాహనదారులు కొంతసేపు అంతరాయంతో పాటు దుమ్ము దూలితో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు నవీన్ అన్నారు టిప్పర్ డ్రైవ దోజర్ పిలిపించి దాని సాయంతో ప్రక్కకు బొగ్గు పెల్లలు తొలగించడంతో వాహనదారులకు రాకపోకలు జరిగాయి ఈ భారీ పెను ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంఅదృష్టంగా భావించిన. ....ఇప్పటికైనా సంబంధిత అధికారులు చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకునే కంటే ముందుగానే ప్రమాదాలు జరగకుండా టిప్పర్ డ్రైవర్ల కు క్రమశిక్షణ తో పాటు అవగాహన కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని మండల ప్రజలు కోరుకున్నారుగతంలో నైతే నెలకొసారి బొగ్గు టిప్పర్ల డ్రైవర్లకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు సమాచారం . ప్రస్తుతం అధికారులు అక్రమ వసూళ్లకు అలవాటు పడి అవగాహన సదస్సులై మర్చిపోయారు అంటూ మండలంలో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి ఆ రోడ్డుపై ప్రయాణం చేస్తున్న వాహనదారులు



ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు స్పందించి ఇప్పటికైనా టిప్పర్ డ్రైవర్లకు అవగాహన సమావేశాలు నిర్వహించాలని మండల ప్రజలు కోరుచున్నారు.

## బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**

బీసీ రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీసీ జేఏసీసంఘం శనివారం బంద్ కు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ నగరంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీంచారు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా పోలీస్ సిబ్బంది, నిఘా బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచాలని సూచించారు.

## హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై కీలకతీర్పు

- వైద్య ఖర్చులు, మానసిక వేదన పరిహారం చెల్లించాల్సిందే
- జిల్లా వినియోగదారుల కమిషన్

**ప్రభాతవార్త, ఖమ్మం:**

ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీపై కీలక తీర్పు వెలువరించింది. ఆరోగ్య భీమా పాలసీ కింద వైద్య ఖర్చుల క్లెయిమ్‌ను నిరాకరించడం వినియోగదారుల హక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ, బీమా సంస్థ బాధితురాలికి పరిహారం చెల్లించాలంటూ కమిషన్ ఆదేశించింది. ఫిర్యాదుదారు బలగం స్వరూపా రాణి (మధిర మండలం) స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ వద్ద ఐదున్నర లక్షల రూపాయల పరిమితి గల కుటుంబ ఆరోగ్య భీమా పాలసీకి ..15,287 ప్రీమియమ్ చెల్లించినట్లు తెలిపారు. కొద్ది కాలానికే అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా, సంస్థ క్లెయిమ్‌ను తిరస్కరించిందని ఆమె పేర్కొన్నారు. లోక్పాల్ వద్ద కూడా పరిష్కారం లభించకపోవడంతో జిల్లా వినియోగదారుల కమిషన్‌ను ఆశ్రయించారు. కేసును విచారించిన కమిషన్ చైర్మన్ వి. లలిత, సభ్యురాలు ఎ. మాధవీలతలు బీమా కంపెనీ వైఖరిని తప్పుపట్టారు. పాలసీ నిబంధనల ప్రకారం క్లెయిమ్ చెల్లించాల్సి ఉందని స్పష్టం చేస్తూ, బాధితురాలికి ..71,245 వైద్య ఖర్చులు, ..10,000 మానసిక వేదనకు, ..10,000 ఖర్చుల నిమిత్తం మొత్తం ..91,245 రూపాయలు 45 రోజుల్లో చెల్లించాలంటూ తీర్పు ఇచ్చారు. ఫిర్యాదుదారుని తరపున న్యాయవాదులు వెల్లంపల్లి నరేంద్ర స్వరూప్, కొలికొండ శరత్ బాబు, తోట రామాంజనేయులు వాదనలు వినిపించారు.

## అంతరాష్ట్ర దొంగ అరెస్టు..



- పలు చోరీ కేసుల్లో నిందితుడు
- తాళం వేసిన ఇళ్లనే టార్గెట్ చేసి..
- విరాసవంతమైన జీవితాలకి అలవాటు పడి దొంగతనాలు
- రూ.51లక్షల బంగారం, రూ.15లక్షల కారు స్వాదీనం
- విలేకరుల సమావేశంలో ఖమ్మం ఏసీపీ రమణమూర్తి వెల్లడి

**ఖమ్మం అర్బన్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త):**



విలాసాలకు అలవాటు పడి, తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి అనేక ఏళ్లుగా చోరీలకు పాల్పుడుతూ తప్పించుకు తిరుగుతున్న ఓ వ్యక్తిని ఖానాపురం హవేలీ పోలీసులు శనివారం అరెస్ట్ చేసి రిమాండ్కుతరలించారు. శనివారం స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో చోరుడు చేసిన చోరీలకు సంబంధించిన వివరాలను ఖమ్మం ఏసీపీ రమణమూర్తి వెల్లడించారు. ఖమ్మం సీపీ ఆదేశాల మేరకు శుక్రవారంనగర శివారు పరిధి ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలో ఖానాపురం హవేలీ పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా కారులో వచ్చిన ఓ వ్యక్తి పోలీసులను చూసి కంగారుపడి తప్పించుకునే ప్రయత్నం చేయగాఅప్రమత్తమైన పోలీసులు ఆదుపులోకి తీసుకున్నారు. విచారించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లో నివాసం ఉండే మిక్కిలి వంశీకృష్ణ(42), స్వగ్రామం గుంటూరు జిల్లా వేటపాలెం గ్రామం అని తెలుసుకున్నారు. మిక్కిలి వంశీకృష్ణ హుందాగా బ్రతకాలనే ఉద్దేశంతో 17ఏళ్ల వయస్సులోనే ఇంటి నుంచి పారిపోయి హైదరాబాద్ వచ్చాడు. కొంతకాలం జిరాక్స్ షాప్ లో పనిచేసి వచ్చే డబ్బులు జల్సాలకు సరిపోహైదరాబాద్ లోని ఎల్బీనగర్, ఎస్ఆర్ నగర్, కూకట్పల్లి, నార్సింగ్, జీడిమెట్ల ప్రాంతాల్లో తాళం వేసిన ఇళ్లల్లో చోరీలకు పాల్పడేవాడు. ఆ సమయంలో పట్టుబడిన వంశీకృష్ణను పోలీసులు అరెస్ట్ చేసి జైలుకుసైతం పంపారు. బయటకు వచ్చిన వంశీకృష్ణ మళ్లీ అదే తీరులో చోరీలు చేస్తూ సొమ్ముతో బెంగుళూరు, గోవా వంటి పెద్ద నగరాల్లోని ఫైవ్ స్టార్ హోటళ్లలో బస చేసి విలాసవంతంగా గడిపేవాడు. వంశీకృష్ణపైహైదరాబాద్ పోలీసులు కన్నేయడంతో రూటు మార్చి ఖమ్మం, విజయవాడ ప్రాంతాలను ఎంచుకొని దొంగతనాలు చేస్తున్నాడు. కొంతకాలంగా ఖమ్మంలో 1టౌన్, టూటౌన్, త్రీటౌన్, ఖమ్మం రూరల్, కూసుమంచి, నేలకొండపల్లి, వైరా ప్రాంతాల్లో 20 చోరీలను చేసినట్లు చోరుడు ఒప్పుకున్నట్లు ఏసీపీ తెలిపారు. పట్టుబడిన వంశీకృష్ణ నుండి రూ.51లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.15లక్షవిలువైన కారును స్వాదీన పరుచుకోవడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఖానాపురం హవేలీ సీఐ ఆర్ భానుప్రకాశ్, సీఐలు కరుణాకర్, ఎస్సై డీ శ్రావణ్ కుమార్, సిబ్బంది వీ బాబు, వీహరికృష్ణలు ఉన్నారు.

## కాంగ్రెస్ గుండాలు దాడి చేయడం అప్రజాస్వామికం

- పోలీసుల సమక్షంలో దాడి జరగడం శోచనీయం
- రౌడీ మూకలపై తక్షణ చర్య తీసుకోవాలి
- విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం అక్టోబర్ 18, ప్రభాతవార్త:**



బీసీ బంద్ సందర్భంగా బిజెపి కార్యకర్తలు శాంతంగా ప్రజల సహకారంతో ర్యాలీని నిర్వహిస్తుండగా, సత్తుపల్లిలో అకస్మాత్తుగా కాంగ్రెస్ గుండాలు దాడికి దిగడం అప్రజాస్వామికం. ఇది శాంతి, భద్రతకు సవాల్" అని ఖమ్మం బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సత్తుపల్లిలో బిజెపి పట్టణ అధ్యక్షుడు, మండలాధ్యక్షులు, కార్యకర్తలపై దాడికి పాల్పడిన వర్గాల్లో గాదె చెన్నారావు, ఎస్.కే. ఖలీల్, అరవపల్లి సందీప్ గౌడ్, మహమ్మద్ కమల్ పాషా, తమ్మిశెట్టి గణేష్, తోట రాజేష్ సుమారు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు. వారు కాలితో కొట్టి, కూర్చోని గుద్దుతూ, తీవ్రంగా గాయపరిచినట్లు తెలిపారు. రెండోసారి ఇలాంటి దాడి చోటు చేసుకోవడం భయానక పరిస్థితిని సృష్టించిందని, స్థానిక శాంతిని కాపాడటం అత్యవసరమని నెల్లూరి కోటేశ్వరరావు తెలిపారు. "సత్తుపల్లిలో బిజెపి అభివృద్ధిని చూసి అసహనం వ్యక్తం చేసిన కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి దిగడం స్పష్టంగా కనిపిస్తోంది. కుల, మత తేడాలను ప్రేరేపిస్తూ భయానక వాతావరణాన్ని సృష్టించడం అన్యాయమని, ఇది తక్షణమే ఆపకపోతే బిజెపి కూడా చర్యలకు దిగనివ్వాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయి కూడా ఈ ఘటనపై స్పందిస్తూ, రౌడీ మూకలపై తక్షణ పోలీస్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే, పట్టణంలో శాంతి భద్రతను కాపాడటం అత్యవసరమని, భవిష్యత్తులో ఇలాంటి హింసాత్మక సంఘటనలు మళ్ళీ జరగకుండా ప్రభుత్వ చర్యలు ఉండాల్సిన అవసరాన్ని స్పష్టంగా చెప్పారు. ఈ విధంగా కొనసాగితే, ఖమ్మం జిల్లా కురుక్షేత్రం కావడం వలన పరిస్థితి రణరంగంగా మారుతుంది. ప్రభుత్వ సమర్థమైన, తక్షణ చర్యల ద్వారా మాత్రమే భవిష్యత్తులో శాంతిని కాపాడవచ్చు" అని పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, జ్వాలా నరసింహారావు, మందడపు సుబ్బారావు, ఏలూరి నాగేశ్వరరావు, నెల్లూరు బెనర్జీ, రుద్రగాని మాధవ్ ,బాలాజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## ముష్టికుంట్ల వాసికి పిహెచ్డీ అవార్డ్

**ఖమ్మం కల్చరల్ అక్టోబర్ 18 ప్రభాతవార్త:**



ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కె. వి. నారాయణ్ కు"ది రైంటింగ్స్ అఫ్ ఆర్ కె నారాయణ్ ; యాన్ ఎంరిచ్మెంట్ అఫ్ ఇండియన్ ఇంగ్లీష్ "అనే అంశం పై పరిశోధనకు ఉత్తర్ ప్రదేశ్ లోని జిఎస్ యూనివర్సిటీ నుండి ఇంగ్లీష్ లో పీహెచ్.డి పట్టా పొందారు. ఈ అవార్డు రావటం పట్ల గ్రామస్తులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం లోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల్లో ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గ కమ్యూనికేషన్ స్కిల్స్ విభాగం లో పనిచేస్తున్నారు. సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా తన సొంత ఇన్స్టిట్యూట్ క్రేం బ్రిడ్జ్ స్పోకెన్ ఇంగ్లీష్ ద్వారా పేద విద్యార్థుల కు కమ్యూనికేషన్ నైపుణ్యం లో శిక్షణ ఇస్తూ , ఎంతోమందికి ఆంగ్ల భాషా నైపుణ్యాలు నేర్పించారు. పుట్టి పెరిగింది గ్రామీణ నేపథ్యం, డిగ్రీ వరకు తెలుగు మీడియం అయినప్పటికీ పట్టుదలతో ఆంగ్ల భాష మీద పట్టు సంపాదించి పొరుగు జిల్లాలో సైతం మంచి పేరు తెచ్చుకున్నారు. ఒక అంశం మీద ఆసక్తి మరియు పట్టుదల ఉంటే ఏదయినా సాధించవచ్చు అని తెలిపారు.

## నేడు మేయర్ చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ

**ఖమ్మం గాంధీచౌక్ అక్టోబర్ 18 (ప్రభాతవార్త):**



ఆదివారం నాడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు 30 డివిజన్, పంపింగ్ వెల్ రోడ్, అభినవ స్కూల్ దగ్గర నందు ఉదయం 10 గంటలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ ప్రారంభమవుతుంది. 34 డివిజన్ కు 10.30 గంటలకు, 31 డివిజన్ కి 10: 40 నిమిషాలకు నగర మేయర్ పునుకుల నీరజ చేతుల మీదగా ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుంది. కావున లబ్ధిదారులందరూ ఇంటిదగ్గర ఉండవలసిందిగా మాజీ కార్పొరేటర్, సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎర్రం బాలగంగాధర్ తిలక్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

## సర్వజ్ఞలో దీపావళి ఉత్సవాలు

**ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 18, ప్రభాతవార్త:** సర్వజ్ఞ పాఠశాల లో వెలుగుల పండుగ దీపావళిని పురస్కరించుకొని, దీప కాంతుల ఉత్సవంను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ఆర్. వి. నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ.. దీపావళి ప్రాముఖ్యతపై స్ఫూర్తిదాయకమైన సందేశాన్నిచ్చారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయాన్ని దీపావళి సూచిస్తుందని వివరించారు. పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని పిల్లలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.



# మణుగూరులో బంద్ సక్సెస్

**- అన్ని రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు మద్దతు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 18 :







బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం బీసీ జేఏసీ రాష్ట్రవ్యాప్త బంద్ పిలుపులో భాగంగా మణుగూరులో శనివారం నిర్వహించిన బంద్ సక్సెసయ్యింది. ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. దుకాణాలు, పెట్రోలు బంక్‌లు, ఇతర వ్యాపారులంతా స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూసివేశారు. ఈ బంద్‌కు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతో పాటు మాలమహానాడు, ఎమ్మార్పీఎస్, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపి బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల జేఏసీతో పాటు అన్నిపార్టీల నాయకులు మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం మణుగూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలుచేయాలని కోరారు. ఈ బంద్‌వల్ల ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా మణుగూరు ఎస్‌డీపీవో వి.రవీంద్రారెడ్డి పర్యవేక్షణలో ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్సై నగేష్, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీతో పాటు అన్ని రాజకీయపార్టీల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.




# బిసి సంఘాల బందు విజయవంతం

**- స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించిన వ్యాపార, విద్య, ఉద్యోగ సంఘాలు**

**- బిసి బంద్‌కు మద్దతు ఇచ్చిన అన్ని పార్టీలు**

పినపాక, ప్రభాతవార్త, అక్టోబర్ 18:



బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ తో రాష్ట్ర వ్యాప్తంగా బిసి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ మండలంలో విజయవంతం అయింది. బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కి బిజెపి టిఆర్ఎస్ కాంగ్రెస్ సిపిఐ సిపిఎం టీజేఎస్ ఎంఆర్పిఎస్ తో సహా పలు పార్టీలు తమ సంపూర్ణ మద్దతు తెలిపాయి.కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిసెల రామనాథం సీనియర్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉడుముల లక్ష్మారెడ్డి తదితరులు తమ కార్యకర్తలతో స్వచ్ఛందంగా బిసి బందుకు మద్దతు తెలుపుతూ బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అందే వరకు తమంత కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్ రెడ్డి ఆ పార్టీ సీనియర్ నాయకులు తో కలిసి బీసీ నాయకులు నిర్వహించిన బందులో పాల్గొని బిసిలకు 42 శాతం రిజర్వేషన్ దక్కేవరకు తమ పార్టీ తరపున మద్దతు తెలుపుతూ పోరాటం చేస్తామని తెలిపారు.బిజెపి టిడిపి సిపిఐ సిపిఎం టీజేఎస్ ఎంఆర్పిఎస్ నాయకులు సైతం బిసి రిజర్వేషన్ కు తమ పార్టీల తరపున సంపూర్ణ మద్దతును ప్రకటిస్తూ బందులో పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా పినపాక సీతంపేట, ఇ బయ్యారం, ఎక్స్ రోడ్ జానంపేట ప్రధాన గ్రామాలలో బిసి బందుకు వ్యాపారస్తులు సంపూర్ణ మద్దతు తెలుపుతూ స్వచ్ఛందంగా దుకాణాలను ముసివేశారు. అఖిలపక్ష నాయకులు బీసీ సంఘాల నేతలు పలు సంఘాల నాయకులు,స్థానిక పౌరులు బీసీలకు 42 శాతం నిధులు రిజర్వేషన్ కల్పించాలని నినాదాలు చేస్తూఇ బయ్యారం ఎక్స్ రోడ్లో భారీ ర్యాలీ నిర్వహించారు.జనాభా ప్రాతిపదికన రాజ్యాంగ సవరణ తో బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘాల నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తమకు హక్కులు ఉండి ఇంతకాలం అన్ని రకాలుగా నష్టపోయామని భవిష్యత్తులో అలాంటి నష్టాలు జరగకుండా తమకు 42 శాతం రిజర్వేషన్ కచ్చితంగా ఇచ్చేలా పార్టీలు ప్రభుత్వాలు గురిచేయాలని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ పొందే వరకు ఉద్యమాలను ఉధృతం చేస్తామని బిసి జేఏసీ సంఘాల నాయకులు తెలిపారు.తమ న్యాయమైన డిమాండ్ ను ప్రభుత్వాలు చట్టాలు గౌరవించి రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో బిసి సంఘాల నాయకులు, పలు రాజకీయ పార్టీ అధ్యక్షులు బొడ్డు ఏసుబాబు దూలిపుడి శివప్రసాద్ తోట వెంకటేశ్వర్లు గడ్డం మనోహర్ చారి,నిమ్మల వెంకన్న, బత్తుల వెంకటేశ్వర రెడ్డి, ఎక్స్ రోడ్డు బయ్యారం కొత్తగా సంఘం అధ్యక్షులు గుండు సురేష్,మైనారిటీ నాయకులు, ఎమ్మార్పిఎస్ నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



# బొగ్గు ఉత్పత్తికి నిర్థిష్టమైన ప్రణాళికలు రూపొందించుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు**

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18 :



మణుగూరు ఏరియా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్థిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలని సింగరేణి డైరెక్టర్(ఈఅండ్ఎం) ఎం.తిరుమలరావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించి పీకేఓసీ-2, ఓసీ-4, గనులను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి, ఓబీ వెలికితీత పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారీ యంత్రాల పనిగంటలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని డిపార్టుమెంటల్ ద్వారా వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాలన్నారు. ప్రధానంగా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని, ఓబీ వెలికితీత లక్ష్యాన్ని కూడా వందశాతం సాధించాలన్నారు. భారీ యంత్రాలను అనునిత్యం పరిశీలిస్తూ బ్రేక్‌డౌన్‌కు అవకాశం లేకుండా లోపాలను ముందస్తుగానే కనిపెట్టి సత్వర మరమ్మత్తుల ద్వారా బొగ్గు అధిక ఉత్పత్తి జరిగేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాసరావు, ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి, ఏఎస్‌వో వెంకటరామారావు, పీకేఓసీ పీవో వీరభద్రరావు, మణుగూరుఓసీ పీవో డి.శ్రీనివాస్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పీకేఓసీ ప్రాజెక్టు ఇంజనీరు వీరభద్రుడు, డీజీఎం(కేసీహెచ్‌పీ) మదన్‌నాయక్, మణుగూరుఓసీ మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీటీపీఎస్ వద్ద ధర్నా

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18 :



బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా తెలంగాణ ఎలక్ట్రిసిటీ బ్యాక్‌వార్డ్ క్లాసెస్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో బీటీపీఎస్ ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు జి.ఐలయ్య, డి.శ్రావణ్, సీహెచ్.సాయిరాం, సీహెచ్.కృష్ణకాంత్, వి.రాకేష్, బి.రవిప్రసాద్, బి.ప్రసాద్, వెంకట్రావు, సిద్దెల హుస్సేన్, సురేష్‌బాబు, సతీష్‌కుమార్, రామలింగయ్య, ఉమాదేవి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# అంతర్గతరోడ్లకు మరమ్మత్తులపట్ల హర్షం

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18 :



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో అంతర్గతరోడ్ల మరమ్మత్తులు ప్రారంభించడం పట్ల ఏరియా టీబీజీకేఎస్ వైస్‌ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. ఆయన శనివారం పీవీకాలనీలో జరుగుతున్న రోడ్ల మరమ్మత్తు పనులను పరిశీలించి వర్షాలు తగ్గగానే రోడ్ల మరమ్మత్తుల పనులు వేగవంతం చేయడం సంతోషకరమైన విషయమని, ఈ సందర్భంగా ఏరియా అధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి

మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్18 :



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టును సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పోర్టుపోలియో జడ్జి జె.శ్రీనివాసరావును శనివారం మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బద్దం శ్రీనివాసరెడ్డితో పాటు ఎగ్జిగ్యూటీవ్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మణుగూరు కోర్టులో ఉన్న పెండింగ్ సమస్యలు, కోర్టు సిబ్బంది కొరత వంటి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ న్యాయమూర్తికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిగ్యూటీవ్ కమిటీ సభ్యులు గురుకృష్ణ, గొడిశాల వెంకటరత్నం, మధుసూదన్, చిర్రా సరస్వతి, పద్మావతి, అంకం సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# టేకులపల్లిలో బిసీ బంద్ విజయవంతం

**టేకులపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక బిసి రిజర్వేషన్ల కోసం తలపెట్టిన బీసీ బంద్ శనివారం టేకులపల్లి మండల వ్యాప్తంగా విజయవంత జరిగింది. అన్ని రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు బీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి బోడు సెంటర్ వరకు ప్రదర్శనగా వచ్చి బోడు సెంటర్లో మానవహారం చేసారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9ను అమలు చేయాలని. బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని నాయకులు అన్నారు. బంద్ కారణంగా మండలంలోని విద్యాసంస్థలు, వ్యాపార సముదాయాలు, శనివారం సంత, బంద్ చేశారు. బి సి రిజర్వేషన్ కోసం పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేసినందుకు బిసి సంఘ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ ర్యాలీలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్, బేతంపూడి సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు బానోత్ ఊక్లా, కల్తి వెంకటేశ్వర్లు, జరుపుల సుందర్, హర్జ్య బీఆర్ఎస్ నాయకుల బొమ్మర వరప్రసాద్. బోడ బాలు, చీమల



సత్యనారాయణ, ఆమెడ రేణుక, కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్, ఈది గణేష్, బీజేపీ నాయకులు తేజవత్ శంభు, పూన్యనాయక్, చిక్క వెంకటేశ్వర్లు, రవి రాథోడ్, సీపీఐ మండల కార్యదర్శి రాంచందర్, తెలుగుదేశం పార్టీ నాయకులు గుడిపూడి మోహన్ రావు, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భూక్య లాలు, ఎమ్మార్పీస్ నాయకులు నల్లగట్ల వెంకన్న, మెంతన ప్రభాకర్, బీసీ సంఘాల నాయకులు ధర్మపురి వీరబ్రహ్మాచారి, తౌడోజు బిక్షమయ్య, నర్సింగ్ లక్ష్మయ్య, మావునూరి రమేష్, చిర్రా వెంకటయ్య, గాడెపల్లి రాములు, కటుకోజ్వల సురేష్, వాసలతిరుపతి, దామోదర్, గుండా నర్సింహరావు, అంబాల బాబు, ఆరేళ్ళ కుమార్, గాడేపల్లి వెంకన్న ,పాల్గొన్నారు.

# బీసీలకు రిజర్వేషన్‌ను అమలు చేయాలి

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను కేంద్రం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని అఖిలపక్ష నాయకులు బంద్ ను నిర్వహించారు. శనివారం మండల పరిధిలోని కొమారారం గ్రామపంచాయతీ లో బంద్ నిర్వహించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్ ను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొమరారం మండలంలో వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని షాపులు మూసి వేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, సేవాలాల్ సేన నాయకులు, మోతీలాల్, జోగా కృష్ణ, మంచా రమేష్, పోలేపల్లి నాగేశ్వరరావు, బుర్రి ప్రవీణ్, ప్రేమ్ కుమార్, దేవేందర్, రామకృష్ణ, తారాచంద్, సుధాకర్, శ్రీనివాస్, పుష్ప రాజ్, గుగులోత్ దేవా, వాలి, సుధాకర్, జీవన్, శ్రీను, కాంపాటి కృష్ణ, మంద కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### - మెజార్టీ బీసీలకు న్యాయం చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో 50 ఏడు శాతంగా మెజార్టీ బీసీలు ఉన్నారని, రిజర్వేషన్ ను అమలు చేయాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం మండల పరిధిలోని ఉమ్మడి చల్ల సముద్రం పంచాయతీలో బీసీ



సంఘాలు జేఏసీగా ఏర్పడి రాష్ట్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. అగ్రకులాల అధిపత్యంలో నలిగిపోతున్న అణగారిన బీసీ కులాలు, 42 శాతం రిజర్వేషన్ కావాలని బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర గవర్నర్ కేంద్రంలో ఉన్న రాష్ట్రపతికి బిల్లులు పంపించి ఆరు నెలలు గడిచిన ఎలాంటి సమాధానం ఇవ్వకుండా నిరక్ష్యంగా వ్యవహరించడం సరైనది కాదన్నారు. వెంటనే బీసీలకు న్యాయంగా 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు యాకయ్య ,పబ్బు శ్రీను, రాజయ్య, శ్రీను ,కోటయ్య, రమేష్ ,వెంకన్న ,వెంకట్ ,ఐలయ్య ,శ్రీనివాస్ ,ఎల్ నారాయణ ,వెంకన్న, చంద్రయ్య, ఐలయ్య, మోమిన్, ఉప్పలయ్య ,బుచ్చయ్య ధనియాకుల బాబు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నియమ నిబంధనల ఉల్లంఘనలు..!

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



దీపావళి టపాసుల షాపుల యజమానులు ప్రభుత్వ నియమా నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. ప్రభుత్వం సూచించిన నియమాలకు అనుగుణంగా షాపులను ఏర్పాటు చేసుకోవాలి. కొంతమంది వ్యాపారులు లైసెన్స్ లేకుండానే షాపులు ఏర్పాటు చేసుకున్నారన్న సమాచారం గుప్పుమంటుంది. అగ్నిమాపక, పోలీస్, మునిసిపల్, రెవెన్యూ శాఖల అధికారులకు డబ్బులు ముట్టజెప్పి వారి వద్ద నుండి ఎన్ఓసి (నో అబ్జెక్షన్ సర్టిఫికెట్) ను తీసుకొచ్చార అన్న విమర్శలు ప్రజల నుండి వెళ్ళువెత్తుతున్నాయి. కనీసం శాఖల అధికారులు వీరు ఏర్పాటు చేసుకునే షాపుల వద్ద ప్రభుత్వా నియమ నిబంధనలను పాటిస్తున్నారా లేదా అనేది తనిఖీ నిర్వహించాల్సి ఉంది. ఇల్లందు పట్టణంలోని జెకె కాలనీలోని సింగరేణి గ్రౌండ్ లో 27 షాపులు ఏర్పాటు చేసుకున్నారు. వ్యాపారులు తాత్కాలిక షెడ్లు పక్కగా నిర్మించి అగ్ని నిరోధక పదార్థాలతో కప్పి ఉంచాలి. టపాసుల షాపులు ఏర్పాటు చేసుకోవాలంటే షాపులకు మధ్య దూరం కనీసం 3 మీటర్లు ఉండాలి. కానీ షాపులకు మధ్య మీటర్ దూరం కూడా లేకపోవడం గమనార్హం, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, మండే పదార్థాలను దుకాణంలో ఉంచడం పూర్తిగా నిషేధం. షాపుల్లో రెండు అగ్ని నిరోధక సిలిండర్ తో పాటు ఇసుక బకెట్లను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 200 లీటర్ల సమర్థం గల రెండు డ్రమ్ముల నీరు షాపుల వద్ద ఎప్పటికీ సిద్ధంగా ఉండేటట్లు చూసుకోవాలి. పటాసుల దుకాణాల వద్ద సిగరెట్లు, బీడీలు, వంట సామాగ్రి, అగ్నికి సంబంధించిన వస్తువులు ఎలాంటివి షాపుల వద్ద ఉండకుండా చూసుకోవాలి. లైసెన్స్ దరఖాస్తు దారులు 18 ఏళ్ల వయసు పైబడిన వారే ఉండాలి. కాలం చెల్లిన టపాసులను విక్రయించరాదు. దుకాణాల వద్ద విద్యుత్ను జాగ్రత్తగా పకడ్బందీగా ఏర్పాటు చేసుకోవాలని, నాణ్యత కలిగిన కరెంటు వైర్ ను ఉపయోగించాలి. ఏదైనా ప్రమాదం జరిగితే షాప్ యజమానులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. షాపులకు ఇచ్చిన నెంబర్ల ఆధారంగా వరుస క్రమంలో ఉండేలా అధికారులు చూసుకోవాలి. విక్రయాల వద్ద ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా చూసుకోవలసిన బాధ్యత పోలీసులపై ఉంది. షాపులు ఎదురుగా ధరల పట్టిక బోర్డు ఏర్పాటు చేసుకోవాలి. టపాసులు కొనుగోలు చేసుకునేందుకు వచ్చే కొనుగోలుదారుల సురక్షను దృష్టిలో ఉంచుకొని పోలీస్, రెవెన్యూ, మునిసిపల్, అగ్నిమాపక శాఖల అధికారులు సింగరేణి గ్రౌండ్ లో ఏర్పాటు చేసుకునే షాపులను సందర్శించి నియమాలు పాటించని వారికి జరిమానా విధించి దీపావళి పండుగను సురక్షి తంగా జరుపుకునేలా చర్యలు తీసుకోవాలని ఇల్లందు

# బిసి రిజర్వేషన్ల అమలుకు కేంద్ర ప్రభుత్వం సహకరించాలి

**ఇల్లందు అర్బన్, అక్టోబర్18, ప్రభాతవార్త:** బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తు సింగరేణి కాలరీస్ ఇల్లందు ఏరియా బిసి, ఓ బి సి ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఇతర మైన్స్ డిపార్ట్మెంట్స్ లలో మెమోరాండం అందజేశారు.. ఈ సందర్భంగా ఇల్లందు బీసీ అధ్యక్షులు పులి పూర్ణ చందర్రావు మాట్లాడుతూ బీసీలకు 42 రిజర్వేషన్ను అమలు చేయాలని అలాగే జీవో నెంబర్ 9 ని అమలు చేయాలని బీసీ రిజర్వేషన్లు పెరుగుదలను నిరోధించాలని కోర్టును నాశ్రయించామని ,ఈ చర్యలు రాష్ట్ర విభజన లో గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్న బీసీ సమాజం యొక్క హక్కు భవిష్యత్తులలో బీసీ రిజర్వేషన్లకు



రాజ్యాంగ రక్షణ కల్పించాలన్నారు. మన పిల్లల భవిష్యత్తును కాపాడడం మన సమాజ గౌరవాన్ని నిలబెట్టడం వంటి కొరకే ఈ మెమొరండ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ అసోసియేషన్ అధికారులు ఉద్యోగులు కాంట్రాక్ట్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# డైలీ వెజ్ కార్మికుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం

### - సిఐటియూ నాయకులు అబ్దుల్ నబీ

**ఇల్లందు రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



హాస్టల్ డైలీ వేజ్ కార్మికుల పట్ల ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తుందని సిఐటియూ నాయకులు అబ్దుల్ నబీ అన్నారు. శనివారం గత 307 రోజులుగా నిరవేదిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 37 రోజులుగా డైలీ వేజ్ కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం సాగిస్తున్నారన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ వారికి టైం స్కేల్ అమలు చేయడం లేదన్నారు. పాత వేతనాలు చెల్లించాలన్నారు. పలు సమస్యలపై ఎమ్మెల్యేలను కలిసిన ఫలితం లేకుండా పోతుందఅన్నారు. వెంటనే డైలీ వెజ్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని లేనిపక్షంలో, ఉద్యమం ఉధృతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్లూరి కృష్ణ, రామ కళ, మంగ, లక్ష్మణ్, లక్ష్మీనారాయణ, పద్మ, స్వరూప, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌పి శ్రీ భవాని మాత ఆలయంలో



# సహపంక్తి భోజనాలు

**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియా సి. హెచ్. పి లోని శ్రీ భవాని మాత ఆలయ కమిటి ఆధ్వర్యంలో దుర్గాదేవినవరాత్రులలో భాగంగా సహపంక్తి భోజనాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిదిగా ఇల్లందు ఏరియా జి. యం. వి. కృష్ణయ్య విచ్చేసారు. శ్రీ భవాని మాత ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిహెచ్ వి మేనేజర్ జి. దామోదర్ మరియు ఉద్యోగులు పాల్గొన్నారు. తదుపరి మహా అన్న ప్రసాద వితరణ (సహపంక్తి భోజనాలు) కార్యాక్రమంలో ఏరియా అధికారులు ,ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోయస్. ఓ. టూ జి. యం. రామస్వామి, ఏజియం ఐ ఈ



# బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ సంకల్పం

*దమ్మపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

బిసిలకు 42శాతం రిజర్వేషన్ అమలు కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శనివారంబిసి సంఘాల బంద్‌కు మద్దతు తెలుపుతూ నిరసన కార్యక్రమంలోజారె మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలోరాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42!! రిజర్వేషన్ కల్పిస్తూఇటీవల జీవో విడుదల చేయడం జరిగిందని ఆ జీవోను హైకోర్టు తాత్కాలికంగానిలిపివేయడంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూతెలంగాణ బీసీ బంద్ కు పిలుపునిచ్చింద న్నారు. బీసీలకు హక్కుగాలభించాల్సి న రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ కల్పించి బీసీలకు న్యాయంచేయాలని చూస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయాన్ని అణిచివేయాలని కొందరు వ్యక్తులు రాష్ట్ర హైకోర్టు ద్వారా స్టే



విధించడం బాధకరమన్నారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42!! రిజర్వేషన్అమలుపై కట్టుబడి ఉందని బీసీల పట్ల ప్రభుత్వానికున్న చిత్తశుద్ధితో న్యాయంకోసం అవసరమైతే సుప్రీంకోర్టులో పోరాడి బీసీలకు 42!! రిజర్వేషన్లు అందించేవరకు కాంగ్రెస్ పార్టీ బీసీలకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ బందుకార్యక్రమంలో రావు గంగాధరావు, తిరువీధుల జేమ్స్, కాకా రమేష్, గడ్డిపాటిసత్యం, దారా మల్లికార్జునరావు, కోటగిరి సత్యంబాబు, ఎల్లిన రాఘవరావు,చిన్నశెట్టి యుగంధర్, పగడాల రాంబాబు, కేవీ



సత్యనారాయణ, పానుగంటిసుబ్బారావు, పందేటి వెంకటేశ్వరరావు, వనమాల సూరిబాబు, ఎర్రగొర్ల రాధయ్య,పండూరి వీరబాబు, అమర్లపుడి రాము, యార్లగడ్డ శ్రీనివాసరావు, చక్రాలమల్లేశ్వరరావు, సుంకిపాక ధర్మ, ఎస్ కే రహీం, ఎండి వలీపాషా, దొడ్డరమేష్, వాసం రాణి శ్రీను, గంగాధర శ్రీనివాసరావు, పాకనాటి శ్రీనివాసరావు,పొదిలి సత్య ప్రసాద్, పొదిలి జ్యోతి, జలగం వాసు, ఎస్కే గోరె, గట్లనాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చిట్టిబాబు, యార్లగడ్డ బాబు తదితరులు పాల్గొన్నారు.




## పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం తెలపాలి



*దమ్మపేట రూరల్ అక్టోబర్ 18 ప్రభాత వార్త :*

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పార్లమెంట్ లో బిల్లు పెట్టి అమలు చేయాలని బిజెపి ప్రభుత్వాన్ని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు అమర్ల పూడి రాము డిమాండ్ చేశారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని చేపట్టిన బంద్ కు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మద్దతు తెలిపింది. బంద్ కు అన్ని పార్టీల సంపూర్ణ మద్దతు తెలిపాయని,వ్యాపార వర్గాలు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపినందుకు అభినందనలు తెలియజేశారు.

# బిసి బంద్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో 42శాతం బిసి రిజర్వేషన్ కోసం చేపట్టినబంద్‌లో భాగంగా ప్రభుత్వం పాఠశాలలు, బ్యాంకులు, వ్యాపార సంస్థలుమూసివేయబడ్డాయి. ఈ బంద్‌కు అశ్వారావుపేట మండల కాంగ్రెస్ మద్దతు తెలపగాస్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా జారె మాట్లాడుతూ




మన ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనిమాట ఇచ్చిన ప్రకారంగా అసెంబ్లీలో కూడా ఏకగ్రీవంగా తీర్మానం చేసి అన్నిపార్టీల్లో కూడా దీనికి తీర్మానంలో సపోర్ట్ చేశాయన్నారు. దీంట్లో భాగంగాఈరోజు రాష్ట్రంలో ఏ్కదెతే బిసి కుల గణన ఉందో రాజకీయంగా ఆర్థికంగా అన్నిరంగాలలో బీసీలను ముందుకు తీసుకెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడిఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండలం కాంగ్రెస్ పార్టీనాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిడిపి నాయకులు, సిపిఎం, సిపిఐనాయకులు, బీసీ జెఎసి నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌ను అడ్డుకుంటున్న బిజెపి నాయకులు



*దమ్మపేట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు కాకుండా చేస్తామని రాష్ట్ర బిజెపినాయకులు మాట్లాడుతూ అడ్డుకుంటన్నారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పిట్టలఅర్జున్ పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్ బిల్లు అమలకు మద్దతుగా శనివారంజరిగిన బంద్‌లో సిపిఎం మండల కమిటీ పాలొంది. ఈ సందర్భంగా అర్జున్‌మాట్లాడుతూ జనాభాలో అత్యధిక భాగం బీసీలు ఉన్నారని వారి జనాభా ప్రాతిపదికనరిజర్వేషన్లు కల్పించడం వారి న్యాయమైన డిమాండ్అని అన్నారు. రాష్ట్రంలోబిజెపికి అత్యధికంగా ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కేంద్రమంత్రులుఉన్నప్పటికీ కేంద్రంలో మోడీని ఒప్పించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లుతీసుకురావడంలో రాష్ట్రంలో బిజెపి నాయకులు విఫలమయ్యారని అన్నారు. 42శాతంరిజర్వేషన్ అమలుకై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి అఖిలపక్షంసహకారంతో ఢల్లీ కేంద్రంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎంమండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డ లక్ష్మీనారాయణ, శేషుబాబు,శోభన్ బాబు, కేశవరావు, మురహరి రఘు, చెన్నకేశవులు, పిల్లి నాయుడు, కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్‌లపై బిజెపిది ముసలి కన్నీరు

*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*



బిసి రిజర్వేషన్‌ల బిజెపి ముసలి కన్నీరు కారుస్తుందని సిపిఎం జిల్లానాయకులు కొక్కెరపాటి పుల్లయ్య పేర్కొన్నారు. శనివారం 42 శాతం బీసీరిజర్వేషన్ లు పై కోర్టులు ఇచ్చిన తీర్పుల నేపథ్యంలో పలు బీసీ సంఘాలుఇచ్చిన బంద్ పిలుపుకు మద్దతు గా సిపిఎం నాయకులు పాల్గొని ఆందోళననిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ బీజేపీ అనుకుంటే బీసీలకు42!! రిజర్వేషన్లు సాధ్యమేనని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్‌చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండిరగ్ లో పెట్టిన బీజేపీఇప్పుడు మొసలి లా కన్నీరు కారుస్తుందని ఎద్దేవా చేసారు. పట్టణంలో పార్టీపతాకాలు చేతబూని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీసభ్యులు చిరంజీవి, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్ళజోలికి వస్తే ప్రజాపోరాటాలకు సిద్ధం




*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

నిరుపేదల ఇళ్ళ జోలికి వస్తే ప్రజాపోరాటాలకు సిద్ధం అని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు సయ్యద్ సలీం పేర్కొన్నారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలోప్రదర్శన నిర్వహించి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిరచివినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూ ప్రభుత్వ నూతనవిద్యా విధానంలో భాగంగా తీసుకువచ్చిన యంగ్ ఇండియా స్కూల్ పేరుతో పేదలఇళ్ళను కూల్చవద్దని అట్టి స్కూళ్లను గత ఏడాది అగ్రికల్చర్ కాలేజీ పక్కనఉన్న ఉద్యాన వన పరిశోధనా స్థానంలో యంగ్ ఇండియా స్కూల్ కోసం భూమినికేటాయించడం జరిగిందని అన్నారు. 140 కుటుంబాల వారు ఇల్లు నిర్మించుకొనినివాసం ఉంటున్నారని వాటిని ఖాళీ చేయమని ప్రభుత్వ అధికారులు, పోలీసులు 16వతేదీన వచ్చి వారం రోజులలో ఖాళీ చేయమని లేదంటే బుల్డోజర్లు పెట్టి ఇళ్లనుకూల్చేస్తామని బెదిరించడం బాధాకరమన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులుస్పందించి గుడిసెలు వేసుకున్న పేద ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. అట్టిఇళ్ల స్థలాల జోలికి వస్తే ప్రజా పోరాటాలు చేయడానికి కూడా సిద్ధము అనిఅన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నినరామకృష్ణ, నూకవరపు విజయ్ కాంత్, చీపుర్ల సత్యవతి, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గురై రోడ్డుకి అడ్డంగా పడిన చెట్టు
## ట్రాఫిక్‌కు అంతరాయం



*అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

అశ్వారావుపేటలో శనివారం సాయంత్రం పిడుగులతో కూడిన భారీ వర్షం పడిరది. ఈక్రమంలో మండల పరిధిలోని వినాయకపురం ప్రధాన సెం టర్‌లో చెట్టుపైపిడుగుపడటంతో ఆ చెట్టు రోడ్డుకి అడ్డంగా పడిరది. వాహనాలు ఇరువైపులానిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్ప డిరది. స్థానికులు స్పందించి చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## వ్యవసాయ యాంత్రీకరణ పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం
### మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి

*కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త) :*

కూసుమంచి మండలంలోని రైతులందరికీ ప్రభుత్వం నుంచి వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో భాగంగా మండలానికి మాన్యువల్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్, పవర్ టిల్లర్, బ్రష్ కట్టర్ సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయని మండల ఏవో వాణి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుంది. కావున ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు. చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 40శాతం రాయితీ (సబ్సిడీ) మీద ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు దరఖాస్తు ఫారంతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, పట్టాదారు పాస్ బుక్కు జిరాక్స్,రైతు పాస్ పోర్ట్ ఫోటోలు(2) లతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.



# సాదా బైనామా మార్గదర్శకాల కోసం ఎదురు చూపులు



ఏన్కూరు,అక్టోబర్ 18, ప్రభాత వార్త : ఖమ్మం జిల్లాలోని 1.11 లక్షల మంది తెల్ల కాగితాలపై రాసుకున్న భూ కొనుగోలు ఒప్పందాల సాదా బైనామా క్రమబద్ధీకరణ మార్గదర్శకాల కోసం జిల్లా రైతులు..అధికా రులు ఎదురుచూస్తున్నారు.సాదా బైనామా పై న్యాయపరమైన చిక్కులు వీడిన త ర్వాత ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది.కానీ తదుపరి ప్రక్రియకు సంబంధిం చిన మార్గదర్శకాలను మాత్రం విడుదల చేయలేదు.2020 నవంబర్ 10వ తేదీన నుంచి నిలిచిపోయిన ప్రక్రియ ముందుకు ఎలా తీసుకువెళ్లాలని విషయంపై స్పష్టత లోపించింది.రాష్ట్రవ్యాప్తంగా 9.80 లక్షల మంది రైతులు..ఖమ్మం జిల్లాలో 1.11 లక్ష ల మంది రైతులు సాదా బైనామా..క్రమబద్ధీకరణ కోసం నిరీక్షి స్తున్నారు.ఈ వారంలో నే ప్రొసీడింగ్స్ వెలువడవచ్చని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు.అనేక సందేహా లు సాదా బైనామాల క్రమబద్ధీకరణపై నెలకొన్నాయి.భూ పరిపాలన ప్రధాన కమిష నర్ సిసిఎల్ కార్యాలయం నుంచి ఆన్లైన్లో వచ్చిన దరఖాస్తులకు ఎక్స్ పెక్ట్.. రిజెక్ట్ ఆ ప్షనులు మాత్రమే ఇచ్చారు.సాగుదారులకు యాజమాన్య హక్కులు కలిగిన వారికి పంపించే నోటీసులపై.. ఉన్నతాధికారుల నుంచి స్పష్టత లేదు.ఒకవేళ దరఖాస్తులను తిరస్కరిస్తే కారణం తెలియాల్సి ఉంటుంది.కారణం సాంకేతకంగా లేకపోతే న్యాయ పరమైన సమస్యలు తలెత్తే అవకాశం లేకపోలేదు.2025 ఆర్ ఓఆర్ చట్టం ప్రొసీడిం గ్స్ ఎలా..2025 ఆర్ ఓఆర్ చట్టం ప్రకారం సాదా బైనామాల క్రమబద్ధీకరణకు అవ కాశం కల్పించిన.. ఏవిధానాన్ని అమలు చేయాలని దానిపై స్పష్టత రాలేదని రెవె న్యూ అధికారులు అంటున్నారు.ఆర్ ఓఆర్ 1971 చట్టంలో 11,12 సెక్షన్ల ఆధారం గా దరఖాస్తుదారులకు..భూ యాజమాన్యానికి నోటీసులు జారీ చేసేవారు.వాంగ్మూ లం నమోదు చేసి క్షేత్రస్థాయి విచారణ అనంతరం నోటిఫికేషన్ ఇచ్చి..13వ ప్రొసీ డింగ్స్ ద్వారా పట్టాలు ఇచ్చేవారు.కానీ 2025 ఆర్ ఓచట్టం మార్గదర్శకాలలో స్పష్ట త లోపించిందని రెవెన్యూ అధికారుల మాట.సాదా బై నామాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితం గానా? లేక ఫీజులు తీసుకోవాలా? అనే దానిపై స్పష్టత లేదు.ఒకవేళ ఫీజు తీసుకుంటే 1971 ఆర్ ఓఆర్ చట్ట ప్రకారం ? లేక 2025 ఆర్ ఓఆర్ చట్ట ప్రకారం తీ సుకోవాలా? అనే విషయంలోనూ సందేహాలు ఉన్నాయి.అంతేకాదు 2021 అక్టోబ ర్లో రాష్ట్ర వ్యాప్తంగా 4.04 లక్షల సాదా బైనామా దరఖాస్తులను సిసిఎల్ ఏ కలెక్టర్ల లాగినకు పంపినది.వీటిలో సుమారు1.50 లక్షలకు పైగా దరఖాస్తులు కలెక్టర్లు తిర స్కరించారు అన్న సంగతి తెలిసిందే.ఇప్పుడు వీటి పరిస్థితి ఏమిటి? అనే దాని పైన స్పష్టత లేదనేది సమాచారం.2020 లోని దరఖాస్తులకై పరిష్కారమా? సాదా బై నా మాల క్రమబద్ధీకరణ పై జీవో 106 ను గత కొన్ని రోజుల క్రితం విడుదల చేసింది.దీని ప్రకారం 2014కు పూర్వం సాదా బై నామాల ద్వారా క్రయ విక్రయాలు చేయడంతో పాటు 2020 అక్టోబర్ 12 నుంచి నవంబర్ 10 వరకు ప్రభుత్వానికి అందిన దరఖా స్తులను పరిష్కరిస్తారని రెవెన్యూ వర్గాలు అంటున్నాయి.12 ఏళ్లుగా భూమి తమ స్వాధీనంలో ఉన్నట్లు దరఖాస్తుదారులు సమర్పించాల్సి ఉంటుందని చెబుతున్నా రు.సెక్షన్ 6న అనుసరించి కటాఫ్ తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిష్కరిం చేందుకు వీల్లేదని అంటున్నారు.కానీ కటాఫ్ తేదీ తర్వాత అందిన దరఖాస్తులపై మాత్రం.. ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి కోర్టు తీర్పు ఇచ్చిన కొనసాగు తుందన్న కన్సర్వేషన్ తాసిహల్దార్ వారి కార్యాలయం స్పష్టత లేదు.భూభారతి వ చ్చిన తరువాత నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఖమ్మం జిల్లాలోని వివిధ రెవె న్యూ పరమైన సమస్యలపై 75 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి.వీటిలో 45,254 సాదా బై నామాకు సంబంధించినవే ఉండటం గమనారం.ఇందులో 2020 లో చేసు కున్న దరఖాస్తులను మాత్రమే పరిష్కరిస్తారనే చర్చ నడుస్తుంది.2014కీ ముందు తె ల్ల కాగితాలపై కొనుగోలు చేసిన ఐదు ఎకరాలు లోపు కుషిక.. రెండున్నర ఎకరాల త రిఉన్న చిన్న..సన్న కారు రైతుల భూములు రెగ్యులరైజ్ చేస్తామని అధికారులు చె బుతున్నారు.2020 తో పాటు జూన్ లో నిర్వహించిన రెవిన్యూ సదస్సులోనూ చేసి న దరఖాస్తులనే పరిగణలోకి తీసుకుంటామంటున్నారు.2020 కటాఫ్ తేదీ ప్రకార మే దరఖాస్తుల పరిశీలన ఉండవచ్చని భావిస్తున్నారు.మార్గ దర్శకాలు వచ్చాకే ముందుకు సాదా బైనామాకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు రాలేదు.గైడ్లైన్స్ వచ్చాకే తదనుగుణంగా ముందుకు వెళ్తామని అంటున్నారు.




## సిపిఐ శత ఉత్సవాలను జయప్రదం చేయండి

కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త:



సీపీఐ శత వసంతాల సందర్భంగా డిసెంబర్ 26న జరిగే ఉత్సవాల బహిరంగ సభను ట జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ పిలుపునిచ్చారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ లో పుచ్చకాయల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిం కౌన్సిల్ సభ్యుల సమావేశంలో మాట్లాడు తూ బ్యాంకుల జాతీయకరణ పోడు భూముల పట్టాలు సమాచార హక్కు చట్టం లాంటి అనేక ప్రజా ఉపయోగ చట్టాలు సిపిఐ పోరాటాల ద్వారా వచ్చినవేనని అన్నారు.పార్టీ ఉత్సవాలను ఇంటింటా ప్రచారం చేస్తూ నిధులు సమీకరణ చేయాలని కోరారు. జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఎప్పుడు కావాలని వ్యాపార వర్గాన్ని గాని ఉద్యోగ వర్గాన్ని గాని రైతాంగా కార్మికులు గాని ఇబ్బందులు పెట్టలేదని మనం ఎవరు దగ్గరకు పోయినా మన పార్టీకి ఉదారంగా నిధులు ఇస్తారని గ్రామ శాఖలు కమిటీలుగా ఏర్పడి నిధి వసూళ్లకు ప్రణాళిక వేసుకొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యర్రా బాబు, ఏపూరి లతా దేవి, రావి శివరామకృష్ణ, పాపిని సత్యనారాయణ, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉంగరాల సుధాకర్, పుచ్చకాయల వెంకటకృష్ణ, తాతా వెంకటేశ్వర్లు,బానోతు దల్ సింగ్, జనం శెట్టి భూషయ్య,నామ అప్పారావు, పాటి అంతరామయ్య, పురం వెంకట్ ,వెంకటరెడ్డి ,బండి శ్రీను, బాబు సింగ్ ,సలీం పాల్గొన్నారు.

## మాదారంలో బీసీ బంద్ విజయవంతం

కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త



వివిధ రాజకీయ పార్టీలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో మాదారం గ్రామపంచాయతీలో బంద్ విజయవంతమైంది. మాదారం డోలమైట్ టౌన్షిప్ లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామ పంచాయతీ ముందు ధర్నా నిర్వహించారు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను అర్థం చేసుకొని తక్షణమే రిజర్వేషన్ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోయిల శ్రీను కావేటి నాగయ్య గద్దం ఎంకన్న పూనె ఎర్రయ్య తిరుమలగిరి నరేష్ కుమ్మరి కుంట నరేష్ పబ్బుల రాములు పబ్బుల నరేష్ ఉపేందర్ నున్న నాగయ్య గుర్రం ఎంకన్న పొట్లకాయల రమేష్ పవన్ దుంపటి గోవింద పావురాల శేషుబాబు అజ్మీర బాలాజీ రావుల నాగయ్య భోగి భద్రయ్య శాతరాజు పల్లి నాగేశ్వరరావు నోముల మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏనుకూరులో అఖిలపక్ష పార్టీల బంద్ ప్రశాంతం



ఏన్కూరు,అక్టోబర్ 18, ప్రభాత వార్త : కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధంగా వెంటనే 42 శాతం రిజర్వేషన్ బీసీ బిల్లును ఆమోదిం చాలని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్ప నపై జేఏసీ పిలుపు మేరకు ఏనుకూరులో బంద్ విజయవంతమైంది ఏనుకూరులోని ప్రధాన రహదారిపై రాస్తారోకో ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పాల్గొన్నారు.వాణిజ్య సముదా యాలు..పాఠశాలలు..కళాశాలలు..బంద్ కు న స్వచ్ఛందంగా మూత పడ్డాయి. రాందాస్ నాయక్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రి జర్వేషన్ బిల్లును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో అసెంబ్లీలో ఆమోదం పొందిన బిల్లును అమలు చేయుటకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందన్నా రు. జంతర్ మంతర్ లో రెండు రోజులపాటు రి జర్వేషన్లపై ధర్నా చేసిన ప్రటికీ కనీసం రాష్ట్రపతి అపాయింట్మెంట్ కోసం ఎదురు చూసిన గాని కేంద్ర ప్రభు త్వము మాత్రం ఎలాంటి చొరవ చూపలేదని ' అ న్నారు.బీసీలకు 42 శాతం రాష్ట్రంలో అమలు జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోరాటం ఆగదని ఆయన అన్నారు. నేను బీసీ బీసీ అం టూ పదే పదే చెబుతున్న ఈ దేశ ప్రధాని నరేంద్ర మోడీ బీసీల పట్ల ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్న..తక్షణమే పార్లమెంటు సమావేశాలలో 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆ మోదింప జేసి తొమ్మిదోవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.2018లో కెసిఆర్ ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లను 50 శా తం మించకుండా..చట్టం చేసిందని ఆచట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం తొలగిస్తూ ఆర్డినె న్స్ ఇచ్చామని అ న్నారు.ఈ అఖిలపక్ష బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపడం అభినందనీయమని అన్నారు.ఈ బంద్ కార్య క్రమంలో కాంగ్రెస్, టీడీపీ, బీఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, సిపిఎం,జ న సమితి పార్టీల నాయ కులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్,వేముల కృ ష్ణ ప్రసాద్, గుగ్గులోతు ల చ్చిరాం నాయక్,మేడా ధర్మారావు,తాళ్లూరి నవీన్,వాసిరెడ్డి నాగేశ్వరరావు,మాలో తు నరసింహారావు,భూక్యా లాలు నాయక్, నిమ్మల నాగేశ్వర రావు,పఠాన్ మజీద్ ఖాన్,శివ శంకర్ వరప్రసాద్,పూర్ణ కంటి మైసవరావు,ఇంజం శే షయ్య,గిద్దగిరి సత్య నా రాయణ, నల్లమల శివకుమార్,మొగిలి నాగరాజు,కట్టా సత్యనారాయణ,ఎంట్రా తి సాయి,ఆరెం రామయ్య,జాస్తి జనార్దన్,తాళ్లూరి అప్పారా వు,తాళ్లూరి వెంకటప్ప య్య,కొవ్వూరి నాగేశ్వరరావు,వజినేపల్లి దుర్గయ్య,నల్లబోతుల రమేష్,జాగర్లమూ డి రంజిత్ కుమార్,అమరనేని వీరభద్రం,దొంతబోయిన నాగేశ్వరరావు,రేగళ్ల తిరు మలరావు,లెనిన్,వర్ధబోయిన బాబు, బీసీ,అ ఖిలపక్ష పార్టీల కార్యకర్తలు,తదితరు లు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధన బంద్ విజయవంతం

కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త:



రాష్ట్రం లో బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం అఖిలపక్ష ఆ శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. అఖిలపక్ష నాయకులు పధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించి దుకాణాలు ప్రభుత్వ ప్రైవేటు సంస్థలను బంద్ చేయించారు,బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో చేశారు బీసీ రిజర్వేషన్లపై గవర్నర్, కేంద్ర ప్రభుత్వ వైఖరిని నాయకులు నిరసించారు. నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే నరేంద్ర, వజ్జా రామారావు, కేశగాని ఉపేందర్, తలారి దేవ ప్రకాష్, ముక్కా సీతారాములు, అన్నవరపు కృష్ణ, పాసిని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు, పగడాల మంజుల, తలారి చంద్రప్రకాష్, దారావత్ భద్రు, పొలగాని శ్రీనివాస్, అడ్డగోడ ఐలయ్య బానోత్ హిరాలాల్, హర్యానాయక్, జూపల్లి కృష్ణ, దొంకెన రవీందర్, పాలిక సారయ్య, పిల్లి వెంకటేశ్వర్లు, మణికొండ నాగేశ్వరావు, గంగరబోయిన మురళి జూపల్లి కృష్ణ, ు పై ప్రకాష్, సక్రు గంగరబోయిన శ్రీనివాస్ చిన్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ కార్యాలయ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

కారేపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త



పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. అప్పాయి గూడెం గ్రామంలో 20 లక్షలతో ఏర్పాటు చేయ నున్న పంచాయతీ కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు గ్రామీణ ప్రాంతాల్లో అంతర్ రహదారు లకు పూర్తి చేయడానికి ప్రాధాన్యతిస్తున్నట్లు తెలిపారు. ఇంది రమ్మఇళ్లనిర్మాణాలువేగవంతంగా జరుగు తున్నాయని లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండాఅధికారులు పర్యవేక్షించాలని కోరారు. విడతలవారిగా పేదలందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుం దన్నారు. పంచాయతీకి మూ డు గంటల స్థలాన్ని ఇచ్చిన దాతలు రమేష్ చంద్ర గుప్తను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శ్రీనివాసరావు, తహసిల్దార్ రమేష్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, డిఈ కరుణాకర్ రెడ్డి రాజశేఖర్ కార్యదర్శి కృష్ణవేణి కాంగ్రెస్ నాయకులు చంద్రప్రకాష్ పగడాల మంజుల, రామ్మూర్తి, దేవ్లా నాయక్, ఇమ్మడి తిరుపతిరావు అడ్డగోడ ఐలయ్య, సవావట్ నాగులు మేదరి వీరప్రతాప్, ధారావత్ వినోద్, గుగులోత్ బీముడు, గమ్మిడి నరసింహారావు హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బీసీల బంద్ సంపూర్ణం..

**- జేఏసీ ఆధ్వర్యంలో బంద్..**

**- బిజెపి కాంగ్రెస్ పార్టీల మధ్య ఘర్షణ..**

**- సత్తుపల్లిలో ఉద్రిక్తత, ఉత్కంఠ, రంగ ప్రవేశం చేసిన పోలీసులు**

సత్తుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో 9 నీ విడుదల చేయటాన్ని హైకోర్టు, సుప్రీంకోర్టులోసవాల్ చేయగా రిజర్వేషన్ పై కోర్టు లు నిరాకరించడంతో బిసి సంఘాలు నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా శనివారం బందుకు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో అధికార కాంగ్రెస్ పార్టీ, సిపిఐ, సిపిఎం ,సిపిఐ ఎంఎల్, తెలుగుదేశం ,జనసేన, పార్టీలు కలిసి బందులో పాల్గొనగా, బిఆర్ఎస్, బిజెపి, పార్టీలు వేరువేరుగా బందులో పాల్గొని ర్యాలీలు నిర్వహించి బీసీలకు మద్దతు తెలిపారు. ఈ బంద్ సందర్భంగా సత్తుపల్లి పట్నంలోని అధికార కాంగ్రెస్ పార్టీ ,బిజెపి కార్యకర్తల మధ్య వాగ్వివాదం జరిగింది. బిజెపి వారు విద్యుత్ కార్యాలయం నుంచి వస్తుండగా కాంగ్రెస్ పార్టీ వారు ఆ ప్రాంతంలో తారస పడటంతో ఇరువార్గాలు ఒకరిపై ఒకరు మాటల యుద్ధం నెలకొని ఒకరిపై ఒకరు దూషించుకొని ఘర్షణ వాతావరణం నెలకొంది. ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో చివరకి పోలీసులు రంగ ప్రవేశం చేయటంతో వివాదం సద్దుమణిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు ప్రశాంత వాతావరణంలో పట్టణంలో వర్తక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల స్వచ్ఛంద సంస్థల ప్రజాస్వామ్యవాదులు స్వచ్ఛందంగా బీసీ సంఘాలకు సంపూర్ణ మద్దతు గా దుకాణాలు బంద్ చేసి మద్దతు పలికారు. ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితం అయ్యాయి. సాయంత్రం నుంచి యధావిధిగా బస్సులో ఆయా గ్రామాలకు తరలి వెళ్లాయి.

**- బంద్‌కు హాజరైన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే...**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంఘాల ఆధ్వర్యంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బందులో భాగంగా శనివారం సత్తుపల్లిలో బీసీ సంక్షేమ సంగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసు ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ కు రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు హాజరై పట్టణంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ కాకర్లపల్లి రోడ్ నుంచి రింగ్ సెంటర్ వరకు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జీవో 9 ద్వారా విడుదల చేసినప్పటికీ ఈ బిల్లు అమలు చేయడంలో గవర్నర్ పెండింగ్ పెట్టిందని, బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వటంలో బిజెపి నిరాకరిస్తుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. కాంగ్రెస్



ఘర్షణ పడుతున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలు

ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని ఇచ్చిన 42 శాతం అమలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా మంత్రి తుమ్మలన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు పక్షపాతని ఇచ్చిన రిజర్వేషన్లు కూడా అమలు చేయడంలో బిజెపి అడ్డుపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసు,ఏఎంసీ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలా రాణి, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, గాదే చెన్నారావు, కమలపాషా, పింగళి శామ్యూల్, మానుకోట ప్రసాద్, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, రామకృష్ణ, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

**- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీలు నిర్వహించిన రాష్ట్ర బంద్ లో తమ వంతు మద్దతు ఇస్తున్నమని బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆధ్వర్యంలో శనివారం బందులో పాల్గొన్నారు. మాజీ కౌన్సిలర్ షేక్ చాంద్ పాషా, రఘు, అనిల్, ఎస్కే రఫీ, ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**- బిజెపి ఆధ్వర్యంలో..**



బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం అమలు చేయటంలో తాము కూడా మద్దతు ఇస్తున్నామని బిజెపి పార్టీ పార్లమెంటు కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు ఆధ్వర్యంలో పట్టణంలో బందులో పాల్గొని బీసీలకు మద్దతుగార్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లాస్థానిక సంస్థల కన్వీనర్ ఈవి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన మిశ్రా, పాలకొల్లు శ్రీనివాస్ పడిగల మధుసూదన్ రావు లక్షీ ్మనారాయణ తదితరులు హాజరైన వారిలో

# సత్తుపల్లి వార్త

## కార్తీక మాసంలో అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు...

**- కరపత్రాలు విడుదల చేసిన ఎంవిఐ శ్రీనివాసరావు, డిఎం సునీత**

సత్తుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త:



కార్తీక మాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి ప్రముఖ పుణ్యక్షేత్రాలైన అన్నవరం, పంచారామాలకు, ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి సునీత తెలిపారు. శనివారం డిపో మేనేజర్ కార్యాలయంలో స్థానిక ఎం వి ఐ శ్రీనివాస్ తో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు సత్తుపల్లి నుండి అన్నవరం , పంచారామాలకు డీలక్స్ బస్సు బయలుదేరి కార్తీక సోమవారం పుణ్యక్షేత్రాలకు చేరుకుంటుందని అన్నారు. అన్నవరం పెద్దలకు చార్జి 570 రూపాయలు, పిల్లలకు చార్జి 330 నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. (ఒకవైపు మాత్రమే). పంచారామాలకు పెద్దలకు చార్జి 1500 రూపాయలు ,పిల్లలకు చార్జి 770 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె వివరించారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబర్ 4న కూడా డీలక్స్ బస్సులు నడుపుతున్నట్టు ఆమె తెలిపారు. 30 మంది భక్తులు ఎవరైనా ఉన్నట్లయితే వారికి ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయనున్నట్లు ఆమె వివరించారు. ప్రయాణికులే దైవంగా భావించి ప్రయాణికుల సౌకర్యార్థం సత్తుపల్లి డిపో నుండి అన్నవరం, పంచారామాలు అయిన పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ సునీత తెలిపారు.సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులు ఈ సదా అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆమె భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ,వి, ఐ, జె, ఎన్, శ్రీనివాస్ రావు, అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ, మెకానికల్ ఇంజనీర్ చిలువేరు,సాహితి, సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ రాములు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పెనుబల్లిలో బిసి బంద్ విజయవంతం

పెనుబల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ఇచ్చిన బందులో భాగంగా పెనుబల్లిలో శనివారం సంపూర్ణంగా బంద్ జరిగింది. విద్యాసంస్థలు, దుకాణాలు, బ్యాంకులు బంద్ సందర్భంగా మూతపడ్డాయి.బందులో పాల్గొన్న అఖిలపక్ష రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్లో బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆమోదించి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలకు ఎటువంటి ఆటంకాలు కల్పించకుండా అమల్లోకి వచ్చే విధంగా చట్టపరమైన చర్యలు తీసుకునే బాధ్యత అధికారంలో ఉన్న బీజేపీ పై ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీఎం బంజర్ రింగ్ సెంటర్లో అర్ధగంటకు పైగా వాహనాలు ఆపి రాస్తారోకో నిర్వహించారు. పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలోసిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, పొదిల భాస్కర్,బిసి రిజర్వేషన్ పోరాట సాధన సమితి సభ్యులు పాల్గొన్నారు.



## వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా అన్న ప్రసాద వితరణ..

సత్తుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త:

సత్తుపల్లిపట్టణంలోనిద్వారకాపురి ఏడో లైన్ లో వేంచేసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆలయ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జున స్వామి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక పూజలు దేశాలు. అనంతపురం పట్టణానికి చెందిన దంత వైద్యులు డాక్టర్ బెల్లంకొండ శరత్ బాబు శ్రీమతి సుస్మిత చిరంజీవి హితేష్ తల్లి శ్రీమతి సత్యవతి కుటుంబ సభ్యులు చిరంజీవి శ్రీయ పుట్టినరోజు సందర్భంగా స్వామివారి సన్నిధిలో 400 మందికి మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వారిని వెంకటేశ్వర స్వామి నిండు నూరేళ్లు చల్లగా చూడాలని కోరుకుంటూ దేవాలయ కమిటీ తరఫున స్వామి వారి శేష వస్త్రంతో చిరు సత్కారం




చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆలయ బాధ్యులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ ఆలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి ఉబ్బల వెంకటేశ్వరరావు, గాదె నాగు, మహేష్ పాల్గొని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## సమాచార హక్కు చట్టంకు తూట్లు

కల్లూరు, అక్టోబర్ 18, ప్రభాతవార్త:

కల్లూరు మండల పరిధిలోని తెలగవరం గ్రామపంచాయతీ గోడకు ఏర్పాటుచేసిన సమాచార హక్కు చట్టం సూచిక బోర్డుపై తప్పులు తడకలతో తూట్లు పడుతున్నాయి . దీంతో ప్రజలు తికమక పడుతూ కార్యదర్శి ఎవరు ? ఎస్సై ఎవరు? ఇంకను గత రెండు సంవత్సరాల క్రితం బదిలీపై వెళ్లిన వారి పేర్లు సెల్ ఫోన్ నంబర్లు గోడలు పై ప్రత్యక్షము కావడంతో ప్రస్తుతం




ఉన్న కార్యదర్శి మార్పుకు తీరిక లేకపోవడంతో అదేవిధంగా ప్రదర్శనగా ఉంది. దీనిపై సూచిక బోర్డును సవరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నేలకొండపల్లిలో బిసి బంద్ సంపూర్ణంగా సక్సెస్

**నేలకొండపల్లి అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ ల పై పార్లమెంటులో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని కోరుతూ బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపియం, బిజెపి, సిపిఐ, సిపిఐ ఎంఎల్, తో పాటు వివిధ బిసి సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా శనివారం నేలకొండపల్లిలో చేపట్టిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది. మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు గ్రామంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి స్థానిక పిఎసిఆర్ సెంటర్ లో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అలాగే, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పార్టీ జెండాలు చేతబట్టి నినాదాలు చేస్తూ గ్రామంలో ర్యాలీ జరిపారు. అనంతరం, రాస్తారోకో,ధర్నా నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షుడు పాగర్తి



సుధాకర్, సిపియం మండల కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఐ కార్యదర్శి మారెశెట్టి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ పార్టీ డివిజన్ నాయకుడు పగిడికత్తుల రామదాసు ఆధ్వర్యంలో ఆయా పార్టీల శ్రేణులు వేర్వేరుగా ర్యాలీలు నిర్వహించి రాస్తారోకో, ధర్నా ఆందోళనలు నిర్వహించారు. ఈ బంద్ సందర్భంగా నేలకొండపల్లి లో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార, వాణిజ్య సముదాయాలు మూసివేశారు. ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ కార్యదర్శివెన్నబోయిన శీను, మండల బిఆర్ఎస్ నాయకులు మరికంటి వేణుబాబు, ఎండి వాజిద్ ,నెల్లూరు లీలాప్రసాదు, గొలుసు రవి, అనగాని నరసింహారావు, కాసాని నాగేశ్వరరావు, శీలం వెంకటలక్ష్మి , కోటి సైదారెడ్డి, కమదన ప్రవీణ్ ,మాదాసు ఆదాం, లింగం యలమంద, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రామకృష్ణ, కడియాల నరేష్, మండల బిజెపి నాయకులు మన్నె కృష్ణారావు, షేక్. షరీఫుద్దీన్ , కోటి హనుమంతరావు, మండల సిపియం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, ఎడ్ల తిరుపారావు, మండల సిపిఐ నాయకులు కాశబోయిన అయోధ్య, పలువురు టిడిపి నాయకులు, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడులు హేయం

**కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త)** కాంగ్రెస్ పార్టీ గత శాసనసభ ఎన్నికల ముందు బీసీ ఓటర్లను ఆకట్టుకునేందుకు, బీసీ ఓట్లు దండుకునేందుకు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పార్టీ రాష్ట్రంలోకి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కానీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తూ వారిపట్ల కక్షపూరిత వైఖరిని అవలంబిస్తుంది. శనివారం ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో బీసీ రిజర్వేషన్ల కొరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శాంతియుతంగా జరుగుతున్న బంద్ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులపై కాంగ్రెస్ గుండాలు భౌతిక దాడులు చేసి గాయ పరచడంను తీవ్రంగా ఖండిస్తున్నాం అని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ నాయకులు శాంతియుతంగా 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు కొరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్ర రావు పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు సూచన మేరకు బంద్ ను విజయవంతం చేస్తుంటే ఓర్వలేని కాంగ్రెస్ గుండాలు దాడులకు పాల్పడటం వారి దిగజారుడు తనాన్ని తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైనా ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ముగ్గురు మంత్రులు తక్షణమే స్పందించి కాంగ్రెస్ పార్టీ గూండాల భౌతిక దాడులను ఖండించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడాలని కోరారు. లేనియెడల భారతీయ జనతా పార్టీ కూడా అదే రీతిలో ప్రతి స్పందిస్తుందని హెచ్చరిక చేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ రాబోవు శాసనసభ ఎన్నికలలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు నాయకత్వంలో అత్యధిక స్థానాలను గెలిచి, 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు బీసీ నాయకున్ని ముఖ్యమంత్రి చేసి రాష్ట్రంలో బీసీలను రాజ్యాధికారంలోకి తెస్తుందని తెలియజేశారు.

# మండలకేంద్రంలో బంద్ సక్సెస్

**కూసుమంచి, అక్టోబర్ 18 (ప్రభాతవార్త)** బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై అన్నిరాజకీయ పార్టీలు తెలంగాణ బంద్ కు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శనివారం కూసుమంచి మండలకేంద్రంలో చిత్రవిచిత్రాలు చోటుచేసుకున్నాయి. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపిన నేపథ్యంలో ఆ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు వేముల వీరయ్య నాయకత్వంలో బంద్ లో పాల్గొన్నారు. బీజేపీ నాయకులు, తెలంగాణ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని, బీసీలను కాంగ్రెస్ మోసం చేస్తుందని ఆరోపిస్తూ ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా వారూ బంద్ లో పాల్గొన్నారు. తాము రాష్ట్రంలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే బీజేపీ అడ్డుపడుతుందని, అందుకే స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయని, బీసీ సమాజం గమనించాలని తమ ప్రభుత్వం బీసీ పక్షాన పోరాడుతుంటే..బీజేపీ అడ్డుతగులుతుందని అధికార కాంగ్రెస్ కూడా బీసీల బంద్ కు పిలుపు ఇవ్వడం..ఇక వామపక్షాలు తాము బీసీ రిజర్వేషన్ కోసం బీసీల పక్షాన పోరాడుతామని మద్దతు తెలిపి సీపీఐ, సీపీఎం, ఎంల్ న్యూడెమోక్రసీ, మాస్ లైన్, తెలుగుదేశం, ఎంఆర్పీఎస్, బీసీ ప్రజాసంఘాలు, తదితర పార్టీలు సంఘాలు బంద్ కు మద్దతు ఇచ్చి మండలకేంద్రంలో సంపూర్ణంగా



మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఈవో, ఏపీవో, ఏపీఎం కార్యాలయాలు, వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, బ్యాంకులు, రవాణాసంబంధితసేవలు, అన్నీ బంద్ చేయించారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ ఒకరిపై ఒకరు నిందారోపణలు చేసుకున్నారు. బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ లకు బీసీల పట్ల చిత్తశుద్ధిలేదన్నారు. ఉంటే బీసీలకు జనాభా వాటా ప్రకారం రాజకీయ లబ్ది జరిగేదని అన్నారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల పట్ల కపటప్రేమ చూపిస్తుందని దుయ్యబట్టారు. ఇక అధికార కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బీజేపీ కావాలనే బీసీ రిజర్వేషన్లను తొక్కిపడుతుందని, చిత్తశుద్ధి ఉంటే గవర్నర్, రాష్ట్రపతి వద్ద ఉన్న ఆర్డినెన్స్ ఆమోదింపచేయాలని అన్నారు. వామపక్షాల నాయకులు మాట్లాడుతూ భూర్జువా పార్టీలతో బీసీలకు న్యాయం జరగదని, అది ఒక్క కార్మిక, కర్షక పక్షపాత పార్టీలైన వామపక్షాలతోనే అది సాధ్యమన్నారు. ఇలా ఒకే కార్యక్రమంలో అన్నిపార్టీలనాయకులు ఒకరినొకరు నిందించుకోవడం చర్చనీయాంశం అయింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేముల వీరయ్య, మహమ్మద్ ఆసిఫ్ పాషా, బీజేపీ నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి, గడ్డం వెంకటేశ్వర్లు, సీపీఐఎం మండల కార్యదర్శి తోటకూరి రాజు, మల్లెల సన్మతారావు, ఎడవెల్లి రమణారెడ్డి, బిక్షసాని గంగాధర్, బజ్జూరి వెంకటరామిరెడ్డి, ఐ వెంకన్న( న్యూ డెమోక్రసీ), శీలం రామకృష్ణ (బీసీ సంఘం) బారి మల్సూరు (యాదవ సంఘం), ఆజాద్(మాస్ లైన్), నలగాటి రామనాథం(టీడీపీ) కొక్కిరేణి వెంకన్న, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు చెరుకుపల్లి వీరయ్య, మాతంగి రామస్వామి, బీఆర్ఎస్ నాయకులు మల్లీడి వెంకటేశ్వరరావు, బానోత్ కిషన్ నాయక్, బానోతు భిక్షం నాయక్, కొమ్ము వెంకటేశ్వర్లు, నలగాటి నాగేశ్వరరావు, గోపే రాము, వడిత్య బాలకృష్ణ, టీడీపీ నాయకులు గోవింద ఎల్లయ్య, వద్యా సైదులు, సైదుబాబు, షేక్ అల్లి, చారి, మాస్ లైన్ నాయకులు చేపల సత్యనారాయణ, రేపాకుల శివలింగం, బీసీ నాయకులు దాసరి వెంకన్న, కట్ల నాగేశ్వరావు, మక్కపల్లి రామకృష్ణ, ఐఎఫ్టియు కార్మిక వర్గ నాయకులు గోపె రవి, కనకం గోపాల్, భానోత్ లింగ, సైదులు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## తిరుమలాయపాలెంలో బంద్ విజయవంతం



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 18(ప్రభాత వార్త)** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ పిలుపులో భాగంగా శనివారం తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా విజయవంతమయింది. బిఆర్ఎస్,సిపిఐ, ఎంఎల్ న్యూడెమోక్రసీ, సిపిఎం,బిఎస్పీ పార్టీ శ్రేణులు, ఎమ్మార్పీఎస్ సంఘాల నాయకులు బంద్ కు మద్దతు ప్రకటించారు. విద్య, వ్యాపార, వాణిజ్య, అన్ని వర్గాలు బంద్ కు సంపూర్ణంగా మద్దతు తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు సంకీర్తన్ రెడ్డి, బచ్చోడు గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కుల యాదగిరి,కొత్త వెంకన్న(పాల వెంకన్న) వశపొంగు మల్లయ్య,న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ సిపిఎం మండల నాయకులు బింగి రమేష్, బిఎస్పి పాలేరు ఇంచార్జ్ ఎన్నపైన రమేష్, దేవేందర్, నాగభూషణం, మెట్టు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై సిపిఐ బంద్ విజయవంతం



**ఏదులాపురం మున్సిపాలిటీ, అక్టోబర్ 18 (ప్రభాతవార్త):** 42 శాతం బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఏదులాపురం మున్సిపాలిటీ సిపిఐ ఆధ్వర్యంలో వరంగల్ క్రాస్ రోడ్డులో శనివారం చేపట్టిన బంద్ విజయవంతం అయ్యింది.తొలుత సిపిఐ శ్రేణులు అక్కడి సెంట్రల్ బ్యాంక్, ఎస్బిఐ బ్యాంకులను స్వచ్ఛందంగా బంద్ చేపించారు. అనంతరం అక్కడి నుంచి ద్విచక్ర వాహనంపై ర్యాలీగా వెళ్లి సబ్ రిజిస్టర్ కార్యాలయం, ఎదులాపురం మున్సిపాలిటీ, తహసీల్దార్ కార్యాలయం తో పాటు పలు ప్రైవేట్ కార్యాలయాలను బంద్ చేపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల సమితి సభ్యులు దండి రంగారావు, మున్సిపాలిటీ నాయకులు లగిశెట్టి, రమేష్ బియ్యాల రాజు, అక్కినపల్లి కరుణాచారి, దేవయ్య, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి ఘనపరపు ఉపేందర్, సభ్యుడు మిరియాల నరుణ్ తేజ్, ఏఐఎస్ఎఫ్ సభ్యుడు అభిరాం రెడ్డి, సిపిఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ రెబ్బగొండ్ల గోపి తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ రిపోర్టర్ విజయ్ కుమార్ కు మాతృయోగం

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 18 (ప్రభాత వార్త)** తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలో సీనియర్ రిపోర్టర్ కూరపాటి విజయ్ కుమార్ తల్లి మరియమ్మ అలియాస్ లచ్చమ్మ(89) శనివారం ఉదయం 11:00 గంటలకు అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, ఆమె మృతి చెందినట్లు తెలిపారు. మరణ వార్త తెలుసుకున్న జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్ తో పాటు తోటి జర్నలిస్టులు ఆమె భౌతికయాన్నికి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పసలాది నారాయణ,ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీను, ఉపాధ్యక్షుడు పోలేపొంగు నాగరాజు, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ, గాదరి బాబు, మేకల నాగరాజు, గోవింద వెంకట్, గోవింద సురేష్, బోడపట్ల సతీష్, పోలేపొంగు వెంకన్న, కామల్ల వీరయ్య, మెట్టు రుద్రరాజు, వై శ్రీనివాస్, కూరపాటి ఉపేందర్, గండమల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కార్పొరేషన్‌లో పైరవీ రాజ్యం బహిర్గతం

- విధుల్లో చేరకపోయినా ఉద్యోగంలోకి తిరిగి
- బదిలీ అయినా... తిరిగి ఖమ్మం కార్పొరేషన్ లో చేరిన ఇద్దరు ఉద్యోగులు
- పైరవీల రాజకీయం బహిర్గతం..!
- ఎక్కడికి బదిలీ చేసినా పైరవీల ద్వారా తిరిగి ఖమ్మం వస్తాం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త అక్టోబర్ 18:






ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో మళ్లీ ఒక సంచలనం చోటుచేసుకుంది. బదిలీ పై సత్తుపల్లి వెళ్లిన పారిశుధ్య జవాన్ మరియు మధిర వెళ్లిన వార్డ్‌ఆఫీసర్ అయిన ఇద్దరు ఉద్యోగులు, రెండు నెలలు విధుల్లో చేరకుండా పైరవీలతో తిరిగి ఖమ్మం కార్యాలయంలో చేరిన ఘటన పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది. "ఎక్కడికి బదిలీ చేసినా తిరిగి ఖమ్మం వస్తాం" అనే మాట నిజం చేస్తున్నట్లుగా వీరి తిరిగి చేరికపై కార్పొరేషన్ సిబ్బంది నుంచి ప్రజా వర్గాల వరకు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

## - బదిలీ, డిప్యూటేషన్ పేరుతో దందా కొనసాగింపు..!

ఖమ్మం కార్పొరేషన్ లో సంవత్సరాల తరబడి ఒకే చోట పాతుకుపోయి, అవినీతి ఆరోపణలతో బదిలీ అయిన కొంతమంది ఉద్యోగులు, పైరవీలతో తిరిగి అదే పోస్టులలో చేరుతున్నారని సమాచారం. వీరిని డిప్యూటేషన్ లేదా బదిలీ రూపంలో మధిర, సత్తుపల్లి మున్సిపాలిటీలకు పంపినా, అక్కడ విధుల్లో చేరకుండా, నేరుగా తిరిగి ఖమ్మం వచ్చి ఉద్యోగాల్లో చేరిపోయారు. ఈ వ్యవహారంపై అధికారులు కూడా ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఒకవేళ ఏదైనా సాధారణ ఉద్యోగి నెలరోజులు విధుల్లో చేరకపోతే, వారిని "ఆబ్స్క్యాండెడ్"గా పరిగణించి ఉద్యోగం నుండి తొలగిస్తారు. కానీ ఈ ఇద్దరు ఉద్యోగుల విషయంలో మాత్రం ఆ నిబంధనను పక్కనపెట్టి "రెడ్ కార్పెట్" పరిచినట్లుగా తిరిగి విధుల్లోకి చేర్చుకోవడం అనుమానాస్పదంగా మారింది.

## - అసలేం జరిగిందంటే..

ఖమ్మం కార్పొరేషన్ లో పారిశుద్ధ్య విభాగంలో జవాన్, వార్డ్‌ఆఫీసర్ గా పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులపై తీవ్ర అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వారిని ఉన్నతాధికారులు మధిర మరియు సత్తుపల్లి మున్సిపాలిటీలకు బదిలీ చేశారు. ఆ బదిలీకి అనుగుణంగా ఖమ్మం కార్యాలయం వారిని అధికారికంగా రిలీవ్ చేసింది కూడా. అయితే, సదరు ఉద్యోగులు కొత్త పోస్టులలో చేరకుండా కాలయాపన చేశారు. తద్వారా, మధిర మరియు సత్తుపల్లి కమిషనర్లు వీరి గైర్హాజరు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అయినప్పటికీ, ఈ ఇద్దరు ఉద్యోగులు రెండు నెలల తర్వాత సడన్‌గా తిరిగి ఖమ్మం కార్పొరేషన్ లో విధుల్లో చేరిపోయారు. వీరి చేరిక వెనుక ఉన్న "లోబీయింగ్" స్పష్టంగా కనిపిస్తున్నదని సిబ్బంది వ్యాఖ్యానిస్తున్నారు.

## - కమిషనర్ల మార్పులతో వాతావరణం అనుకూలం?

గతంలో కమిషనర్‌గా పనిచేసిన అధికారి వీరిని తిరిగి తీసుకోవడాన్ని స్పష్టంగా నిరాకరించి వైరా మున్సిపాలిటీకి బదిలీ చేశారు. అయితే, ప్రస్తుతం కార్యాలయంలో జరిగిన అధికార మార్పులతో ఈ ఇద్దరు మళ్లీ తమ "ప్రభావ వలయాన్ని" ఉపయోగించి ఖమ్మం కార్యాలయానికి తిరిగి చేరారు."ఎవరి దయతో వీరికి మళ్లీ అవకాశం ఇచ్చారు?", "ఎవరెవరి సిఫారసులు ఈ నిర్ణయానికి కారణమయ్యాయి?" అనే ప్రశ్నలు ఇప్పుడు కార్పొరేషన్ సిబ్బంది మధ్య విస్తృతంగా చర్చకు దారి తీస్తున్నాయి.

## - అధికారుల వివరణ... కానీ సందేహాలు తొలగలేదు..!

ఈ అంశంపై ఖమ్మం కార్పొరేషన్ అసిస్టెంట్ కమిషనర్ జే. అనిల్ కుమార్ వివరణ కోరగా, ఆయన మాట్లాడుతూ "బదిలీ అయిన ఇద్దరు ఉద్యోగులు ఆయా ప్రాంతాల్లో విధుల్లో చేరి తరువాత సిడిఎంఏ కార్యాలయానికి సరెండర్ అయ్యారు. అక్కడి నుండి వారు తెచ్చుకున్న ఆర్డర్ల ఆధారంగా తిరిగి విధుల్లో చేరారు" అన్నారు. అయితే, ఈ వివరణతో కూడా అనుమానాలు తీరలేదు. ఎందుకంటే విధుల్లో చేరకుండా రెండు నెలలు గడిపిన ఉద్యోగులు ఎలాగూ సిడిఎంఏ నుండి తిరిగి ఆర్డర్ తెచ్చుకోవడం సాధ్యమైందన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం లభించలేదు.

## - విమర్శలు వెల్లువెత్తుతున్నాయి..

పౌరసమాజం, స్థానిక ప్రజా సంఘాలు దీనిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. "అవినీతి ఆరోపణలపై బదిలీ చేసిన ఉద్యోగులను తిరిగి అదే పోస్టుల్లో చేర్చుకోవడం అంటే అవినీతికి పరవళ్లు తొడగడం లాంటిదే" అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటన ఖమ్మం కార్పొరేషన్ లోని "అంతర్గత లాబీ వ్యవస్థ" ఎంత బలంగా ఉందో బహిర్గతం చేస్తోందని వారు పేర్కొంటున్నారు. ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయంలో జరుగుతున్న ఈ రీఎంట్రీ డ్రామా అధికార పరిపాలనలో పారదర్శకతపై పెద్ద ప్రశ్నల్ని లేవనెత్తుతోంది. బదిలీ అయిన ఉద్యోగులు విధుల్లో చేరకపోయినా, తిరిగి చేరిన ఈ ఘటనపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాలి.

# భద్రాచలం ఐటిడిఏ బెస్ట్ అవార్డుకు ఎంపిక

- ప్రధానం చేసిన భారత రాష్ట్రపతి
- గ్రామాల అభివృద్ధి నేపథ్యంలో దక్కిన ఫలితం

భద్రాచలం ప్రభాతవార్త :



భద్రాచలం ఐటిడిఏ మరో బెస్ట్ అవార్డుకు ఎంపికైంది. భారత రాష్ట్రపతి అవార్డున ప్రధానం చేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.... ఐటీడీఏ పరిధిలోని మారుమూల గిరిజన గ్రామాలను విజన్ 2030 నాటికి అభివృద్ధిలోకి తీసుకురావడానికి ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్, ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధికి అధికారులు చూపిన ప్రతిభకు న్యూఢిల్లీ విజ్ఞాన్ భవన్లో ఈ నెల 17 న భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, భద్రాచలం ఐటీడీఏ కార్యాలయానికి బెస్ట్ అవార్డు ప్రధానం చేయడం జరిగిందని భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్తీ ఆభాజాన్ జాతీయ గౌరవ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఐటీడీఏ పరిధిలోని మారుమూల 19 మండలాలలోని 130 గ్రామాలలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఇందులో ముఖ్యంగా ఐదు శాఖలు (గిరిజన సంక్షేమ శాఖ, గిరిజన విద్యాశాఖ, వైద్యశాఖ, రూరల్ డెవలప్మెంట్, అంగనవాడి) శాఖలను సమన్వయం చేస్తూ ప్రతి గ్రామంలో ఆది కర్మయోగి అభియాన్ పథకం అమలు చేయడానికి, ఐదు శాఖల అధికారులకు స్టేట్ లెవెల్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి వారి ద్వారా జిల్లా మాస్టర్ శిక్షకులకు శిక్షణ అందించడం జరిగిందని, వీరి ద్వారా మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులకు శిక్షణ అందించి విజన్ 2030 నాటికి 130 గ్రామపంచాయతీలు అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి అన్ని శాఖలను సమన్వయం చేయడం జరిగిందని పిఓ తెలిపారు. గ్రామములో సాతి సహాయోగులను నియమించి వారి ద్వారా గ్రామంలో పర్యటించి గ్రామంలోని సమస్యలు తెలుసుకుని ప్రతి గ్రామములో నెలకొన్న సమస్యలు వారికి కావలసిన మోలిక వసతులు 65 అంశాలలో 1,341 కోట్లు ప్రతిపాదనలను తయారుచేసి పోర్టల్ లో అప్లోడ్ చేయడం జరిగిందని అన్నారు. 130 గిరిజన గ్రామాలలో ఆదిసేవా కేంద్రాలు ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరిగి గ్రామంలో నెలకొన్న సమస్యలు మరియు మోలిక వసతులకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించడానికి ఐటీడీఏ తరఫున సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో సున్నం రాంబాబు మరియు ఇతర ప్రత్యేక అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించి, అలాగే ఎంపీడీవోలు, గ్రామ సెక్రటరీలు మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో గిరిజన సంక్షేమ సాధికారత మరియు సమ్మేళిత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ప్రదర్శించబడిన అంకితభావం, నిబద్ధత, ఎంతో ప్రశంసనీయమని, ఆది ఖర్మయోగి అభియాన్ పథకం అమలు కోసం అత్యుత్తమ పనితీరు, ఆదర్శప్రాయమైన సహకారాన్ని ఉత్తమంగా ప్రదర్శించినందున భద్రాచలం ఐటీడీఏను గుర్తించి అత్యుత్తమ పనితీరు అవార్డును ప్రకటించడం జరిగిందని, సంబంధిత అధికారులు చాలా బాధ్యతతో విధులు నిర్వహించి ప్రతిపాదనలు తయారుచేసి సకాలంలో పంపినందుకు మన జిల్లాకు మరియు ఐటీడీఏకు ఈ అవార్డు రావడం గర్వకారణమని, ఈ సందర్భంగా ఆది ఖర్మయోగి అభియాన్ కార్యక్రమంలో ఎంతో బాధ్యతతో ప్రతిభ చూపిన ప్రతి ఒక్కరిని అభినందిస్తున్నట్లు పీవో ఈ సందర్భంగా పేర్కొన్నారు.




# విద్యాలయాలపై సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

- సదుపాయాల మెరుగుదలకు తక్షణ చర్యలు

భద్రాచలం ప్రభాతవార్త :





భద్రాచలం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి గత కొన్ని వారాలుగా విద్యా రంగాన్ని బలోపేతం చేసే కృషిలో భాగంగా భద్రాచలం సబ్ కలెక్టర్ భద్రాచలం కేంద్రంలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, గిరిజన సంక్షేమ రేసిడెన్షియల్ స్కూల్ (పిల్లలు), కేజీబీవీ భద్రాచలం, డిగ్రీ కాలేజీ (భద్రాచలం), ఎస్సీ, బీసీ బాలుర వసతిగృహం (భద్రాచలం), జెడ్‌పిహెచ్ఎస్ (గర్ల్స్) భద్రాచలం, కేజీబీవీ బూర్గంపాడు, ఏహెచ్ఎస్ రేసిడెన్షియల్ స్కూల్ (బాయ్స్) – గోంధిగూడెం (అశ్వాపురం మండలం) ఏహెచ్ఎస్ రేసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్) – ఎల్ సి రెడ్డి పల్లి (పినపాక మండలం) వంటి పలు విద్యాసంస్థలను ఆకస్మికంగా పరిశీలించారు. భద్రాచలం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ సందర్శనలో, ఐ ఐ టి జేఈఈ, నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు... అదనపు రిఫరెన్స్ పుస్తకాలు, అధ్యయన సామాగ్రి కోసం అభ్యర్థించారు. దానికి డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ వెంటనే చర్యలు తీసుకొని అవసరమైన వనరులు అందజేసేటట్లు చర్యలు చేపట్టారు. అలాగే గిరిజన సంక్షేమ రేసిడెన్షియల్ స్కూల్ (గర్ల్స్), భద్రాచలం, జెడ్‌పిహెచ్ఎస్ (గర్ల్స్), భద్రాచలంలో విద్యార్థినిల కోరిక మేరకు ఫ్యాన్లు మరియు ట్యూబ్‌లైట్లు ఏర్పాటు, సంబంధిత అభ్యర్థనలు కూడా వెంటనే పరిష్కరించారు. తద్వారా విద్యార్థులకు అనుకూలమైన పాఠశాల వాతావరణం కల్పించారు. అదేవిధంగా ప్రతి పాఠశాల పర్యటనలో భాగంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, వంటశాల, వసతి గృహాలు, త్రాగునీటి సదుపాయాలు మరియు మరుగుదొడ్లను పరిశీలించారు. డివిజనల్ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థుల విద్యా ప్రగతికి అనుకూలమైన వాతావరణం సృష్టించడం, అవసరమైన అకడమిక్ వనరులు అందించడం ద్వారా విద్యా నాణ్యతను పెంపొందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# ప్రజలు పండుగను సంతోషంగా జరుపుకోవాలి

- టీజిఆర్ఎస్ఏ అధ్యక్షుడు భద్రు..

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

జిల్లా ప్రజలు దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని టీజిఆర్ఎస్ఏ అధ్యక్షుడు బాదావత్ భద్రు అన్నారు. ఈ పండుగ అందరికి ఎంతో ప్రత్యేకం అని, బాణాసంచా కాల్చే సమయంలో ప్రజలు, పిల్లలు తగు జాగ్రత్తలు పాటించాలి అన్నారు. కుటుంబ సభ్యతలతో అందరు కలిసి సంతోషంగా పండుగను జరుపుకోవాలని చెప్పారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలయేంత వరకు ఉద్యమం ఆగదు



*మఠంపల్లి. అక్టోబర్ 18 ప్రభాతవార్త.*

రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42!! రిజర్వేషన్ ఇచ్చేందుకు కొన్ని పార్టీలు నానా యాగి చేస్తున్నాయని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమల అయ్యేంతవరకు ఉద్యమం ఆగేది లేదని బీసీ సంఘాల నాయకులు పలు రాజకీయ పార్టీల నాయకులు అన్నారు. శనివారం మఠంపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు బీసీ సంఘాల నాయకులు, తలపెట్టిన బంద్ విజయవంతం అయింది. కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం, టిడిపి, పలు ప్రజాసంఘాలు బందుకు మద్దతు తెలిపాయి ముందుగా దుకాణ సముదాయాలను బంద్ చేయించి పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు బందు చేయించారు. అనంతరం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీసీల రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న వారిని ఉపేక్షి ంచేది లేదన్నారు 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేంతవరకు ఉద్యమం ఆగదని బీసీలు అందరూ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో జాల కిరణ్ యాదవ్ మలి కంటిబుచ్చయ్య వల్లపు దాసు జోస్ గౌడ్ భద్రం రాజు రామారావు కర్ని వెంకటేశ్వర్లు తవిడ బోయిన కృష్ణ భువనగిరి ప్రకాష్ బాబు కంటులక్ష్మయ్య తవిడ బోయిననాగేశ్వరరావు భాష్యం వీరబాబు ప్రభుదాసు శౌరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజు నాయక్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య సిపిఎం పార్టీ నాయకులు శాగం రెడ్డి జగన్మోహన్ రెడ్డి బాలు నాయక్ అమరారపు పున్నయ్య ఒంటి పులి శ్రీనివాస్ షేక్ కరీం ఎం ఎం యాదవ్ బుర సోమయ్య చిలక గురువయ్య రామిశెట్టి అప్పారావు మామిడి దుర్గయ్య బొప్పి మహాలక్షి ్మ బుడిగ జయమ్మ కొమ్ము సైదులు దైద రాయలు వల్లపు దాసుహనుమంతు వి శ్రీనివాస్ బి హుస్సేన్ నరేష్ రవి నాగరాజు మల్లేష్ అంజి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కామేపల్లి లో బంద్ విజయవంతం

*కామేపల్లి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:*

బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే చట్ట భద్రత కల్పించాలని అఖి లపక్ష పార్టీల నేతలు,బీసీ సంఘాల నా యకులు డిమాండ్ చేశారు.శనివారం కామేపల్లి మండల కేంద్రంలో అఖిలపక్షం,బీసీ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో బంద్ ను విజయవంతంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా భారీ ర్యాలీ



నిర్వహిం చారు.అనంతరం కాంగ్రెస్,సిపిఎం,సిపి ఐ,బీఆర్ఎస్,బిజెపి,మాస్ లైన్,ఎన్ డి నేతలు



బీసీ సంఘాలతో కలిసి మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించారు.డిమాండ్లతో కూడిన మె మొరండమును తాసిల్దార్ సిహెచ్ సుధా కర్ కు అందజేశారు.పెండింగ్ లో ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో బం ద్ ప్రశాంతంగా,విజయవంతంగా నిర్వ హించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య,మండల నాయకులు దేవేండ్ల రామకృష్ణ,బొడ్డు లక్షీ ్మనారాయణ, చామం తుల విశ్వనాథం,కమటం వెంకటేశ్వర్లు,వరికొల్లు సైదులు,సిపిఎం నాయకులు డి. కృష్ణ,బి.శ్రీను,వి.నాగభూషణం, సిపిఐ నాయకులు ఏ.లతా దేవి,అమిరిబోయితిరవయ్య,వుచ్చకాయల



వెంకటేశ్వర్లు, కోటయ్య, బిఆర్ఎస్ నాయకులు ఏ. అచ్చయ్య, కె.రాంబాబు,ఏ.రాజు, బీజేపి నాయకులు బి.రంగారావు,బి.శ్రీను నాయక్,జర్పల రామారావు,పోలూరి రామచంద్రయ్య, మాస్ లైన్ నేత ఎన్వి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లిలో బీసీ బంద్ విజయవంతం

*గరిడేపల్లి, అక్టోబర్ 18, ప్రభాతవార్త :*

రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బీసీ బంద్ గరిడేపల్లి మండలం శనివారం విజయవంతంగా జరిగింది. అన్ని రాజకీయ పార్టీలకు చెందిన బీసీ నాయకులు, కార్యకర్తలు ఇతర అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. దుకాణాలు మూసి వేయించారు. ప్రభుత్వ కార్యాలయంలో పనులు చేయొద్దంటూ కోరారు. గరిడేపల్లి లో తాసిల్దార్ కార్యాలయం నుంచి కల్మలచెరువు క్రాస్ రోడ్డు వరకు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించింతవరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ జీవో విడుదల చేయడమే కాకుండా, దానిని గవర్నర్ కి పంపించడం కూడా జరిగిందని తెలిపారు. కానీ బిజెపి పార్టీకి అనుకూలమైన గవర్నర్ కావడంతో దానిని ఆమోదించకుండా పెండింగ్ లో పెట్టడం సరైంది కాదన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేసేందుకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు సిద్ధపడితే కేంద్ర ప్రభుత్వం దానికి



అడ్డుపడుతుందని ఆరోపించారు. నేడు తలపెట్టిన బందులో బిజెపి నాయకులు కూడా పాల్గొన్నారనీ వారు తమ రాష్ట్ర నాయకులతో కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసే విధంగా కోరాలని ఆయన పిలుపునిచ్చారు. బీసీ బందు కు సహకరించిన వ్యాపారస్తులకు వాణిజ్య సంస్థ ప్రతినిధులకు, వివిధ రాజకీయ పక్షాల నాయకులకు కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లి తో పాటు మండలంలోని కీతవారిగూడెం, వెలిదండ, గడ్డిపల్లి, కల్మలచెరువు, రాయినిగూడెం తో పాటు పలు గ్రామాల్లో బీసీ సంఘాల నాయకులు ఆధ్వర్యంలో బందు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బి ఆర్ ఎస్, సిపిఎం, సిపిఐ, సిపిఐ, బి జె పి, టిడిపి, వివిధ రాజకీయ పార్టీల కు సంబంధించిన అనుబంధ సంఘాలు నాయకులు త్రిపురం అంజన్ రెడ్డి, కటకం రమేష్, పెండెం ముత్యాల గౌడ్, బల్దూరు సందీప్, కీత రామారావు, వీ.టి, షేక్ యాకుబ్, కీసర నాగయ్య, షేక్ చాంద్ మియా, ముచ్చపోతుల కృష్ణ, ఒరుగంటి చిరంజీవి, మంగళగిరి నాగరాజు, ఎలక్ట్రీషియన్ కాశయ్య, మేకపోతుల నాగయ్య, యానాల సోమయ్య, మండవ సైదులు, రావుల రాములయ్య, కొలిపాక శ్రీను, కొలిపాక నారాయణ, కొలిపాక కృష్ణ, సైదులు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు న్యాయబద్ధమే..ఐకాస

*కొణిజర్ల అక్టోబర్ 18 ప్రభాత వార్త:*

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు కల్పించి 42శాతం రిజర్వేషన్లు న్యాయబద్ధమే నని అన్ని పార్టీల నాయకులు,వామపక్ష, విద్యార్థి సంఘాలు ముక్త కంఠంతో నినదిస్తూ కొణిజర్ల మండలంలో శనివారం బందులో పాల్గొన్నారు. బీసీ ఐకసఈరోజు బీసీ బంద్ కు బీసీ సంఘాలు, సిపిఐ(ఎం), ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు విద్యాసంస్థలు సంపూర్ణంగా మూటపడ్డాయి.ఈ సందర్బంగా కాంగ్రెస్ పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42!! రిజర్వేషన్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన బిల్లును బిజెపి ప్రభుత్వం నేటికీ ఆమోదం తెలపకుండా నిలువరించడమే కాకుండా, ఏమి తెలియనట్లు తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 42 శాతం రిజర్వేషన్ బిల్లుకు సంబంధించిన రాష్ట్ర బందుకు సంపూర్ణం మద్దతు ప్రకటించడం కపటకం ఆడుతూ రెండు నాలుకల దోరనిని బీజేపీ విడనాడాలని, బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేసి, నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ బీఆర్ఎస్, బీసీ, ఇతర కులసంఘాలు,విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# నేరేడుచర్ల లో బంద్ విజయవంతం

*నేరేడుచర్ల అక్టోబర్ 18 ప్రభాతవార్త*

బీసీ రిజర్వేషన్ ల పై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ తెలంగాణ బిసి జేఏసీ పిలుపుమేరకు శనివారం నేరేడుచర్లలో చేపట్టిన బంద్ విజయ వం తమైంది, బీసీ హక్కుల సాధన సమితి, కాంగ్రెస్,బిఆర్ఎస్, బి జె పి,టిడిపి, సిపిఎం, సిపిఐ, జనసేన,ఎమ్ ఆర్ పి ఎస్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల నాయకులు కార్యక ర్తలు వివిధ వ్యాపార సంస్థలు వాణిజ్య సంస్థలు కార్యాలయాలు బంద్ చేయించి స్థానిక ప్రధాన కూడలి వద్ద రాస్తారోకో చేశారు, ఈ బంద్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు కొణతం చిన్న వెంకటరెడ్డి , నూకల సందీప్ రెడ్డి,సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర రావు బిఆర్ఎస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, టిడిపి మండల అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య జనసేన నాయకులు సరికొప్పుల నాగేశ్వరరావు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను రావుల సత్యం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాసు గౌడ్ కొదమ గుండ్ల నగేష్ ఎడవెల్లి అరుణ్ కుమార్ కొంజేటి జ్యోతి బాబు బచ్చలకూరి ప్రకాష్ తాళ్ల సురేష్ రెడ్డి బెల్లంకొండ నరసింహారావు గుర్రం మార్కండేయ పిల్లలమర్రి పుల్లారావు యామిని వీరయ్య రాపోలు నరసయ్య రాచకొండ అజయ్ ఎడవెల్లి చంద్రయ్య గోపగాని మారయ్య పల్లెపంగ నాగరాజు జింకల భాస్కర్ బిజెపి నాయకులు ఉరిమళ్ళ రామ్మూర్తి, తాళ్లూరి రమేష్ నాయుడు,ఆకుల జగతయ్య గౌడ్, కాలం నాగయ్య, అంబటి నాగేశ్వరరావు, గంధం శావయ్య, బొలిశెట్టి శంకర్, కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి, రమావత్ నరి నాయక్, సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, జూలూరి అశోక్, తాళ్ళ నరేందర్ రెడ్డి, నందిపాటి హిందూజా, కొప్పుల రాంరెడ్డి, ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, వాసపల్లయ్య , సయ్యద్ హుస్సేన్ వాస కరుణాకర్ అంబటి బిక్షం మాతాంగి విజయ్ ఉబ్బపల్లి సైదులు, రంగయ్య లక్ష ్మయ్య రజాక్ బ్రహ్మచారి దేవయ్య, చందన బోయిన లక్షి ్మ పావని రేష్మ శ్యామల నాగేంద్ర దుర్గమ్మ మరియమ్మ మల్లేశ్వరి పుల్లమ్మ అలివేలు పానుగంటి లక్ష ్మమ్మ శ్రావణి వెంకటరమణ రంజాన్ బి జానీ బేగం తదితరులు పాల్గొన్నారు

## రిజర్వేషన్ల అమలుతోనే బిసిలకు సామాజిక న్యాయం

**- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో బీసీల న్యాయమైన పరిష్కరించాలి**

**- మేమెంతో..మాకంత అనే బిసిల డిమాండ్**

**- గొంతెమ్మ కోరిక కాదు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసే వరకు బిసిల పక్షాన పోరాడుతాం**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

**- బంద్ సందర్భంగా సీపీఐ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన**

కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



42 శాతం రిజర్వేషన్ల అమలు తోనే బీసీ వర్గాలకు సామాజిక రాజకీయ రంగంలో న్యాయం జరుగుతుంది అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. రాష్ట్ర బీసీ సంఘాల పిలుపు మేరకు శనివారం నిర్వహించిన బంద్ విజయవంతమైంది. సిపిఐ తోపాటు ఇతర రాజకీయ పక్షాలు, బీసీ, సామాజిక, ఉద్యోగ, కార్మిక, ప్రజాసంఘాల విజ్ఞప్తి మేరకు



వాణిజ్య, వ్యాపార రంగాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రవేటు సంస్థలు మూతపడ్డాయి, రవాణారంగ కార్మికులు స్వచ్ఛందనగా బందులో పాల్గొన్నారు. బంద్ సందర్భంగా సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. పార్టీ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్ నుంచి ప్రధాన సెంటర్ల మీదుగా పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ సెంటర్ వరకు మోటార్ సైకిల్ తో భారీ ర్యాలీ నిర్వహించారు రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తీరును ఎండగడుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ బిసిల రిజర్వేషన్ అంశాన్ని రాజకీయకోణంలో కాకుండా వారి వెనుకబాటు, జనాభా ప్రతిపదికన చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో రిజర్వేషన్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. మేమెంతో.. మాకంత అంటున్న బిసిల నినాదం, డిమాండు న్యాయమైందని, వారిది గొంతెమ్మ కోరికకాదని కేంద్రపాలకులు గుర్తించి రిజర్వేషన్ అమలుకు చట్టబద్ధత కల్పించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, రాష్ట్రం రగులుతుంటే కేంద్రపెద్దలు నోరుమెదపకపోవడం వెనుక అంతర్యాన్ని ప్రజలు గ్రహిస్తున్నారన్నారు. రాష్ట్ర బీజేపీ, బిజెపి ప్రజాప్రతినిధులు తెలంగాణా ప్రజల పక్షమా, ఇక్కడి ప్రజల కాంక్షను గౌరవించని మోడీషా పక్షమా తేల్చిచెప్పాలని డిమాండ్ చేశారు. బిసిలకు 42శాంతం రిజర్వేషన్లు అమలుచేసేవరకు వారిపక్షాన సీపీఐ పోరాడుతుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వాసిరెడ్డి మురళి, జిల్లా సమితి వంగ వెంకట్, గెద్దాడ నగేష్, భూక్యా శ్రీనివాస్, మునిగడప వెంకటేశ్వర్లు, కె రత్నకుమారి, ధనలక్ష్మి నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణచారి, బత్తుల సురేష్, షహీన్, షమీమ్, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.


## రిజర్వేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తోంది

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ద్వంద వైఖరి అవలంబిస్తున్నదని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బీ.సీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం జరిగిన తెలంగాణ బంద్ లో భాగంగా పాల్వంచలో బంద్ సంపూర్ణంగా జరిగింది. బంద్ కు కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ రాజకీయ పార్టీలు,కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు,కుల సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా పట్టణంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ప్రజలు బంద్ కు సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ



సందర్భంగా స్థానిక అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో కొత్వాల మాట్లాడుతూ బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తేనే వారికి సముచిత న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించి చట్టసభలో ఆమోదించి తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం దానిని తుంగలో తొక్కిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే వరకు ఆందోళన చేస్తామని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో బిసి జేఏసీ జిల్లా కన్వీనర్ కొదుమూరు సత్యనారాయణ,పాల్వంచ కన్వీనర్ రవి,కో కన్వీనర్ వేణుగోపాల్,వివిధ రాజకీయ పార్టీల నాయకులు,కుల సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు పాల్వంచ మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,నూకల రంగారావు కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి కృష్ణ,బాలినేని నాగేశ్వరరావు,మహిపతి రామలింగం,బద్దికిషోర్,పైడిపల్లి మహేష్,ఉండేటి శాంతి వర్ధన్, బాదర్ల జోషి,కాపర్తి వెంకటాచారి, సాధం రామకృష్ణ,చింతా నాగరాజు, వై వెంకటేశ్వరరావు,ఎస్.కె చాంద్ పాషా,నందు ప్రభాకర్,డిష్ నాగేశ్వరరావు, కొమ్మరాజు విజయ్, గంధం నరసింహారావు,కాపా శ్రీను, ఒల్లపల్లి రాంబాబు,భూక్యా గిరిప్రసాద్, ధర్మ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బిల్లుకు బిజెపి ప్రభుత్వం అడ్డు...

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నదే సిఎం ధ్యేయం**

**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ**

కొత్తగూడెం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక శాతంగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని తద్వారా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నారని ఈ నిర్ణయాన్ని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మోకాలు అడుగుతుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ ( చిన్ని) జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు లు ఆరోపించారు. శనివారం టీపీసీసీ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో నిర్వహించిన బంధు సందర్భంగా జరిగిన ర్యాలీలో పాల్గొని ఆయన మాట్లాడారు.ఏఐసీసీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణలోని బీసీలకు ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదించి విద్యా, ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి ఆలోచించడం శుభ పరిణామని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్రలు కుతంత్రాలతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభ సాక్షి గా ఆమోదించి పంపిన బిల్లును అడ్డుకోవడం సరైనది కాదన్నారు. కాంగ్రెస్,బిజెపి,టిఆర్ఎస్,ఇతర పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించిన బిల్లును ఇటు గవర్నర్ వద్ద అటు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లోపెట్టి బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ చేపట్టిన రాష్ట్ర బంద్ కొత్తగూడెం పట్టణంలో సంపూర్ణంగా విజయవంతం కావడం పట్ల ఆయన అచ్చం వ్యక్తం చేశారు. కాగా తక్షణమే బీసీ బిల్లును ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ, రాష్ట్ర బీసీ జేఏసీ, ప్రతిపక్ష పార్టీలు ప్రజా సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బందును కొత్తగూడెంలో జయప్రదం చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏనుగుల అర్జున్ రావు, ఆళ్ళ మురళి, పరంజ్యోత్, పాల్,వై శ్రీనివాస్ రెడ్డి, ఐకె సత్యనారాయణ, సమ్మయ్య, రావి రాంబాబు, ఎస్కే మసూద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవి ప్రసన్న, హైమావతి ల తో పాటు జిల్లా మండల పట్టణ నాయకుల తో కలిసి పాల్గొనడం జరిగింది.

## బీసీ రిజర్వేషన్లకు పూర్తి మద్దతు - బీజేపీ పార్టీ

పాల్వంచ టౌన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:




బీసీ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన బంధ్ కార్యక్రమం లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలో బీజేపీ పార్టీ పట్టణ అధ్యక్షుడు రాపాక రమేష్ ఆధ్వర్యంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిన వెంటనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్ర రావు గారు పూర్తి మద్దతు ప్రకటించారని అన్నారు. దేశంలో కానీ, రాష్ట్రంలో కానీ బీసీలకు నిజమైన న్యాయం చేసిన పార్టీ ఏదైనా ఉందంటే, అది కేవలం బీజేపీ పార్టీ మాత్రమే అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంలో సుమారు 27 మంది బీసీలను మంత్రులుగా నియమించిన ఘనత బీజేపీదే అని తెలిపారు. ఒక బీసీ నేతను ప్రధానమంత్రిగా చేయడమే కాకుండా, అనేక రాష్ట్రాల్లో బీసీలను ముఖ్యమంత్రులు, మంత్రులుగా నియమించి బీసీలకు రాజకీయ న్యాయం చేసిన పార్టీ కూడా బీజేపీ పార్టీ అని పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో భవిష్యత్తులో జరగబోయే ఏ ఉద్యమానికైనా బీజేపీ పార్టీ ముందువరుసలో ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో కోర్టుల్లో సరైన వాదనలు వినిపించడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ఇప్పుడు ఆ పార్టీ బీసీ రిజర్వేషన్ల అంశాన్ని రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. కానీ ఈ దేశంలో, రాష్ట్రంలో బీసీలకు పెద్దపీట వేసే పార్టీ బీజేపీ పార్టీ మాత్రమే అని ప్రజలు ఎప్పుడో గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు దున్నపోతుల రాజు, జిల్లా నాయకులు జైన్, పట్టణ ప్రధాన కార్యదర్శి కల్లోజు నాగరాజు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి మాదారపు లక్ష్మణ్, తాటికొండ కళ్యాణ్ ,శివ, కిట్టు, అశోక్, శ్రీను, రాజు, వెంకన్న, బానోత్ కుమార్ తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిసి బంద్‌కు మద్దతుగా టీడీపీ ర్యాలీ

**ఇల్లందు అర్బన్, అక్టోబర్18, ప్రభాతవార్త:**

42 రిజర్వేషన్లకు మద్దతుగా బీసీ సంఘాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన బంద్ కు ఇల్లందు తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంపూర్ణ మద్దతు తెలిపి పట్టణంలోని పురవీధుల్లో తిరుగుతూ 42 బీసీ లకు రిజర్వేషన్లు అమలు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు మరోసారి పరిశీలించాలన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్రగడ వంశీ, తెలుగుదేశం పార్టీ ఇల్లందు పట్టణ అధ్యక్షులు పాలముల బాలకృష్ణ కార్యదర్శి దేశవత్ శ్రీహరి, సీనియర్ టిడిపి నాయకులు రాజేందర్ గౌడ్, మనుబోతుల నర్సయ్య, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు, టిఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులు దాసరి గోపాలకృష్ణ మాట్లాడుతూ బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 రిజర్వేషన్లను అమలు చేయాల్సిన అవసరం ఉందని దీని తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతును తెలుపుతుంది అని వారు తెలిపారు బీసీలకు రాజ్యాధికారం అందించింది తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల కోసం వారి ఉన్నతి కోసం అనేక అవకాశం కల్పించిన తెలుగ దేశం పార్టీ అని ఈరోజు కేంద్రంలో కేంద్ర మంత్రిగా కొనసాగుతున్న కింజరపు రామ్మోహన్ నాయుడు ఒక బీసీ అని ఈ అవకాశాన్ని కల్పించింది కూడా తెలుగుదేశం పార్టీ అని, బడుగు బలహీన వర్గాల కోసం వారి ఉన్నతి కోసం అనేక అవకాశం కల్పించిన తెలుగుదేశం



పార్టీ అని, నాడు ఉమ్మడి రాష్ట్రంలో దేవేందర్ గౌడ్ కి జిల్లా పరిషత్ చైర్మన్ గా, హోం మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా, రాజ్యసభ సభ్యులుగా అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని తెలుగు రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా బీసీలకే అవకాశం అందించింది అని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఏది ఏమైనప్పటికీ తెలుగుదేశం పార్టీ బీసీల పక్షపాతి అని బీసీల న్యాయమైన రిజర్వేషన్ల అందే వరకు బీసీల పక్షాన నిలబడి పోరాడుతుందని ఈ సందర్భంగా వారు తెలిపారు అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నందుఉన్నా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ర్యాలీ ని ముగించారు ఈ కార్యక్రమంలో ,మైపా బాలరాజు,దగ్గుల లింగయ్య యాదవ్,అయ్యోరి నాగరాజు, మోహన్ లోద్, రాంగోపాల్, మాటేలా రత్నాకర్,గోగేలా రాజేష్, కామ ప్రణయ్, నవీన్,నాగుల్,శ్యామ్, క్రాంతి,రాజు,లక్క శ్యామ్,తుపాకుల రాము, బాసాని ప్రణయ్, రాజు, ఆనంద్, సంతోష్, నాగసాయి, శ్రీవెడ్, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులపై భౌతిక దాడులకు దిగిన కాంగ్రెస్

**బీజేపీ పార్లమెంటు కన్వీనర్ నంబూరు**

**సత్తుపల్లి అక్టోబర్ 16 ప్రభాత వార్త**

బీసీ సంఘాలు ఇచ్చిన బంద్ కు మద్దతునిస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్తుపల్లి పట్టణంలో బంద్ నిర్వహిస్తున్న సందర్భంలో కాంగ్రెస్, బిజెపి నాయకులపై భౌతిక దాడులకు దిగుతూ, కాళ్లతో తంతూ గుండెల మీద బాధుతూ బీజేపీ కార్యకర్తలను తీవ్రంగా గాయపరచారని బిజెపి ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు విమర్శించారు. ప్రశాంతంగా సత్తుపల్లి పట్టణంలో బంధు నిర్వహిస్తున్న బిజెపి కార్యకర్తలపై భౌతిక దాడులు దిగటం దారుణం అన్నారు. సత్తుపల్లిపట్టణంలో బిజెపి ఎదుగుదల వార్వలేకబిజెపి నాయకులు పై దాడికి దిగటం రెండవసారి అని నంబూరిఅన్నారు. లంబాడోళ్ళని, మాలవాళ్ళని కాళ్లతో తన్నుతూ చొక్కాల కాలర్లు పట్టుకొని



నాన్న దారుణానికి ఒడిగట్టారని అన్నారు. ఈ భౌతిక దాడులను ఆపకపోతే తాము కూడా ప్రతిస్పందించాల్సి వస్తుందన్నారు. ఈ విషయంపై సత్తుపల్లి ఎమ్మెల్యే రాఘమయ్య స్పందించాలని ఈ రౌడీ మూకలను కట్టడి చేయాలని సత్తుపల్లి పట్టణంలో ఉన్న ప్రశాంత వాతావరణంలో కాపాడాలని అన్నారు. లేకపోతే మేము కూడా ప్రతి చర్యలకు దిగుతామన్నారు . ఈ భౌతిక దాడిని ఖండించిన వారిలో ఖమ్మం జిల్లా స్థానిక సంస్థల కన్వీనర్ ఈ.వి. రమేష్ గారు జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు, జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ మిశ్రా, బిజెపి నాయకులు పడిగల మధుసూదన్ రావు, జొన్నలగడ్డ నరేష్, శేషగిరిరావు, లక్ష్మీనారాయణ, పాలకొల్లు శ్రీనివాస్ వసంతరావు, మందా శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో బిజెపి నేతపై దాడి ఖండించండి

**ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే సమస్యల పరిష్కారం పొంగులేటి**

**సత్తుపల్లి అక్టోబర్ 18 ప్రభాతవార్త**

సత్తుపల్లి పట్టణంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బానోత్ విజయ్ పై జరిగిన దాడిని బిజెపి సీనియర్ నాయకుడు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల సమన్వయకర్త మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య దేశంలో ఇలాంటి దాడులు చేయడం పద్ధతి కాదని, సమస్యలను శాంతియుతంగా చర్చల ద్వారానేపరిష్కరించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే ఉద్దేశంతో జి.ఓ. నంబర్ 9 విడుదల చేసిన నేపథ్యంలో, కొంతమంది కాంగ్రెస్ నాయకులు హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టు ఆ జి.ఓ.ను కొట్టివేయగా, ఆ తీర్పుపై సుప్రీంకోర్టులో అపీల్ చేసినా, సుప్రీంకోర్టు కూడా హైకోర్టు నిర్ణయాన్నే సమర్థించింది. ఈ నేపథ్యంలో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ"రిజర్వేషన్లు ప్రజాస్వామ్య పద్ధతుల్లో, చట్టబద్ధంగా,



శాంతియుతంగా సాధించాలి. కొట్లాటలు, హింసాత్మక చర్యలతో సాధించేది ఏమీ లేదు" అని స్పష్టం చేశారు.అలాగే సత్తుపల్లిలో బిజెపి కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండిస్తూ,ఒక గిరిజన నాయకుడిపై దాడి చేయడం తగదు. రాష్ట్రవ్యాప్తంగా బీసీల కోసం బంద్ కార్యక్రమంలో ఎక్కడా అపశ్రుతులు చోటుచేసుకోలేదు. కేవలం సత్తుపల్లిలోనే కొంతమంది కావాలనే బిజెపి కార్యకర్తలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేయడం తీవ్రంగా తప్పు" అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారం చట్టపరమైన మార్గాల్లో, కోర్టుల తీర్పుల ప్రకారం పార్టీల మధ్య సమన్వయంతోనే సాధ్యమని సుధాకర్‌రెడ్డిపునరుద్ఘాటించారు. "హింసకు దూరంగా ఉండి, సంభాషణల ద్వారా సమస్యలు పరిష్కరించాలి. ప్రజాస్వామ్యమే నిజమైన మార్గం" అని ఆయన స్పష్టం చేశారు.

# ఏరియాలో పర్యటించిన ఈడి బాధావత్ వెంకన్న

**రుద్రంపూర్, అక్టోబర్ 18 ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి, వికె కోల్ మైన్ అండ్ అనుమతులు రానున్న వికె సి.హెచ్.పి లను వివిధ విభాగాధిపతులతో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవెమెంట్), చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బాధావత్ వెంకన్న పర్యటించారు. ముందుగా వారు కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి నందు గల కార్యాలయము నందు ఆర్.సి.హెచ్.పి ప్లాన్ ను తనిఖీ చేసి అనంతరం వాగన్ లోడింగ్ పాయింట్ ను పివికె బంకర్ లోడింగ్ అలాగే జీ 6 కోల్ బాడీ వెహికల్ లను తనిఖీ చేశారు కోయగూడెం నుండి వస్తున్న ఓసి బొగ్గు ను తనిఖీ చేసి జీ 6, జీ14 , ఇతర గ్రేడ్లను ఎలా గుర్తిస్తున్నారో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు అనంతరం వారు వీకేసీఎం వ్యూ పాయింట్ ను తనిఖీ చేశారు అనంతరం వారు వ్యూ పాయింట్ ను తనిఖీ చేశారు అనంతరం వారు నూతనంగా అనుమతులు రానున్న వికే సి హెచ్ పి లను కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ మరియు సంబంధిత ప్రాజెక్ట్ ఆఫీసర్లు ఉపరితల గనుల యొక్క వివరాలను వివరించారు. ఈ సందర్భంగా జీఎం నూతనంగా అనుమతులు వచ్చిన ప్రాజెక్టు వికే ఓ.సి ఉపరితల మైన్ వివరాలను, వాటి యొక్క రికార్డులను వివరించారు. అలాగే రోజు వారి బొగ్గు ఉత్పత్తి , రవాణా, ఓబి బ్లాస్టింగ్, లోడింగ్ పనులను జి.ఎం ఎం.షాలేం రాజుని అడిగి తెలుసుకున్నారు. బొగ్గు యొక్క నాణ్యతను పరిశీలించి వినియోగదారులకు నాణ్యమైన బొగ్గును సరఫరా చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని, బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా రోజు వారి లక్ష్యాలను అధికమించి రవాణాకు ఎటువంటి ఆటంకములు కలుగకుండా ముందస్తు జాగ్రతలతో బొగ్గు నాణ్యత సామర్థం ఉత్పతి ఐయే లాగా చూడాలని అలాగే ఉపరితల గనుల్లో ఉద్యోగులకు రక్షణ పరమైన జాగ్రత్తలతో బొగ్గు ఉత్పత్తి తీయాలని సూచించారు. రైలు మార్గం ద్వారా జరుగుతున్న బొగ్గు రవాణా పరిశీలించారు, బొగ్గు యొక్క గ్రేడ్ లను పరిశీలించి నాణ్యమైన బొగ్గును సరఫరాచేయాలనీ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో జీఎంతో పాటు ఏరియా ఇంజనీర్ కే. సూర్యనారాయణ రాజు, ఏజీఎం సివిల్ సిహెచ్ రామకృష్ణ, వీకే సీఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. శ్రీరమేష్, ఏజెంట్ పద్మావతి ఖని రామ్ భరోస్ మహతో, మేనేజర్ పద్మావతి ఖని ఎం వి ఎన్ శ్యాంప్రసాద్, ఇన్చార్జ్ ఆర్. సి.హెచ్.పి అజ్మీర శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హతీరాం బావాజీ మఠం ఆస్తులను కాపాడండి

**ఏపీ సీఎంను కోరిన దారు నాయక్**

**సారపాక ప్రభాతవార్త :**



తిరుపతిలోని హతీరం బావాజీ మఠం ఆసులకు రక్షణ కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర సచివాలయంలో ఏపీ రాష్ట్ర టిడిపి ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.ధారు నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధారు నాయక్ మాట్లాడుతూ.... కలియుగ దైవం వెంకటేశ్వరుని తో స్వయంగా పాచికలాడి భగవంతుని సాక్షాత్కారం పొందిన మహా భక్తుడు హథీరాం బావాజీ అని, వేంకటేశ్వరుని మేలుగోలుపు సేవ మొదలు పవళింపు సేవ వరకు అన్ని కైంకర్యాలు స్వయంగా అతని చేతులు మీదుగా చేపట్టిన మహా భక్తుడు హథీరాం బావాజీ అని,ఇప్పటికీ తిరుమల లో జరిగే బ్రహ్మోత్సవాలలో హథీరాం బావాజీ మఠం ద్వారా నే మొదటి హారతి ఇస్తారని, అంతేకాకుండా మేలుకొలుపు సేవలో మొదటి నైవేద్యం హథీరాం బావాజీ మఠం నుండి వెళ్ళడం ఇప్పటికీ కొనసాగుతుందని తెలిపారు.అంతటి ఘన చరిత్ర కల్గిన హథీరాం బావాజీ ఆస్తుల అన్యాక్రాంతం కాకుండా ఉండాలని కోరారు. కావున హాథిరాం మఠం పరిరక్షణ కమిటీని నియమించి బంజారాలకు కమిటీ సభ్యులుగా చేర్చాలని అదేవిధంగా ఆర్డీవో స్థాయి అధికారిని నియమించాలని, ధారు నాయక్ కోరగా సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... హాథిరాంమఠం ఆస్తులకు రక్షణ కల్పించి తగిన న్యాయం చేస్తామని, బంజారా ప్రజలకు అండగా ఉంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అదేవిధంగా గిరిజనుల సమస్యలకు అన్నివిధాల పరిష్కరించి ఆదుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బంజారా భక్తులు, సేవాలాల్ సేన, హాథిరామ్ బావాజీ సేన వంటి సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

# యువకుడు అదృశ్యం

**భద్రాచలం క్రైమ్ ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణం లోని ఎంపీ కాలనీ కు చెందిన సుమారు 27 సంవత్సరాలు గల రాయపూడి రాజేష్ ఇటీవల అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు బంధువులను, రాజేష్ స్నేహితులను కలిసి ఆరా తీయగా ఫలితం లేకపోవడంతో భద్రాచలం పట్టణ పోలీసులను ఆశ్రయించారు. దీంతో పట్టణ ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి యువకుడి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# రాష్ట్ర స్థాయి అటవీశాఖ క్రీడాపోటీల్లో ఎఫ్ఎస్ఓ మల్లయ్యకు పతకాలు

**జూలూరుపాడు, ప్రభాతవార్త, అక్టోబర్ 18:**



తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ హైదరాబాదులో రెండు రోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి అటవీశాఖ క్రీడా పోటీల్లో జూలూరుపాడు అటవీ రేంజ్ పరిధిలోని పాపకొల్లు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న మల్లయ్య ఉత్తమ ప్రతిభను కనబరిచి పతకాలను సొంతం చేసుకున్నారు. 200 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం, 400 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం, హైజంప్ లో ద్వితీయ స్థానాన్ని పొంది గోల్డ్, సిల్వర్ పతకాలను అందుకున్నారు. అదేవిధంగా నల్లబండబోడు బీట్ ఆఫీసర్ శ్రావణ్, గుండెపుడి బీట్ ఆఫీసర్ కిషన్ లు మార్చ్ ఫాస్ట్, తాడు లాగే పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారు. రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో పాల్గొన్న భద్రాద్రి సర్కిల్ క్రీడాకారులకు ఓవరాల్ ఛాంపియన్‌షిప్ రావడం విశేషం.